

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 22-02-2026 పేజీలు: 8


## మధ్య తరగతి వర్గాలకు శుభవార్త



2వ పేజీలో

## ప్లానింగ్‌లో మహా ముదురు

➢ జీవీఎంసీ టౌన్ ప్లానింగ్‌లో అక్రమాల పర్వం ➢ ఒక ఉన్నతాధికారి లీలలే చర్చనీయాంశం ➢ సీపీ సరెండర్..? ఈఓ అధికారాల కత్తెరకు స్కెచ్ ➢ మామూళ్లు ఇస్తేనే 'ఇంచార్జ్' బాధ్యతలు ➢ సిరులు కురిపిస్తున్న ఓసీలు




2 లో

పాలనలో కొత్త సూత్రం



## విశ్వవిద్యాలయంలో ఉద్రిక్తత..!

- ఆంధ్ర యూనివర్సిటీ లోఆగని ఘర్షణ.. - విద్యార్థి సంఘాల రగడ - ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న వైనం - ఉద్రిక్తంగా మారిన ఏయూ మెయిన్ గేట్ - రంగంలోకి దిగిన పోలీసులు - విద్యార్థి సంఘాలతో సమావేశానికి ప్రత్యేక కమిటీ - ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాల్సిందే అంటున్నా ఏయూ యాజమాన్యం

8వ పేజీలో



## అప్పన్న చందనోత్సవంపై సమీక్ష..

- ఏప్రిల్ 20న ఉదయం 3 గంటల నుంచే స్వామివారి నిజరూప దర్శనం - సిఫారసులకు తావులేకుండా అంతరాలయ దర్శనం - రూ.1500 ప్రత్యేక దర్శన టిక్కెట్లు, మొబైల్ ఆధారిత విధానం - క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో వేగవంతమైన ప్రవేశం



2వ పేజీలో

## కేజీహెచ్ లో దారుణం...

2వ పేజీలో



- గోనె సంచిలో మృత శిశువు - కుళ్ళిన స్థితిలో మృతదేహం - కేజీహెచ్ లో సంచలన రేపిన ఘటన - ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు




# కేజీహెచ్ లో దారుణం..!

**- మరోసారి కేజీహెచ్ లో నిఘా పై అనుమానాలు**
**- కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు -**
**కొనసాగుతున్న దర్యాప్తు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖ కేజీహెచ్ లో దారుణం చోటుచేసుకుంది. గోనె సంచిలో ఉన్న మృత శిశువు ఘటన కలకలం రేపింది. అప్పటికే కుళ్ళిన స్థితిలో మృతదేహం ఉండటంతో కేజీహెచ్ లో పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తమవుతుంది. పూర్తిగా సెక్యూరిటీ సిబ్బంది అలాగే సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ కూడా ఇక్కడ ఎవరికి కూడా రక్షణ లేకుండా పోతుంది. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షన్ తో రోగులు భయానికి గురవుతున్నారు. కేజీహెచ్ యాజమాన్యం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇక్కడ ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న కే జి హెచ్ లో నేడు గోనె సంచిలో మృత శిశువు బయటపడటంతో మరిన్ని విమర్శలు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు పొందిన కేజీహెచ్ లో ఈ ఘటన చోటు చేసుకోవడం పట్ల అక్కడ సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. కుళ్లిన స్థితిలో ఉండి దుర్వాసన రావడంతో అది ఏంటని పరిశీలించిన వారికి ఆ గొనె సంచిలో మృత శిశువు కనిపించేసరికి ఒక్కసారిగా షాక్ అయి వెంటనే కేజీహెచ్ యాజమాన్యానికి అలాగే స్థానిక వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సంఘటన స్థలానికి వెళ్లి ఆ మృత శిశువును పరిశీలించారు. అలాగే కేజీహెచ్ వైద్య సిబ్బందితో మాట్లాడి పలు వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేశారు.

ఈ ఘటనలతో ఒక్కసారిగా అక్కడ ఆందోళన పరిస్థితి ఏర్పడింది. అనంతరం ఆ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కు తరలించారు. ఘటన జరిగి మూడు రోజులు అయ్యి ఉండవచ్చునని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి ఆధారాలు సేకరించే వ్యక్తం సీసీ కెమెరా ఫుటేజ్ ను పోలీసులు పరిశీలించడం జరిగింది. పురుగులు పట్టి కుళ్ళి పోయిన స్థితిలో శిశువు మృతదేహం ఉండటం గమనించిన పోలీసులు కొద్ది రోజుల క్రితం ఈ శిశువు మృతదేహాన్ని ఇక్కడ వదిలి వెళ్లి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

**- కొనసాగుతున్న విచారణ..**

విశాఖ కేజీహెచ్ లో కలకలం రేపిన గోనె సంచిలో శిశువు మృతదేహం ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని విశాఖ వన్ టౌన్ సీఐ పూడి వరప్రసాద్ తెలిపారు. తమకు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. అక్కడి వైద్య సిబ్బందితో కలిసి వెళ్లి కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న శిశు మృతదేహాన్ని పరిశీలించడం జరిగింది అన్నారు. మూడు రోజులు క్రితం ఈ మృతదేహం ఇక్కడ వదిలి ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ తో అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆధారాల సేకరణలో భాగంగా సిసి ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

**- తరచుగా అనేక సంఘటనలు..**

విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ లో భద్రతా లోపాలు, వైద్యుల కొరత, మౌలిక సదుపాయాల సమస్యలు తరచూ దారుణాలకు దారితీస్తున్నాయి. శిశువుల అపహరణ, 36 గంటల పాటు మృతదేహంతో నిరీక్షణ వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అలాగే నిధుల కొరతతో వైద్య సేవలకు అంతరాయం కలగడం, అగ్ని ప్రమాదాలు వంటివి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కేజీహెచ్ లో ఇటీవల అనేక దారుణ ఘటనలు చోటు చేసుకున్నాయి. గైనకాలజీ వార్డు నుండి 4 రోజుల ఆడశిశువు అపహరణకు గురికావడం భద్రతా వైఫల్యాలను ఎత్తి చూపించింది. ఆదివాసీ మహిళ మృతదేహాన్ని తీసుకెళ్లడానికి అంబులెన్స్ దొరక్క కుటుంబ సభ్యులు 36 గంటల పాటు నరకయాతన అనుభవించిన ఘటన కూడా చోటు చేసుకుంది. గుండె చికిత్స పరికరాలు లేకపోవడం, ఎముకల విభాగంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో చికిత్సకు తీవ్ర అంతరాయం కలుగుతూ ఉండటం ఇక్కడ సర్వసాధారణం అని పలువురు ధ్వజమెత్తుతున్నారు. కార్డియాలజీ విభాగంలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి, రోగులు ప్రాణ భయంతో బయటకు పరుగులు ప్రాణాలు రక్షించుకోవడం జరిగింది. వార్డుల్లోకి అనధికార వ్యక్తుల ప్రవేశం , సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం రోగుల భద్రతను ప్రమాదంలో పడేస్తోందని విపక్ష పార్టీల నేతలు మండిపడుతున్నారు. మరణించిన రోగుల బంధువులు ఆందోళనకు దిగి, డ్యూటీ డాక్టర్లు, నర్సులను బెదిరించడం, దాడి చేయడం వంటి ఘటనలు ఇక్కడ తరచూగా జరగడం మామూలే అని పలువురు పేర్కొంటున్నారు. సృష్టి ఫెర్టిలిటీ కేస్ స్కాండల్ లో కేజీహెచ్ వైద్యులు అరెస్టు అవ్వడం ఆసుపత్రి విశ్వసనీయతను దెబ్బతీసిందని చెబుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో కేజీహెచ్‌లో సెక్యూరిటీని కఠినతరం చేయాలని, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని రోగుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్లానింగ్‌లో మహా ముదురు

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం అక్రమాలకు కేరాఫ్‌గా మారిపోయింది. ఆ విభాగంలో ఒక అధికారి లీలలు సంస్థలో హాట్ టాపిక్‌గా మారాయి. నగర ప్రణాళికను క్రమబద్ధీకరించాల్సిన సదరు ఉన్నతాధికారి, తన వ్యక్తిగత సంపాదన కోసం విభాగాన్నే అడ్డాగా మార్చేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన మాటకు తలొగ్గని అధికారులను తప్పించడం.. తనకు కాసులు కురిపించే వారికి ఇంచార్జ్‌ల బాధ్యతలు అప్పగించడం సంస్థలో చర్చకు దారితీస్తోంది. తాజాగా ఈ విభాగంలో జరుగుతున్న పరిణామాలు జీవీఎంసీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

**- సరెండర్ల వెనుక 'ప్లానింగ్'**

టౌన్ ప్లానింగ్‌లో సదరు ఉన్నతాధికారి తీరు 'నేను చెప్పిందే వేదం' అన్నట్లుగా సాగుతోంది. ఆయన సూచించిన అక్రమ ఫైళ్లను గుడ్డిగా ఆమోదించని అధికారులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఒక మహిళా సిటీ ప్లానర్‌పై ఆయన తన ప్రతాపాన్ని చూపించారు. ఆయన చెప్పినట్లు సంతకం చేయలేదన్న కోపంతో, పై అధికారులకు మాయమాటలు చెప్పి ఆమెను ఏకంగా ప్రభుత్వానికి సరెండర్ చేసేలా స్కెచ్ వేశారు. తాజాగా ఎస్టేట్ అధికారి అధికారాలకు కత్తెర వేయడం వెనుక కూడా ఈయన హస్తమే ఉందని సిబ్బంది కోడై కూస్తున్నారు.

**- ఎస్టేట్ అధికారి అధికారాల్లో కోతలు**

సదరు అధికారి అధికారం కేవలం టౌన్ ప్లానింగ్‌కే పరిమితం కావడం లేదు. ఇతర విభాగాలపైనా తన పెత్తనాన్ని ప్రదర్శిస్తున్నారు. తాజాగా జీవీఎంసీ ఎస్టేట్ అధికారి అధికారాల్లో భారీగా కోతలు విధించడం చర్చనీయాంశమైంది. సాధారణంగా ఎస్టేట్ అధికారులు జీవీఎంసీలో భూ వ్యవహారాలతో పాటు వీఎల్‌టీ, సర్వే అనుమతుల వ్యవహారాలను చూస్తుంటారు. ఎవరైనా సర్వే కోసం దరఖాస్తు చేసుకుంటే.. సదరు ఈవో ఆదేశాలతో సర్వేయర్లు సర్వే చేస్తారు. ఈఓ సంతకంతోనే ఆ పత్రాలను దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఇపుడు ఎస్టేట్ విభాగానికి ఉండాల్సిన కీలక బాధ్యతలను సర్వేయర్లకు కట్టబెడుతూ ఆదేశాలు జారీ చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎస్టేట్ ఆఫీసర్ సర్వే లాగిన్‌ను సర్వేయర్లకు అప్పగించారు. 10 జోన్లలో ఉన్న ఐదుగురు సర్వేయర్లకు ఎస్టేట్ ఆఫీసర్ అధికారాలు కట్టబెట్టారు. ఒక ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే ఫైలుపై సంతకం చేయమని ఒత్తిడి తెచ్చారని, అందుకు నిరాకరించినందుకే ఈవో అధికారాలను కత్తిరించి కింది స్థాయి సర్వేయర్లకు




కట్టబెట్టారని సమాచారం. సర్వేయర్ల ద్వారా అక్రమ వసూళ్లను సులభతరం చేసుకోవడానికే ఈ మార్పులు చేశారన్న చర్చ జోరుగా సాగుతోంది.

**- మామూళ్లు ఇస్తేనే 'ఇంచార్జ్'లు.. లేదంటే బదిలీలు**

సిబ్బంది పోస్టింగుల విషయంలోనూ సదరు ఉన్నతాధికారి 'వసూలు' రాజాని తలపిస్తున్నారు. తనకు మామూళ్లు సమర్పించుకునే వారికి ఒకటి కంటే ఎక్కువ జోన్ల బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఉత్తర జోన్‌లో తనకు అనుకూలంగా ఉండే ఒక టీపీఓకు గాజువాక, అగనంపూడి జోన్లకు ఇంచార్జ్‌గా అవకాశం కల్పించారు. అదే సమయంలో నిజాయితీగా పనిచేసే మధురవాడ టీపీఓను ముందు ఈస్ట్ జోన్‌కుపంపించారు. మళ్లీ వెంటనే ప్రధాన కార్యాలయంలో ఎటువంటి ప్రాధాన్యత లేని క్లరికల్ పోస్టులో కూర్చోబెట్టారు. ఈ విధమైన వివక్షతో కింది స్థాయి సిబ్బంది అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు.

**- షాపింగ్ మాల్‌తో ఓసీ డీల్**

నగరంలోని ఒక భారీ షాపింగ్ మాల్ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ వ్యవహారం ఈ అధికారి అవినీతి దాహానికి పరాకాష్ఠగా నిలిచిందన్న టాక్ వినిపిస్తోంది. ఓసీ జారీ కోసం సదరు అధికారి ఏకంగా రూ.30 లక్షలు నొక్కేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతడితో పాటు ఒక ఉన్నతాధికారి రూ.50 లక్షలు, డీసీపీలు రూ.20 లక్షలు, ఏసీపీలు రూ.15 లక్షలు అందుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**- కళ్లు మూసుకున్న ఉన్నతాధికారులు**

విశాఖ నగరం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో, ఇలాంటి అక్రమాలు నగర భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మాల్స్, అపార్ట్‌మెంట్లకు కాసుల కోసం ఓసీలు జారీ చేయడం వల్ల రేపు ఏదైనా విపత్తు సంభవిస్తే సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుంది. ఈ అక్రమాల పుట్టను కదిలించి, సదరు ఉన్నతాధికారిపై ఏసీబీ విచారణ జరిపించాలని, ఆయన అక్రమంగా సంపాదించిన సొమ్మును రికవరీ చేయాలని పౌర సమాజం డిమాండ్ చేస్తోంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ 'పక్కా ప్లానింగ్' అవినీతికి అడ్డుకట్ట వేయకపోతే జీవీఎంసీ ప్రతిష్ఠ మంటగలవడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మధ్య తరగతి వర్గాలకు శుభవార్త

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** భవిష్యత్తు లో మహా విశాఖ నగరంలో మధ్య తరగతి ఆదాయ వర్గాలకు ఎంఐజి గృహ సముదాయలను చేపట్టబోతున్నట్లు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. నోవాటెల్ హోటల్ ఆవరణలో ఒక టీవీ ఛానెల్ ఆధ్వర్యంలో జరిగిన స్వీట్ హోమ్ రియల్ ఎస్టేట్ ఎక్స్పో కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి వీఎంఆర్డీఏ ఏర్పాటుచేసిన స్టాల్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, దీంతో అనేక ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. అలానే భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించేలా రూ 175 కోట్లతో 7 ప్రధాన రహదార్లు నిర్మాణం త్వరలోనే పూర్తిచేస్తున్నామని తెలిపారు. అలానే 9 జిల్లాలతో కలిపిన విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, తద్వారా విశాఖ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు . విశాఖ పరిసరాల్లో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండేలా పలు వెంచర్లు అందుబాటులో ఉంచామని, ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో పలువురు వీఎంఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# 13 వ వార్డు లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**- కార్పొరేటర్ కెల్లా - వార్డు అధ్యక్షులు ఏడువాక**



**ఆరిలోవ, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో స్వచ్ఛతకు నాంది పలుకుతూ ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అన్న క్యాంటీన్ వార్డు కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, స్థానిక నాయకులు ప్రజలతో కలిసి పాల్గొని స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేరు చేసి ఇంటింటా వచ్చే క్లాప్ వాహనానికి అందజేయాలని ప్లాస్టిక్ కవర్లకు పూర్తిగా గుడ్‌బై చెప్పి గుడ్డ, నార సంచులు వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన వార్డు, ఆరోగ్యమైన సమాజం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ పీతల వెంకటేశ్వరరావు, కార్యదర్శి తురకపూడి బాలస్వామి, కిల్లంశెట్టి శ్రీనివాసరావు గాలాల, రమణమూర్తి,నాగేశ్వరరావు, శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అరిలోవ హత్య.. చిక్కుముడి వీడింది..!!



- పోలీసుల అదుపులో నిందితుడు..? - ఈనెల ఫిబ్రవరి 11న జరిగిన మహిళ హత్య - నగదు, నగలు చోరీ - పరారీలో నిందితుడు - ద్వారక క్రైం పోలీసుల పనితీరు భేష్..!

**- సంచలన రేపిన కేసులో పురోగతి సాధించిన క్రైం పోలీసులు..?**

**- ఎటువంటి ఆధారాలు దొరకనీయకుండా పోలీసులకు సవాల్ - సవాల్ ను ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖ ఆరిలోవ మహిళా హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు.!! మహిళను హత్య చేసి ఎటువంటి ఆధారాలు దొరకకుండా తప్పించుకుని తిరుగుతూ పోలీసులకు సవాల్ విసిరిన నిందితుడిని ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నేరం చేసి తప్పించుకోవడం సాధ్యం కాదంటూ పోలీసులు మరో మారు రుజువు చేశారు.ఆధునిక పరిజ్ఞానంతో హత్య కేసు నిందితుడిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం.సీపీ శంఖబత్ర బాగ్చి ఆదేశాల తో ద్వారక క్రైమ్ సిఐ చక్రధర్ అలాగే ప్రత్యేక బృందం పది రోజులుగా నిందితుడి కోసం వేట సాగించి సరికొత్త వ్యూహంతో నిందితుడు ఆచూకీ గుర్తించి అతనిని పట్టుకున్నట్లు తెలియ వస్తుంది.ఈనెల11న ఆరిలోవ ప్రాంతంలో పట్టపగలు కాపు లక్ష్మి (48) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. హత్య చేసిన నిందితుడు విలువైన నగలు, నగదు దోచుకెళ్ళిపోయాడు. చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలకు తన ముఖం కనిపించకుండా మాస్క్ వేసుకొని జాగ్రత్తపడ్డాడు. అన్ని కోణాల నుంచి విచారణ ప్రారంభించిన పోలీసులు నిందితుడు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కూడా కొనసాగించారు. ఒక విధంగా ఈ కేసులో నిందితుడు పోలీసులకు సవాల్ విసిరాడు. సవాల్ ను చాలెంజింగ్ తీసుకున్న పోలీసులు పది రోజుల తర్వాత ఎట్టకేలకు అతనిని పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు భోగట్టా..!

## - అసలేం జరిగింది ..?

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో కాపు లక్ష్మి (48) అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. హత్య అనంతరం ఇంట్లో రూ.5 లక్షల నగదు, బంగారం చోరీ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా మరిన్ని ఆధారాల కోసం పోలీసులు సిసి ఫుటేజీని పరిశీలించడం జరిగింది. మాస్క్ పెట్టుకొని ఇంట్లోకి చొరబడిన వ్యక్తి ఆమెను ఊపిరాడకుండా చేసి, హత్య చేసి ఉంటాడని పోలీసులు భావించడం జరిగింది. ఈ ఘటన స్థానికంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.ఆరిలోవ కాలనీ దుర్గా బజార్ సెక్టర్ - 3 లో కాపు రమణ లక్ష్మీదంపతులు నివాసముంటున్నారు. భర్త రమణ జీవీఎంసీ ఉద్యోగి. లక్ష్మీ గత 15 సంవత్సరాలుగా చీటీలు అదే ప్రాంతంలో నడుపుతూ ఉంది. ఈనెల11న సాయంత్రం తన భర్త డ్యూటీ నుండి ఇంటికి వచ్చి చూసేసరికి లక్ష్మీ శవమై మంచంపై పడి ఉండడంతో కంగారుపడి పోలీసులకు సమాచారం అందజేశారు.ఇంట్లో ఉన్న ఐదు లక్షల నగదు,మెడలో ఉన్న బంగారం, చేతికి ఉన్న బంగారు గాజులు లేకపోవడంతో లక్ష్మీని గుర్తుతెలియని వ్యక్తి హత్య చేసి బంగారం అపహరించినట్లు గమనించారు. రంగంలోకి దిగిన ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, సీఐ సిహెచ్. మల్లేశ్వరరావుతో పాటు క్రైమ్ సీఐ చక్రధర్ ఎస్సైలు రాందాసు, హరికృష్ణ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని మృతిచెందిన మహిళ ఇంటికి ఉన్న సిసి ఫుటేజ్ , అదేవిధంగా వీధిలో ఉన్న సిసి ఫుటేజీలు పరిశీలించి, చుట్టుపక్కల వారి వద్ద నుండి ముఖ్యమైన వివరాలు సేకరించారు.అయితే ఆరోజు ఉదయం 10:30 గంటలకు ఓ వ్యక్తి తన ఇంటిలోకి ప్రవేశించిన మరల 12:30 గంటలకు మహిళ ఇంట్లో నుండి వెను తిరిగినట్లు సిసి ఫుటేజ్ లో గుర్తించారు. ఆ తర్వాత నిందితుడి కోసం వేట ప్రారంభించారు.

## - ఇద్దరికీ ముందే పరిచయమా ?

హత్యకు గురైన మహిళ అలాగే నిందితుడికి ముందే పరిచయం ఉన్నట్లు సమాచారం. ఈ పది రోజులలో పోలీసులు చేపట్టిన విచారణలో ఎన్నో విషయాలు వెలుగు చూసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే వారిద్దరికీ ఇంతకుముందే పరిచయం ఉన్నట్లు తెలియ వస్తుంది. బొబ్బిలి ప్రాంతానికి చెందిన వజ్రపు శివ లింగేశ్వరావు ను ( 35 ) అలియాస్ టాట్టూస్ శివగా పోలీసులు నిర్ధారించినట్లు తెలుస్తుంది. నిందితుడుకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిందితుడి బొబ్బిలిలో సెల్ షాప్,టాట్టూస్ శివ పేరుతో వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. 15 ఏళ్ల క్రిందట ఒక ఫోన్ రాంగ్ కాల్ తో మృతురాలు,నిందితుడు మధ్య స్నేహం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఆ పరిచయంతో ఇద్దరూ తరచుగా ఫోన్లో మాట్లాడుకునే వరకు వెళ్ళింది.ఫిబ్రవరి 11 తేదీన నిందితుడు మృతురాలు ఇంటికి ఆటోలో రావడం, హత్య చేసి రెండున్నర గంటల పైగా ఆ ఇంట్లోనే ఉన్నట్లు సాక్షాత్తు సీసీ కెమెరాలు చెబుతున్నాయి. ఆమెను హత్య చేసి ఆమె ఒంటి పై బంగారం నగదుతో పట్టపగలు దర్జాగా అక్కడి నుంచి తప్పించుకున్నాడు.

## - ఇద్దరు మధ్య స్నేహం హత్యకు ఎందుకు దారితీసింది..!!

ఆరిలోవలో కాపు లక్ష్మి అనే మహిళను హత్య చేసి, ఆ ఇంట్లో విలువైన నగలు నగదు చోరీ చేసి, ఆ తర్వాత పోలీసులకు దొరకకుండా అక్కడి నుంచి నిందితుడు బొబ్బిలి,వారణాసి,ఢిల్లీ, ధన్బద్ తిరుగుతూ పోలీసులకు సవాల్ గా మారాడు. ద్వారక క్రైం సీఐ చక్రధర్ ప్రత్యేక టీమ్ నిందితుడు సవాల్ ను స్వీకరించి,పది రోజులు గా నిందితుడు ఎంత దూరం తిరిగిన ప్రత్యేక బృందాలు పోలీసులు సరికొత్త వ్యూహంతో నిందితుడు ఆచూకీ గుర్తించి.బొబ్బిలి రైల్వే ట్రాక్ పై వెళ్తున్న అతనిని పక్కా సమాచారంతో, రెక్కీతో వల వేసి పట్టుకున్నట్లు సమాచారం. నిందితుడికికు బెట్టింగులకు అలవాటు పడి అనేకమంది దగ్గర లక్షలాది అప్పులు చేసినట్లు తెలుస్తోంది. ఈ డబ్బుల విషయంలో వారిద్దరి మధ్య వచ్చిన ఘర్షణ నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. చిన్న సిసి కెమెరాలలో మొఖం కూడా గుర్తుపట్టలేని ఫోటోతో పోలీసులు ఛేదించిన కేసు అద్భుతం అనే నిజంగా ఉందని ప్రశంసలు వస్తున్నాయి. ఈ కేసును చాలా సీరియస్ గా తీసుకొని నిందితుడిని పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తుంది.

# నగరమంతా విస్తృత వాహన తనిఖీలు..

**- మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా - కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సమన్వయ చర్యలు - కీలక కూడళ్లలో కఠిన తనిఖీలు, అనుమానితులపై అప్రమత్తం**

**పెద గంట్యాడ, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్:** నగర భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నగర పోలీసులు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించారు. నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ప్రధాన కూడళ్లతో పాటు సున్నిత ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వాహన తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఆకస్మిక తనిఖీల ద్వారా అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై కఠినంగా నిఘా కొనసాగుతోంది. మాదకద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు నగరం గుండా ఎటువంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి చెక్‌పోస్టుల వద్ద పర్యవేక్షణ పెంచారు. అనుమానాస్పద సరుకు, వాహనాలపై సవివరంగా పరిశీలన చేపడుతున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపు ఈ విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా అనుమానాస్పద అంశాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.





నగరంలో నేరాల నియంత్రణ, అక్రమ రవాణాల నివారణ దిశగా విశాఖ నగర పోలీసులు చేపడుతున్న ఈ చర్యలు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయి.

## ప్రైవేటు ఎరువుల షాపులలో దోపిడీని నియంత్రించండి

**- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు**



**పద్మనాభం, ఫిబ్రవరి 21, మేజర్న్యూస్:** ప్రైవేటు ఎరువులు షాపు యాజమాన్యం రైతులు అవసరాలను అవకాశంగా తీసుకుని ఎరువులను, మందులను అధిక ధరలకు అమ్ముతున్నారని వారిపైన వ్యవసాయ శాఖ దృష్టి సారించి రైతులకు మేలు జరిగేలా ప్రైవేటు ఎరువులు షాపులు యాజమాన్యంపై తగు చర్యలు చేపట్టాలని శనివారం జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ వ్యవసాయ స్థాయి సంఘం సమావేశంలో పాల్గొన్న స్థాయి సంఘం చైర్మన్ గిరిబాబు. ఆయన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎరువులు మందులు ధరలపై నియంత్రణ గురించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఎరువుల షాపు యాజమాన్యంపై ఉక్కుపాదం మోపాలని, రైతులకు ఎరువులు మందులు వివరాలు ప్రతి ఒక్కరికి నేరుగా గాని సామాజిక మాధ్యమాల ద్వారా గాని తెలిసేలా చేయాలని ప్రైవేటు ఎరువులు షాపులు వద్ద ధరల పట్టికలను పెట్టాలని, వాటి నాణ్యత గురించి తెలియజేయాలని అన్నారు. ప్రత్యేకించి యూరియా పై ఎరువుల షాపు యాజమాన్యం చేస్తున్న అధిక ధరల మాఫియాను కట్టిడి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థాయి సంఘం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నలుగురు లబ్ధిదారులకు రూ. 12 లక్షల 31 వేల విలువైన చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ విడతలో మాకవరపాలెం మండలానికి చెందిన ఇద్దరు, నాతవరం మండలానికి చెందిన ఒకరు, నర్సీపట్నం మండలానికి చెందిన ఒకరికి ఈ సహాయం అందింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 164 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 67 లక్షల మేర ఆర్థిక సాయం అందించినట్లు స్పీకర్ వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యన్నారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ ప్రతినిధి శ్రీరంగ స్వామి, బోలెం రాంప్రసాద్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంపై తహశీల్దారుకు ఫిర్యాదు



**నక్కపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండలం లోదొండవాక గ్రామ పరిధిలో ఉప్పుటేరులో ఎస్ఆర్ఆర్ కంపెనీవారు రహదారి నిర్మాణం చేపడుతున్న కారణంగా మత్స్యకారులు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం నక్కపల్లి తహశీల్దార్ ధారావత్ శ్రీనుకు ఫిర్యాదు చేశారు. ప్రత్యమ్నాయంగా తమకు మార్గం చూపించాలన్నారు. మా గ్రామ ప్రజల అందరూ మా ఉప్పుటేరులో జీవనోపాధిని కోల్పోతున్న ము దానికి గ్రామానికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి మార్గం ప్రజలకు జీవన ఉపాధి కల్పించాలని, దొండ వాక గ్రామం లో ప్రభుత్వం వారు మాగ్రామ ప్రజలతో ఒప్పందం మరియు ప్రత్యేక మార్గం చూపించిన తర్వాత ప్రారంభించాలని? లేదా అప్పటివరకు పనులు ను ఆఫ్ చేయాలని స్థానిక ఎమ్మార్వో గారికి తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మార్వో గారు స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తగు న్యాయం జరగబోయే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులుకో డ తాతరాజు, కోడ శివాజీ, కోడ.లక్ష్మణ్, మైలపల్లి అమ్మోరయ్య,కో డ. మోహన్ రావు,మైలా పల్లి, చిన్న,పిక్కి నూక నాథ ము, మైల పల్లి జగ్గ, మైలపల్లి మధు కుమార్, వరుపల్లి అప్పలరాజు, మైలపల్లి సోమరు, పిక్కి కోదండ, మెరుగు శ్రీను,పిక్కి. చిట్టి బాబు,పిక్కి కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటన



**పాయకరావుపేట, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం పాయకరావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.44 లక్షల నిధులతో నిర్మించబడనున్న వాటర్ ట్యాంకుకు మంత్రి అనిత శంకుస్థాపన చేశారు.అనంతరం వెంకటనగరం గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల పరిధిలో ద్వారా నిర్మించనున్న 11 రోడ్లకు సుమారు రూ.29 కోట్ల నిధులతో శంకుస్థాపన నిర్వహించారు. ఇక పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న రోడ్డుకు కూడా శంకుస్థాపన చేశారు.రాజానగరం పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర మంచి కార్యక్రమమని తెలిపారు.విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను గౌరవించాలని సూచించారు.తల్లిదండ్రులకు చెప్పలేని పనులు చేయకూడదని హెచ్చరించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ఆడపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాయకరావుపేట, కోటవురట్ల మండలాలకు చెందిన రెండు స్వచ్ఛ రథాలను మంత్రి ప్రారంభించారు.స్వచ్ఛ రథంలో లభ్యమయ్యే సరుకులు,సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డీ చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు వరహాలు బాబు,లాలం కాసినాయుడు,కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,బొంది కాశీ విశ్వనాథ్,పెదిరెడ్డి శ్రీను,మజ్జూరి నారాయణరావు,గూటూరు శ్రీను,వెంకటనగరం గ్రామ సర్పంచ్ వంకా వెంకటరమణ,వంకా సత్యనారాయణ,వంకా శివ,తెలుగు యువత మండల అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,వంకా హరి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సాగిన వికెపీసీపీఐఆర్ 2051

### - మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై వర్క్ షాప్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** పీకే పీసీపీ ఐ ఆర్ 2004151 ప్రణాళికలు పై నిర్వహించిన సమావేశం మొక్కుబడిగా సాగింది. జిల్లా అభివృద్ధికి బాట గా నిలవాల్సిన ప్రధానమైన సమావేశం అతి తక్కువ మందితో అయ్యిందని మామా అనిపించేసారు. ఎంతో ప్రధానమైన సమావేశానికి ప్రచారం కల్పించకుండానే నిర్వహించిన సమావేశంలో విశాఖపట్నం - కాకినాడ పెట్రో కెమికల్ పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (వీకేపీసీపీఐఆర్) 2051 మరియు మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై స్టేక్ హోల్డర్ర్లు అధికారులు సలహాలు సూచనలు తెలిపాలని . వి ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం అనకాపల్లి లో గల సన్ కేస్టల్ హోటల్ లో వీకేపీసీపీఐఆర్ 2051 మరియు మాస్టర్ 2041 బృహత్తర ప్రణాళికల తయారీ పై ఒక్కరోజు కార్యశాల కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ కొరకు స్టేక్ హోల్డర్ల తో సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని ఆగష్టు నాటికీ నివేదికను సిద్ధం చేయాలని వి.ఎం.ఆర్డి.ఎ. కమిషనర్, వికెపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. వీకేపీసీపీఐఆర్ అనకాపల్లి కాకినాడ, విశాఖపట్నం జిల్లాలోని 10 మండలాల్లో 97 గ్రామాలను కవర్ చేస్తుందన్నారు. వికెపీసీపీఐఆర్ 640 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందన్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధి చర్యల కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు, పారిశ్రామిక వృద్ధి మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ రక్షణలు, గృహ నిర్మాణం మరియు సామాజిక మౌలిక సదుపాయాలతో పారిశ్రామిక సంస్థలను అనుసంధానం చేస్తూ బృహత్తర ప్రణాళిక సిద్ధం చెయ్యడానికి లీ అసోసియేట్ సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి ఈ బృహత్తర ప్రణాళికలో పొందుపరి చేలా చర్యలు తీసుకోవాలని సమావేశానికి హాజరైన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, వికెపీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ వి శిల్ప, కాకినాడ జిల్లా జడ్పీ సీఈఓ లక్ష్మణ్, లీ అసోసియేట్ ప్రయివేట్ కంపెనీ ప్రతినిధులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, స్టేక్ హోల్డర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన "కప్ప అప్పలనాయుడు" అనే వ్యక్తి కి ఆర్టిసి బస్సు లో ప్రయాణిస్తుండగా 2025 ఆగస్టు నెలలోజరిగిన ప్రమాదం లో రెండు కాళ్ళు ఫ్రాక్చర్ ఐయినా విషయం తెలిసిందే. దీని కోసం జానవాణి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కి సమస్యను తెలియజేయగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్పందించి వెంటనే స్పందించి ఆర్టిసి రీజినల్ మేనేజర్ తో మాట్లాడడమే కాకుండా హాస్పిటల్ లో ఐయినా ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ లో అర్జీ పెట్టుకోమని తెలియజేయగా శని వారం ?65,000 చెక్ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతుల మీదగా కప్ప అప్పల నాయుడు" కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదారి శ్రీకాంత్, మునగపాక ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.




# ఎప్పుడూ అదే తంతు.. ఈసారి గ్రీష్మ, మాధవి వంతు

**- ప్రెస్ మీట్‌లో మీడియాప్రతినిధులకు చేదు అనుభవం - 12.30 గంటలకు అన్నారు.. ఒంటిగంటకు వచ్చారు**
**- సమయపాలన పాటించని కూటమి నేతలు**



**విజయనగరం (మేజర్ న్యూస్) :** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టినా నిర్దేశించిన సమయానికి జరగదు. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా కిమిడి నాగార్జున నియమితులైన నాటి నుంచి అనుకున్న సమయానికి ఎప్పుడూ ప్రెస్ మీట్ జరిగిన దాఖలాలు లేవు. శనివారం కూటమి నేతలు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కూడా ఇదే జరిగింది.అయితే ఈసారి టీడీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి వంతు అయింది. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 12 30 గంటలకు కూటమి నేతల మీడియా సమావేశం జరుగుతుందని పార్టీ కార్యాలయం నుంచి మీడియో ప్రతినిధులకు సమాచారం అందించారు. కానీ ఒంటిగంట వరకు ప్రెస్ మీట్ ప్రారంభం కాలేదు. దీంతో మీడియా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టినా పది నుంచి పదిహేను నిమిషాల ముందుగానే మీడియా ప్రతినిధులు చేరుకుంటారు. అయితే ప్రెస్ మీట్ కు ఆలస్యంగా హాజరు కావడం టీడీపీ నాయకులకు ఆనవాయితీగా మారింది. శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేశ్ వర్మ అర్ధగంట ఆలస్యంగా వచ్చారు. తిరుపతి వేంకటేశ్వర స్వామిపై శాసనమండలిలో వైసీపీ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ చేసిన విమర్శలపై కౌంటర్ ఇచ్చేందుకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. చెప్పులు వేసుకొని దేవుడి ఫోటోని చేతులతో పట్టుకున్నామని నిరూపిస్తే రాజీనామా చేస్తామన్న మాటకు బొత్స సత్యనారాయణ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. చెప్పులు వేసుకొని దేవుడి ఫోటోని చేతులతో పట్టుకున్నట్లు వీడియోలో నిరూపణ అయిందని వారు తెలిపారు. అందువల్ల బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విలేఖరుల సమావేశంలో టిటిడి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గంటా రవి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాశి అప్పల నాయుడు, మాజీ కౌన్సిలర్ మైలపిల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి యాత్రకు పటిష్ట బందోబస్తు: ఏఎస్పి పి.సౌమ్య లత



**చీపురుపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పి పి.సౌమ్య లత చెప్పారు. చీపురుపల్లిలో జరుగుతున్న అమ్మవారి జాతర ఏర్పాట్లను ఆమె శనివారం పరిశీలించారు. ప్రత్యేకించి జాతర నిర్వాహకులకు సూచనలు చేశారు. పోలీస్ శాఖ తరపున బందోబస్తులు ఏర్పాటు చేశామని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందస్తుగా కనకమాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జాతర నిర్వహణలో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జాతరలో ట్రాఫిక్ నిబంధనలు, ఆకతాయుల అల్లర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి వాహనాల మళ్లింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జాతర నిర్వహణలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిషనల్ కమిషనర్ కే శిరీష , ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆలయ కమిటీ పాలకవర్గం చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, ఎస్సై ఎల్ దామోదర్ రావు, ఏవో ఎస్ నానాజీ బాబు, చీపురుపల్లి, గరివిడి, బుదరావలస, గుర్ల ఎస్సైలు సిబ్బందితో పాటు స్థానిక జనసేన నాయకులు వి.శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో6 తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**కొత్తవలస. ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** మండలంలోని అర్ధానపాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాలలో 2026. 2027 ఆర్థిక సంవత్సరానికి గాను ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జీ ప్రసన్నలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతిలో ఉత్తీర్ణులైన వారు అర్హులని ఈ పరీక్షలో పాల్గొనే బీసీ విద్యార్థులు 10 నుండి 12 సంవత్సరాలలోపు ఉండాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థులైతే 14 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఆన్లైన్‌లో 24,2 .2026 నుండి ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు అని 3.4.26 ఆఖరి తేదీ అని ఆమె ప్రకటించారు ఆన్లైన్లో అప్లై చేసుకునే వారు బీసీలకు 200 రూపాయలు. ఎస్సీ లకు 125 రూపాయలు ఫీజు చెల్లించి ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు.. 12 ఏప్రిల్ 2026 రాత పరీక్ష ఉంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించలని ప్రతిభ ఆధారంగా సీటును కేటాయించబడతాయని. కనుక మీ పిల్లలను 6 తరగతిలో ప్రవేశానికి సిద్ధం చేయాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట ఆరోగ్య సంజీవిని

**- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి వెల్లడి**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట ఆరోగ్య సంజీవులుగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభివర్ణించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బోగాపురంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతులమీదుగా బాధిత కుటుంబాలకు శనివారం అందజేశారు. మండలంలోని వెంపడం గ్రామానికి చెందిన కొరటాల సత్యం, పేరాపురం పంచాయతీకి చెందిన బూర సూరి అనారోగ్యం పాలవడంతో కార్పొరేట్ ఆసుపత్రిలోశస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. వీటికి సంబంధించిన రిపోర్ట్సను సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవడంతో కొరటాల సత్యవతికు రూ.1,70 లక్షలు, కొరటాన సత్యంకు రూ.42,205, తెరాపారం గ్రామానికి చెందిన బూర సూరికి రూ.38,727 లు మంజూర అయింది వీటినే ఆయా పంచాయతీల సర్పంచ్ల సమక్షంలో ఎమ్మెల్యే మాధవి బాధ్యత కుటుంబాలకు అందజేశారు.

## చెత్త రహిత సమాజ స్థాపనకు సహకరించాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** చెత్త రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజు వెల్లడించారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండ వెలగాడలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడానికి ప్రజలు సహకారం అవసరమన్నారు. పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గదల అచ్చింనాయుడు, కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది, ఆశలు,అంగన్వాడీలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




**పూసపాటిరేగ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీ శవార్ గ్రామమైన గొడుగుడ్డి గ్రామానికి చెందిన గొంప నీలవేణి కి సీఎం రిలీఫ్ ఫండ్ ను తెదేపా నాయకులు శనివారం అందజేశారు. పూసపాటిరేగ తెదేపా కార్యాలయంలో బాధితురాలు నీలవేణికి తెదేపా నాయకులు చిన్ననాయుడు, శంకర్రావు చేతులమీదుగా అందజేశారు. మొత్తం రూ.52,789లు విలువచేసే చెక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# నిరాశ్రయ వృద్ధురాలికి అండగా నిలిచిన పోలీసులు

**- వృద్ధురాలికి సంరక్షణ, కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగింత**




**పెందుర్తి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మానవతా దృక్పథాన్ని చాటిచెప్పే ఘటన చోటుచేసుకుంది. సరైన సంరక్షణ లేకుండా తిరుగుతున్న ఓ వృద్ధ మహిళను స్థానికుల సమాచారంతో పోలీసులు రక్షణలోకి తీసుకుని, చివరికి ఆమెను కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. పెందుర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఇందుల వీరేశమ్మ (65) అనే వృద్ధురాలు అనకాపల్లి గ్రామానికి చెందినవారని గుర్తించారు. ఆమె పరిస్థితిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను భద్రతలోకి తీసుకున్నారు. తదుపరి ఆమెకు అవసరమైన సంరక్షణ కల్పించేందుకు గత ఏడాది అక్టోబర్ లో పెందుర్తి చినముసిడివాడలోని శక్తి సదన్ సంస్థ ఆశ్రమంలో చేర్పించారు. అక్కడ ఆమెకు వసతి, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించారు. ఇక ఆమె కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేకంగా శ్రమించి, ఆమె మనవడు కాంద్రేగుల శ్రీనును సంప్రదించారు. సంబంధిత ఆధార్ ధృవపత్రాలు సమర్పించిన అనంతరం, అన్ని వివరాలు పరిశీలించి ధృవీకరించిన పోలీసులు శనివారం ఆమెను కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. వృద్ధులు, నిరాశ్రయులకు అండగా నిలవడం తమ బాధ్యత అని సీఐ కె.వి. సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శక్తి సదన్ నిర్వాహకులు, గ్రామస్తులు పెందుర్తి పోలీసుల చొరవను అభినందించారు. పోలీసుల వేగవంతమైన చర్యలు, మానవతా విలువలు మరోసారి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి.

# విశ్వవిద్యాలయంలో ఉద్రిక్తత..!

**((క్రైం బ్యూరో : మేజర్ న్యూస్))**

ఆంధ్రా యూనివర్శిటీలో ఆర్ఎస్ఎస్ కవాతు నేపథ్యంలో విద్యార్థి సంఘాల మధ్య ఉద్రిక్తత కొనసాగుతుంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యక్రమం చుట్టూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ మధ్య మాటల యుద్ధం వేడెక్కింది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఏయూ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. యూనివర్శిటీ బాస్కెట్‌బాల్ మైదానం, పరిపాలనా భవనం పరిసరాల్లో ఎటువంటి అనుచిత ఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ కాస్తున్నారు. క్యాంపస్ అంతటా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. మెయిన్ గేట్ వద్ద ప్రతి ఒక్కరిని ఐడీ కార్డులు చూపించిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో ఏబీవీపీ నాయకులు ఏయూ మెయిన్ గేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఆర్ఎస్ఎస్ శాంతియుతంగా కవాతు నిర్వహిస్తుండగా ఎస్ఎఫ్ఐ నాయకులు వచ్చి దాడి చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్ఎస్ఎస్ శాఖ వద్దకు వచ్చి చర్చించకుండా దాడికి దిగడం సరైంది కాదని వ్యాఖ్యానించారు.

**- 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ ...**

ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్రిక్తల నేపథ్యంలో ఎటువంటి ఘర్షణ వాతావరణం ఏర్పడకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ ఏబీవీపీ కార్యకర్తలు పట్టించుకోలేదు. మెయిన్ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఏయు గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఏయూ మెయిన్ గేట్ ఎదుట ఉన్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జెండా పోల్స్ బలవంతంగా తీసి పరిస్థితి మరింత ఉదృతంగా మారేలా చేశారు. బీజేవైఎం అధ్యక్షులు సురేంద్ర ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. కమ్యూనిస్టు అనుబంధ విద్యార్థి సంఘాల ప్రతినిధులను అరెస్ట్ చేయాలని ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**- సంఘటన స్థలానికి చేరుకున్న సిపి..**

పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో నేరుగా పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులకు నచ్చ చెప్పడంతో రెండు గంటల తర్వాత విద్యార్థు తమ నిరసన విరమించారు. విద్యార్థులు సంయమనం పాటించాలని, ఆవేశాలకు పోకుండా, పరిస్థితి చేయి దాటిపోకుండా చూడాలని తెలిపారు. యూనివర్సిటీలో ఎలాంటి చర్యలకు అవకాశం ఇవ్వబోమని చెప్పారు.

**- బయట వ్యక్తుల ప్రవేశంపై నిషేధం..**

క్యాంపస్ లో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు అలాగే బయట వ్యక్తుల ప్రవేశంపై నిషేధం విధిస్తూ ఏయూ యాజమాన్యం ఆంక్షలు విధించింది. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు పరస్పరం నినాదాలు చేసుకోవడం, ఆందోళనలు చేపట్టడంతో ఏయూ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. యూనివర్సిటీ బాస్కెట్బాల్ మైదానం అలాగే పరిపాలన భవనం పరిసరాలలో ఎటువంటి అనుచిత ఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ కాస్తున్నారు. క్యాంపస్ అంతటా భద్రత ఏర్పాట్లు కట్టు దిట్టం చేశారు. మెయిన్ గేటు వద్ద ప్రతి ఒక్కరిని ఐడి కార్డులు చూపించిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు.

**- వివాదంపై కమిటీ ఏర్పాటు !!**

ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న వివాదంపై కమిటీ ఏర్పాటు చేశారు. వీసీ, సిపి, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్స్ తో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఘర్షణల నేపథ్యంలో పరిస్థితి చక్కదిద్దేందుకు విద్యార్థి సంఘ నాయకులను కమిటీ చర్చలకు పిలవడం జరిగింది. అయితే విద్యార్థి సంఘాలు మాత్రం ఈ చర్చలలో తమకేమీ ఒరిగేది లేదంటూ బాహటంగానే చెబుతున్నాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడానికి కారణమైన వారిని అరెస్టు చేయాలంటూ ఇరు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఏయు ఎన్ ఎస్ ఎస్ ఆద్వర్యంలో మెగా స్వచ్ఛ భారత్




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఏయు ఎన్ ఎస్ ఎస్ ఆద్వర్యంలో మెగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ రీజనల్ డైరెక్టరేట్, హైదరాబాద్, భారత ప్రభుత్వం ఆంధ్ర యూనివర్శిటి ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఎంవీపీ కాలని రైతు బజార్ లో మెగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆంధ్రా యూనివర్శిటి రెక్టార్ ప్రొఫెసర్ . పి కింగ్ , ఎన్ ఎస్ ఎస్ యూత్ ఆఫీసర్ ఆర్ . సైదాం, ప్రారంబించారు . ఈ కార్యక్రమంలో 10 కళాశాలల నుండి 200 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని రైతు బజార్ ఆవరణంలో పరిశరాలను శుభ్రం చేసారు. అనంతరం ఈ కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్, జీ.వి. యం.సి. పబ్లిక్ హెల్త్ పి. నలనయ్య, శివ ప్రసాద్, జోనల్ కమిషనర్, అసిస్టెట్ మెడికల్ ఆఫీసర్, ఎస్. శ్రీవాస్ రాజవని, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ ఆర్ యూ (శ్రీలక్షిత, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏజరు అయ్యి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల తో స్వచ్ఛ భారత్ యొక్క ముఖ్య ఉద్దేశం వాలంటిర్ల తో కలసి రైతు బజార్ కి వచ్చిన ప్రజలకు స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు. అనంతరం రైతు బజార్ నుంచి అల్వర్ దాస్ డిగ్రీ కళాశాల వరకు ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు ర్యాలి నిర్వహించి ఆ పరిశరాల పరిశుభ్రత గురించి నినాదాలు పలుకుర్రు ప్రబలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో వివిద కళాశాలల నుండి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్. డి . సింహచలం, ఎన్ ఎస్ ఎస్ విభాగం సబ్బంది పాల్గోన్నారు.

# అప్పన్న చందనోత్సవం పై సమీక్ష..

**- దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు,లిఫ్ట్ సౌకర్యం**

**- కట్టుదిట్టమైన ఏర్పాట్లు పై సీపీ దృష్టి**



**సింహాచలం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో నిర్వహించనున్న వార్షిక చందనోత్సవం--2026ను అత్యంత భక్తిశ్రద్ధలతో, సకల సౌకర్యాలతో నిర్వహించేందుకు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఈఓజె వెంకటరావు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఏప్రిల్ 20న జరగనున్న ఈ మహోత్సవానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు రూపొందించారు.

**- దర్శనానికి ప్రత్యేక విధానాలు**

చందనోత్సవం రోజున ఉదయం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించనున్నారు. అంతరాలయ దర్శనానికి ఎటువంటి సిఫారసులు అనుమతించకుండా, స్వయంగా వచ్చే భక్తులకు మాత్రమే అవకాశం ఇవ్వనున్నారు. రూ.1500 ప్రత్యేక దర్శన టిక్కెట్లను మొబైల్ నంబర్ ఆధారంగా బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉంచుతూ, ప్రవేశ ద్వారాల వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా త్వరిత ప్రవేశం కల్పించేలా సమాచార సాంకేతిక విభాగం ఏర్పాట్లు చేస్తోంది.

**- భక్తుల సౌకర్యం-భద్రతకు ప్రాధాన్యం**

ఐదు వరుసల క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి 100 మీటర్లకు అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయనున్నారు. అప్‌హిల్, డౌన్‌హిల్ ప్రాంతాల్లో సమగ్ర విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, చలించు మరుగుదొడ్లు సిద్ధం చేస్తారు. దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు, లిఫ్ట్ సౌకర్యం, ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. అప్‌హిల్ ప్రాంతంలో ఆరు పడకల అత్యవసర వైద్య కేంద్రం సిద్ధంగా ఉంచనున్నారు.

**- కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ**

భద్రత కోసం విపత్తు ప్రతిస్పందన బృందాలు రంగంలోకి దిగనున్నాయి. ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. వీవీఐపీ వాహనాలను కొత్త ఘాట్ రోడ్డువరకు మాత్రమే అనుమతించేలా నిర్ణయం తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాట్లు పై సమీక్షించారు. గత ఏడాది ట్రాఫిక్ సమస్యలు తెలత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**- రవాణా,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించి, ప్రతి పాయింట్ వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య చర్యలను మరింత బలోపేతం చేయనుంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాయి.

**- స్వచ్ఛంద సేవకుల పర్యవేక్షణ**

మూడు రంగుల గుర్తింపు కార్డులతో వాలంటీర్లను నియమించి, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో సేవలు అందించనున్నారు. చందనోత్సవం రోజున అప్‌హిల్ ప్రాంతంలోని దుకాణాలు, ఉప ఆలయాలు మూసివేయాలని నిర్ణయించారు. క్యూ లైన్లలో ఆహార కౌంటర్లు, రహదారులపై పందిళ్లు ఏర్పాటు చేయకుండా కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. సివిల్ పనులన్నీ మార్చి చివరి నాటికి, మిగిలిన ఏర్పాట్లు ఏప్రిల్ 17లోపు పూర్తిచేయాలని ఈఓజె వెంకటరావు స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి చందనోత్సవం--2026ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సిపిఐ కార్యాలయంలో రెడ్ బుక్ డే

**శ్రీకాకుళం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని క్రాంతి భవన్ సిపిఐ కార్యాలయంలో “ రెడ్ బుక్ డే” సందర్భంగా కామ్రేడ్ లెనిన్ రాసిన ‘పెట్టుబడి దారి వ్యవస్థ అత్యున్నత దశ సామ్రాజ్యవాదం” అనే పుస్తకాన్ని ఆవిష్కరించి అనంతరం దీనిపై పఠనం కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఏంగిల్స్ రచించిన మహాగ్రంథం కమ్యూనిస్టు ప్రణాళిక 1948 ఫిబ్రవరి 21న ఆవిష్కరించబడిందని అన్నారు.ప్రపంచ కార్మికులారా ఏకంకండి జయించేందుకు మరో ప్రపంచం ఉంది అని దారి చూపిన మహా గ్రంథాన్ని ఆవిష్కరించబడింది ఆ వెలుగులోనే కామ్రేడ్ లెనిన్ పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అని సూత్రీకరణ చేశారని అన్నారు.ఈరోజు సామ్రాజ్యవాదం ఏ విధమైన దోపిడీ ప్రపంచవ్యాప్తంగా చేస్తుందో అధ్యయనం చేయడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని అన్నారు.పాత పెట్టుబడిదారీ వ్యవస్థ కొత్త పెట్టుబడిదారీ వ్యవస్థగా మారడం అంటే సాధారణమైన పెట్టుబడి ఆధిపత్యం నుండి ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యానికి మారడం అనేది 20వ శతాబ్దంలో సంభవించిన ముఖ్యమైన పరిణామం తన గ్రంథంలో పేర్కొన్నారని అన్నారు.21వ శతాబ్దం వచ్చేసరికి లెనిన్ చెప్పిన ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయ రూపాన్ని సంతరించుకుందని, జాతి రాజ్యాలను నేడు అంతర్జాతీయ పెట్టుబడి శాసిస్తుంది వాటిని తన అదుపులో పెట్టుకోవడానికి ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, డబ్ల్యూటివో వంటి సాధనాలను ఉపయోగించుకొని నిత్యము సామ, దాన,బేధ, దండోపాయాలు ప్రయోగిస్తుందని అన్నారు. పెట్టుబడి దారి ప్రభుత్వాలు అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి ద్వారా పని చేస్తున్నాయని,ప్రజా జీవితాన్ని సాంస్కృతిక,ఆధ్యాత్మిక జీవితాలను కూడా ఇదే శాసిస్తుందని అన్నారు.ఈ దేశాల్లోని రాజకీయ రంగాన్ని తన నియంత్రణలో తెచ్చుకుందని అన్నారు. ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక, సైనిక రంగాలలో అమెరికాకు దీటుగా ఎదుగుతున్న చైనా వన్ బెల్ట్ వన్ రోడ్డు కార్యక్రమంతో ప్రజానుకూల విధానాలతో ప్రపంచం ముందు ఒక ప్రత్యామ్నాయ ఆర్థిక అభివృద్ధి మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. డాలర్ పెత్తనంపై పోరాటానికి నాయకత్వం వహిస్తుందని ఇది అమెరికన్ సామ్రాజ్యవాదులకు కంటగింపుగా మారిందని



అన్నారు.2014 లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వావలంబన,స్వతంత్ర విదేశాంగ విధానాలను సామ్రాజ్యవాదులకు లొంగుబాటు విధానాలు అడుగడుగునా అవలంబిస్తుందని అన్నారు. ఈరోజు అమెరికా వాణిజ్య ఒప్పందం కానీ ఐరోపా స్వేచ్ఛ మార్కెట్ ఒప్పందం కానీ ఈ లొంగుబాటు విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు. బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన మొదలు దేశ వనరులు ను కార్పొరేట్లకు బహిరంగంగా దోచిపెట్టే విధానాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. గనులు, భూములు, అడవులు నదులు,సముద్రాలుతో సహా సహజవనరులను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని విమర్శించారు. కార్మికవర్గాన్ని దోపిడీ చేయడంకోసం కార్పొరేట్ కంపెనీలు ప్రయోజనం కోసం 4లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రతిఘటన సాగుతుందని అన్నారు.భారతదేశంలో ఈ విధానాల అమల్లోకి వచ్చిన తర్వాత 24 సార్లు కార్మికవర్గం సమ్మెలు చేశాయని అన్నారు. దేశంలో హిందుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి సంతోష్, ఏఐవైఎఫ్ నాయకులు వై వేణు, రవితదితరులు పాల్గొన్నారు.




## ఆలయ వార్షికోత్సవంలో యువ నాయకులు చైతన్య



**నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్** :నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవ సందర్భంగా స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. అలాగే ఈ కార్యక్రమం లో రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కె. జ.ు గుప్తా, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, మండల అధ్యక్షులు లుకలాపు రవి, కణితి కృష్ణారావు, జిల్లా అధికార ప్రతినిధి బార్ల వేణు గోపాల్ రావు,మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్ , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్భోది ఈశ్వరరావు,నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పోలాకి నరసింహమూర్తి,జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు , ఎంపిటిసి రువ్వ వాసుదేవరావు, మాజీ ఛావీజ చైర్మన్ పెరుమాళ్ళ తవిటినాయుడు , పోలాకి రమణయ్య, కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# చీపురు పట్టిన ఎమ్మెల్యే





**మెలియాపుట్టి. ఫిబ్రవరి 21. మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చీపురు పట్టి పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ రథము, చెత్త సేకరణ ట్రాక్టరు ను ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ...పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలను శుభ్రంగా చేసుకోవడం అందరూ బాధ్యతని, అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర సచ్చాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ నినాదంతో జరుగుతున్న ఈ ఉద్యమం మన పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తుందని తెలిపారు.ఆరోగ్యకరమైన జీవితం కోసం పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, సర్పంచి ప్రతినిధి రేఖాన వాసు, బైరసింగి లక్ష్మీనారాయణ,బసవ భాస్కర్ రెడ్డి, ఎరుసు శ్రీనివాసరెడ్డి,మాలతి శ్రీధర్, పడాల శ్రీను, కదంబల పైడిరాజు, వసంత్ కుమార్, ఎల్లం నాయుడు, ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్, తాసిల్దార్ బి. పాపారావు, డిటి రాము, ఉపాధి ఏపీవో రవి, వెలుగు ఏపిఎం త్రినాధమ్మ, ఎంఈఓ లు ఎస్. దేవేందర్ రావు, ఎం పద్మనాభరావు, ఈసీ ఆదినారాయణ రెడ్డి ,బీటీ నాయుడు, అధికారులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీది కాదు



**నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:**నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి జామి వెంకట్రావు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు,టిడిపి నాయకులు శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులపై శుక్రవారం నాడు స్థానిక వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నాడు నేడు పనుల సమయంలో జరిగిన అవినీతిపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో బలోపేతం చేస్తున్న విధానాన్ని తెలియజేశారు. పాఠశాలను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వం నుండి నిధులు రాబెట్టాలని ఎమ్మెల్యే శాసనసభలో జీరో అవర్లో ప్రస్తావించిన అంశాన్ని నాయకులు వివరించారు. నియోజకవర్గంలో 25 పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శాసనసభలో ప్రశ్నించడం పట్ల వైసీపీ నాయకులకు ఎందుకు భయం కలిగిందో అర్థం కావడం లేదని టిడిపి నేతలు వ్యాఖ్యానించారు. పోలాకి మండలంలో ఆరు పాఠశాలలు, నరసన్నపేట మండలంలో మూడు పాఠశాలలు, సారవకోట మండలంలో పది పాఠశాలలు, జలుమూరు మండలంలో ఆరు పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని నాయకులు తేల్చి చెప్పారు.వైసీపీ నాయకులు తమతో వస్తే కూలెందుకు సిద్ధంగా ఉన్న 25 భవనాలని చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. పాత భవనాలకు రంగులు వేసి నాడు- నేడు పేరుతో వైసిపి నాయకులు సొమ్ము చేసుకున్నారని వ్యాఖ్యానించారు. నాడు నేడు పనులు జరిగిన పాఠశాలల్లో కొనుగోలు చేసిన వస్తువుల ధరలను, ఆన్లైన్లో నమోదు చేసిన బిల్లులను పరిశీలిద్దాం రమ్మని ఛాలెంజ్ విసిరారు. ఎమ్మెల్యే ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని, స్థాయి మరచి మాట్లాడొద్దని సూచించారు. ప్రజలు దృష్టి మార్చేందుకు వైకాపా నాయకుల చేస్తున్న ప్రయత్నం పై టిడిపి నాయకులు మండిపడ్డారు. టిడిపి నేతలు అడపా చంద్రశేఖర్, కింజరాపు రామారావు, రావాడ గణపతి రావు, బలగ ప్రహర్ష, గోపి, సంతోషి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో ఎస్సీలకు 20,644 కోట్లు కేటాయింపు హర్షణీయం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్: 2026 - 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి 20,644 కోట్లు కేటాయించడం హర్షణీయమని కోటబొమ్మాళి మండల టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు చింతల సింహాచలం అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో దిగ్విజయంగా దూసుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల్లో ఎస్.సి ల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా గత బడ్జెట్ కంటే ఈసారి అదనంగా కేటాయించిన 363 కోట్లతో కలిపి 20,644 కోట్లు కేటాయించడం ఎస్సీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకి ఇది నిదర్శనమని అన్నారు. ఇందుకు దళిత ప్రజానీకం తరుపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పునరుద్ధరించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కోసం 361.45 కోట్లు కేటాయించడంతో దళిత యువత ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నాలుగు మండలాల్లో వున్న దళితుల పట్ల, దళిత వాడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ దళిత సంక్షేమానికి కృషి చేస్తున్నారనీ, ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలోని దళిత వాడలు మరింత అభివృద్ధి చెందే దిశగా వెళ్తున్నాయన్నారు. దళిత ప్రజల సంక్షేమానికి మంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు.




## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వారు తెలుగు తల్లికి పూలమాల వేసి అలంకరించారు. తెలుగులో రాయడం చదవడం రావాలని సందేశాన్ని ఇచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల అనుగుణంగా 50 మంది విద్యార్థులు 50 కథలు కవితలు రచించారని ప్రధాన సంపాదకులు సంస్కృత పండితులు బౌరోతు శంకర్రావు చెప్పారు. తెలుగు బతకాలంటే తెలుగులో మాట్లాడడం నిరంతర ప్రక్రియ కావాలని సందేశాన్ని అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు నారాయణరావు మాట్లాడుతూ తెలుగు మాటలాడుతూ తెలుగు భాష అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## నర్సిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు



**పార్వతిపురం రూరల్, మేజర్ న్యూస్ :** నర్సిపురం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. కార్యక్రమం ప్రారంభంలో 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' గీతంతో తెలుగును స్మరిస్తూ చేసిన ప్రార్థన, అనంతరం విద్యార్థి బృందం ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోను సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, మాతృభాషలో ప్రాథమిక విద్య అభ్యసించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని నొక్కి చెప్పారు. ఈ వేడుకల్లో భాగంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత బెలగాం భీమేశ్వర రావు గారిని అతిథులు దుశ్శాలువ, పూలమాల మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషను బ్రతికించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణ స్వామి భాషా పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్రను కొనియాడగా, బి.వి. పట్నాయక్ మాతృభాష ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు పద్య పఠనం మరియు ప్రముఖ కవుల పరిచయాలతో అలరించగా, వివిధ భాషా విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు విజయ, నిర్మల, గోపీనాథ్, ఈశ్వర రావులను అతిథులు అభినందించారు. అనంతరం వివిధ తరగతుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ పర్యవేక్షించి, విజయవంతంగా నిర్వహించారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం



**సీతానగరం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** మండలంలోని గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూడడ్ల శంకరరావు, వెంకటరత్నం దంపతులను గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సంవత్సరం మే 31వ తేదీ పదవి విరమణ చేయుచున్న ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అనేకమంది ఉపాధ్యాయులు శంకరరావు మాస్టారి సేవలను కొనియాడారు. అనేకమంది విద్యార్థులను ఉన్నత పౌరులు గా తీర్చిదిద్ది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కీలకమైన సేవలు అందించిన ఆయన ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని పలువురు ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రతినిధులు బొత్స ప్రసాదరావు, పోల సత్యనారాయణ, చప్ప ఈశ్వరరావు,కార్యక్రమ నిర్వాహకుడు ఈదిబిల్లి శ్రీనివాసరావు జి.రామారావు మరియు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రసాధ్యం

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర




**పార్వతీపురం: ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలలు గన్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ కార్యక్రమం పార్వతీపురం కేంద్ర ఆసుపత్రిలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి పరిసరాల పరిశు





భ్రతపై ఆరా తీశారు. తడి పొడి చెత్త డబ్బాలను తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి స్వచ్ఛా ఆంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పారిశుధ్యం కోసం ప్రయత్నాలు సాగుతున్నప్పటికీ తగిన ఫలితం లేకపోవడంతో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అత్యంత ఎక్కువ జనాభా గల భారతదేశంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ఇలాంటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేవని స్పష్టం చేశారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచంలోని ఇతర దేశాల్లో పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని మనదేశంలో మాత్రం ఇంకా ఆ వాతావరణం అలవడలేదని పేర్కొన్నారు. పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సముద్రాలు నదులు కాలువలు రోడ్లు చెత్తతో పేరుకుపోయి భవిష్యత్తులో పనికిరాకుండా పోతాయని వెల్లడించారు. ఇకనుండి ప్రతి ఒక్కరూ పారిశుధ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,సిబ్బంది, వైద్య అధికారులు,సిబ్బంది, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లఖనాపురంలో విజయవంతమైన ఉచిత కంటి వైద్యశిబిరం

### తనిఖీలు నిర్వహించిన పుష్పగిరి హాస్పిటల్ వైద్యులు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో శనివారం నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ మేరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ముదిలిబాబు విజయవాంకుసం ఆధ్వర్యంలో జరిగింది. విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని తనిఖీలు నిర్వ హించారు. ఈఉచిత కంటి వైద్య శిబిరంలో 98 మందికి తనిఖీలు నిర్వహించడం జరిగిందని ముదిలి బాబు విజయవాంకుసం తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరములో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 25 మందిని ఆపరేషన్ లకు గుర్తించడం జరిగింద ని ఈమేరకు విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీపథకం ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి డి.తిరుపతి రావు, పుష్పగిరి కంటి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు గిరిజనుల కృతజ్ఞతలు



**పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలంలో గిరిజన ప్రాంతాలకు రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు ఆ ప్రాంత గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం పార్వతీపురంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసిన గిరిజన నాయకులు, ఆయనను శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. గిరిజన ప్రాంతాలకు ఇప్పటి వరకు రోడ్లు లేవని ఎమ్మెల్యే విజయ్ చంద్ర చొరవతో ఈనాటికి తమ కల సాకారమైందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర సహాయాన్ని ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారాయని ఎందరో నాయకులు వచ్చి వెళ్లారని ఎవరు తమ మొర ఆలకించలేదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాత్రమే తమ కష్టాలను గట్టెక్కించారని వివరించారు. ఆయన పది కాలాల పాటు చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్ర.. యాత్రకు సర్వం సిద్ధం









**చీపురుపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు సర్వం సిద్ధమైంది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలందుకుంటున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏటా జరిగే అమ్మవారి యాత్రకు ఈ ఏడాది నిర్వహించే 28వ జాతర మహోత్స వానికి ఆలయ ప్రాంగణం, చీపురుపల్లి పట్టణాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు.

యాత్ర 22 నుంచి 24 వరకు అది, సోమ, మంగళవారం మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఈవో నానాజీ బాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర ఏర్పాట్లను జిల్లా అదనపు ఎస్పీ సౌమ్యలత దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష శనివారం పరిశీలించారు. జాతర మహోత్సవంలో సుమారు మూడు లక్షలకు పైగా భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సపర్పించి మొక్కలు చెల్లించు కుంటారని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు అంచనా వేస్తున్నారు. తరలి వచ్చే భక్తులకోసం తాగునీరు, అత్యవసర వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. జాతర జరిగే మూడురోజులు అమ్మవారు భక్తులకు శోభాయమానంగా దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు.

**పూజా కార్యక్రమాలు... :** చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి కి మూడు రోజుల పాటు నిర్వహించే జాతరలో భాగంగా ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీనివాసరావు, రవిశర్మ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్లలో బారులు తీరి మొక్కలు, ముడుపులు చెల్లించుకుంటారు. జాతర ప్రారంభం రోజు 22న ఆదివారం తెల్లవారు ఐదు గంటలకు నేత్రోత్సవం, ఏడు గంటలకు జంగిళ్లతో పాలధార ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఘటాల ఊరేగింపు, ప్రభ సంబరాలు, శోభాయాత్ర వైభవంగా నిర్వహిస్తారు. కాగా 23న సోమవారం అమ్మవారికి ఉదయం ఎనిమిది గంటల నుంచి కుంకుమ పూజలు నిర్వహిస్తారు. 24న మంగళవారం నాడు కనక మహాలక్ష్మి అమ్మవారికి అక్క చెల్లెలుగా పిలువబడే అసిరితల్లి, బాగిరీతమ్మ, కోటదుర్గ అమ్మవార్లకు భక్తులు పసుపు, కుంకుమలు చెల్లించి పూజలు చేస్తారు. అనంతరం అమ్మవారికి ఘటోత్సవం, శోభాయాత్ర, నృత్య ప్రదర్శనలు చేస్తారు.

**బారికేడ్లుతో క్యూ లైన్లలో ఏర్పాటు :** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్ల కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం కోసం ఉచిత దర్శనంతో పాటు రూ.20, 50, 100 రేట్లతో క్యూలైన్లు, విఐపి ల కోసం ప్రత్యేక లైన్ ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభలు కట్టి అమ్మవారి సంబరాల మొక్కలు చెల్లించేవారు నేరుగా అమ్మవారి దర్శనం చేసుకొనే విధంగా చర్యలు తీసుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణలు... :** గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్రకోసం ప్రత్యేక ఆకర్షణగా పాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వహిస్తోంది. జాతర జరిగే మూడురోజులు బుర్రకథ, జానపద కళాకారుల గానం, డాన్స్ బేబీ డాన్స్, వివిధ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించనున్నారు. అనంతరం చివరి రోజు రాత్రి భారీ బాణాసంచా కాల్చడంతో అమ్మవారి యాత్ర ముగుస్తోంది.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



**ఈ నెల 23 నుంచి మార్చ్ 24 వరకు పరీక్షల నిర్వహణ**

**మండలంలో 4 కేంద్రాల ద్వారా పరీక్షలు**

**1158 మంది అదృష్టాన్ని పరీక్షించుకోనున్న విద్యార్థులు**

**పరీక్షలకు నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదంటున్న అధికారులు**

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పాట్లు చకచకా సాగిపోతున్నాయి. పూసపాటిరేగ మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల ద్వారా 1158 మంది విద్యార్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు స్థానిక ఎస్ వి ఎస్ ఆర్ కళాశాల, సూర్యోదయ కళాశాల, కొప్పర్ల అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల కూడా పరీక్షా కేంద్రాలుగా అధికారులు ఏర్పాటు చేశారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 313 మంది విద్యార్థులు, ఎస్ వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల నుంచి 275 మంది విద్యార్థులు, సూర్యోదయ కళాశాల నుంచి 289 మంది విద్యార్థులు, కొప్పెర్ల గురుకుల విద్యాలయం నుంచి 281 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాల ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్కు పరీక్ష పేపర్లు చేరుకోవడంతో నంబరింగ్కోడ్ వంటి వాటిపై వంటి వాటిపై కళాశాల సిబ్బంది దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులకు కొన్ని మార్పులు చేశారు. బోటనీ, జువాలజీ వేరువేరుగా రెండు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకే పరీక్ష కింద మార్పు చేయగా, గణితంలో 1 ఎ,1 ఉన్న పేపర్లను ఒకే పరీక్ష కింద మార్పు చేశారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసేందుకు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోగా, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయంతో పాటు ప్రథమ శస్త్ర చికిత్సలు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైన ప్రవేశం లేదని ఇంటర్ బోర్డు నిర్ణయం ప్రకారం అమలు చేస్తామని కస్టోడియన్ రామకృష్ణ తెలిపారు.

## భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** భవన, ఇతర నిర్మాణరంగ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని స్థానిక సహాయ కార్మిక శాఖ అధికారి ఎన్ విజయశ్రీ తెలిపారు. శనివారం ఆమె చీపురుపల్లి పట్టణంలో భవన నిర్మాణ రంగా కార్మికులు, సంఘాల నాయకులతో మాట్లాడారు. కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవల ఆదేశాలు జారీ చేసినట్టు ఆమె వారికి వివరించారు. భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డులు అమల్లో ఉన్నది, లేనిది తెలుసుకోవడానికి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, గుర్తింపు కార్డుతో కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 9492555032 నెంబర్ కి ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారు చిరస్మరణీయులు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ నాయకులు, నాటకరంగ సీనియర్ కళాకారులు స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం చిరస్మరణీయులని డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ అన్నారు. బ్రహ్మానందం మాస్టారు 8వ వర్ధంతి కార్యక్రమం నగర పంచాయతీలోని జరజాపుపేట గ్రామంలో ఆయన సోదరులు ఆరిపాక శ్రీనివాసరావు, రాము ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టారు చిత్రపటానికి చనమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల ఎంఈఓ యుఎస్ఎన్ మూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిమ్స్ హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చనమల్లు మాట్లాడారు. బ్రహ్మానందం మాస్టారు ఉపాధ్యాయ నాయకుడిగా, నైపుణ్యం గల కళాకారుడిగా ఎన్నో అవార్డులు సాధించి గ్రామానికి, ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని ఆయన గుర్తు చేశారు. ఏటా మాస్టారి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంఈఓ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ బ్రహ్మానందం మాస్టారు ప్రజాదరణ పొంది, చిరస్మరణీయులుగా నిలిచారని అన్నారు. మాస్టారు వర్ధంతిని పురస్కరించుకొని పలువురు నూతన ఉద్యోగులకు సత్కారాలు చేయడం, మంచి సందేశం ఉన్న నాటిక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఇటీవల నూతనంగా ఉద్యోగాలు సాధించిన 15 మందిని అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం లలిత శ్రీ కళా సమితి కళాకారులు ప్రదర్శించిన "మతమా? మానవత్వమా?" నాటిక అందరిని ఆలోచింపజేసింది. నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఏఎంసి డైరెక్టర్ ఎం.ఎం నాయుడు, గరివిడి ఎంఈఓ పోలుబోతు రామారావు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు జనా ప్రసాద్, రేగాన శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎంఈఓ ఈపు విజయకుమార్, గ్రామ పెద్దలు కాళ్ల రాజశేఖర్, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, మద్దిల సూరిబాబు, మద్దిల అప్పన్న,అవనాపు మురళీకృష్ణ, బోలె కృష్ణమూర్తి, ఆరిపాక శ్రీనివాసరావు, పోలుబోతు నారాయణమూర్తి, నామాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషను నిర్లక్ష్యం చేయెద్దు : ప్రిన్సిపాల్ రేఖ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** పరభాషను నేర్చుకున్నంత మాత్రనా మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని ప్రిన్సిపాల్ కందుల రేఖ అన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ అధిపతి ఎం రమా గీతాదేవి ఆధ్వర్యంలో శనివారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష నుదికారం గొప్పదని చెప్పారు. ఉత్తరాంధ్ర మాండలికాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ భాషలో ఏ విషయం విన్న మాతృభాషలోకి అన్వయించుకుంటేనే వేగంగా అర్థమవుతుందన్నారు. రాతి యుగం నుంచి జ్ఞానం అభివృద్ధి చెందిందంటే భాష అభివృద్ధి చెందడం వల్లేనని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.అప్పారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జయపాలరావు, అధ్యాపకులు మాధురి, బి.శుభ పాల్గొన్నారు.

# దేవుళ్లతో రాజకీయాలొద్దు



**చీపురుపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని సైతం రాజకీయాల కోసం కూటమి నాయకులు వాడుకోవడం బాధ కలిగిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, మీసాల వరహాల నాయుడు ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలను, నమ్మకాలను దెబ్బతీసే విధంగా సీనియర్ నేత అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న ఆరోపణలు సబబు కాదని వారన్నారు. తిరుపతి లడ్డులో అనేక రకాల కొవ్వు పదార్థాలు కలిసాయంటూ హిందువుల మనోభావాలను ఆయన దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు. సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాత కూడా అనుభవం గల నాయకులు ఇటువంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. హిందూ సాంప్రదాయాలను, హిందూ విలువలను కాపాడవలసిన పాలకులు దిగజారుడు రాజకీయాల కోసం దేవుళ్లను వాడుకోవడం సబబు కాదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుపతికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక జీవోలను కూడా జారీ చేశారని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా తిరుపతిలో లడ్డు వ్యవహారానికి సంబంధించి మరో నాయకుడు పొంతనలేని ఆరోపణ చేయడం మానుకోవాలని సూచించారు. చీపురుపల్లి నియోజకవర్గానికి, రాష్ట్ర రాజకీయాలకు పేరుగాంచిన మాజీ మంత్రి ప్రస్తుత శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ పై దిగజారుడు ఆరోపణ చేస్తున్న జబర్దస్త్ నటుడు కిరాక్ ఆర్ పి నోట్ ని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభిమానులుగా కిరాక్ ఆర్పి ఎక్కడికి వెళ్లినా అడ్డుకొని తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న కూటమి పాలకులకు వెంకటేశ్వర స్వామి తగిన శాస్తి త్వరలోనే చేస్తారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పతివాడ రాజారావు, విద్యా కమిటీ చైర్మన్ గవిడి సురేష్, రౌతు పైడిరాజు, శేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## నరసయ్య పేటలో 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర

**స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర దిశగా అడుగులు ఎంపీడీఓ భాస్కరరావు**



**మెరకముడిదాం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం నరసయ్యపేటలో స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర రావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్య కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ జి.బాస్కరరావు పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ "జీరో లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ ప్రాతిపదికన ప్రజలు రోజువారీ జీరో వేస్ట్ అలవాట్ల ద్వారా పరిశుభ్రమైన, చెత్త లేని ప్రదేశాల ఏర్పాటుకు కృషిచేయాలని అన్నారు.

ఆరోగ్యకరమైన, నమ్మకంగా మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించడానికి స్థానిక యాజమాన్యాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులను కోరారు. ఇంటింటికీ సేకరించిన చెత్తను, వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు తడి, పొడి మరియు గృహ ప్రమాదకర వ్యర్థాలను ఖచ్చితంగా వేరు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వ్యర్థ రహిత జీవనశైలి పద్ధతులపై అవగాహన కల్పించి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ చందక.శ్రీరాములు నాయుడు, గర్భాం మేజర్ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి విశ్వనాథం, సర్పంచ్ అప్పలనారాయణ, సచివాలయం, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్షతకు తావివ్వొద్దు





**బాడంగి, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** దళితులు, దళిత ప్రజాప్రతినిధులు నివసించే ప్రాంతాలు మరియు వారికి అవసరమైన మౌలిక వసతుల విషయంలో వివక్షతకు తావివ్వకూడదని బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యజ్జల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.బాడంగి ఎస్సీ వీధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, తాను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కొత్త భవనం నిర్మించాలని పలుమార్లు వినతి చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే దిశగా అధికారులు స్పందించాలని కోరారు. ఎంపీడీవో ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సర్వసభ్య సమావేశానికి తక్కువ సంఖ్యలో ప్రజాప్రతినిధులు హాజరుకావడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు రూ.11 వేల విలువైన హాట్ అండ్ కూల్ యంత్రాన్ని ఎంపీడీవో కార్యాలయానికి అందజేశారు. సమావేశానికి అధికారులు హాజరైనప్పటికీ ఎక్కువమంది ప్రజాప్రతినిధుల గైర్హాజరీతో చర్చలు పరిమితంగా ముగిశాయి.

## సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన : ఎమ్మెల్యే లోకం నాగమాధవి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. మండలంలో కొండవెలగాడ గ్రామంలో కొండవెలగాడ–విజయనగరం రహదారి రిసర్ఫేసింగ్ పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. రూ.1.75 కోట్లతో ఈ రహదారి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే రామతీర్థం గిరిప్రదక్షిణ రహదారి పూర్తయిందన్నారు. అలాగే నెల్లిమర్ల నగరపంచాయతీ రహదారి రీసర్ఫేసింగ్ పనులకు టెండర్ పూర్తయిందని చెప్పారు. అలాగే నగరపంచాయతీలో అభివృద్ధి పనులకు రూ.4 కోట్లు నిధులు కావాలని సంబంధిత మంత్రికి అర్జీ పెట్టామని తెలిపారు. కొండవెలగాడ గ్రామంలో ముఖ్యంగా కాలువల సమస్య ఉందని, ప్రాధాన్యత ప్రకారం పనులు నిర్వహిస్తామని చెప్పారు.

**భూసేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందొద్దు :** ఐటి పార్కులు ఏర్పాటు నిమిత్తం భూసేకరణపై ఎమ్మెల్యే మాధవికి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఐటి పార్కులు ఏర్పాటుకు చేయనున్న భూసేకరణపై రైతులు ఆందోళన చెందొద్దని, ఈ సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించామని చెప్పారు. భూ సేకరణలో పంటభూములు పోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. భూ సేకరణ విషయంలో ఎవరికీ నష్టం కలగకుండా తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఆర్అండ్ బి జెఇ నంద, జనసేన సీనియర్ నాయకులు లోకం ప్రసాద్, జనసేన నాయకులు గదల అచ్చింనాయుడు, ఎఎంసి డైరెక్టర్ ఎం.ఎం.నాయుడు, యడ్ల గోవింద రావు, కరిమజ్జి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ ఫార్మసీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర




**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వ్యర్థ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఎం.ఆర్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో వ్యర్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫార్మసీ అధ్యాపకులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై



విశదపరిచారు. ప్రతి తరగతి గదికి తడి, పొడి చెత్త, ప్రమాదకర చెత్తల ఏరువేతకు అవసరమైన బుట్టలను అందజేశారు. అందరిచే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఇంకుడు గుంతను ప్రారంభించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చిరు వ్యాపారులకు చెత్త బుట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఉద్యాన శాఖ ఏడి సంతోష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామయ్య, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఫోటోలతో వైకాపా అపచారం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** వెంకటేశ్వర స్వామి ఫోటోలతో శాసనమండలి లో చెప్పులతో దేవదేవుని వైకాపా నాయకులు అపచారం చేశారంటూ మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయం వద్ద తెదేపా కూ టమి నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.

తెదేపా రాష్ట్ర నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు దల్లి ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు వెంకటేశ్వర స్వామి ఫోటోలతో శాసన మండలిలో వైకాపా నాయకులు చెప్పులు వేసుకుని అపచారం చేయడమే కాకుండా, వెంకటేశ్వర స్వామి ఫోటోలను టేబుల్ మీదకి విసిరేయడం పట్ల వెంకటేశ్వర స్వామిని, హిందూ ధర్మాన్ని కించపరచ దే మంటూ ఆలయ ప్రాంగణంలో కూటమి నాయకులు నిరసనలతో హోరెత్తించారు.

భగవంతుని రాజకీయాల్లోకి లాగి దైవత్వాన్ని కించపరిచే వైకాపా నాయకులకు బుద్ధిని ప్రసాదించాలని, చెప్పులతో వెంకటేశ్వర స్వామిని ప్రదర్శించిన శాసన మండలి సభ్యులకు ఇప్పటికైనా అపరాధాన్ని క్షమించాలని కోరుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకట్రావు, గౌతమ్ రెడ్డి, లక్ష్మణరావు, పద్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : చైర్‌పర్సన్ బంగారు సరోజిని



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని పిలుపునిచ్చారు. జీరో లిట్టర్ గవర్నెన్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నగరపంచాయతీ కార్యాలయం నుంచి రామతీర్థం జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. ఆమె మాట్లాడుతూ తడిపొడి చెత్త నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ జనార్ధన్ రావు, వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, నాయకులు కాళ్ల రాజశేఖర్, కలిశెట్టి కన్నంనాయుడు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, మెప్మా సిఎంఎం గేదెల రాము, మెప్మా సిఓ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ వి.నారాయణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# యువ సాహితి వేత్త గౌరీ నాయుడుకి కళాం పురస్కారం




**లక్క వరపు కోట ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, కిత్తన్నపేట యువ రచయిత డాక్టర్ కిలారి గౌరినాయుడుకి విజయవాడలో ఘన సత్కారం జరిగింది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక సభలో ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఉమామహేశ్వర రావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు,తదితరులు గౌరీ నాయుడుకి కళాం పురస్కారం ప్రదానం చేశారు అని గౌరినాయుడు చరవాణిలో విలేకర్లకు తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో, సాంకేతిక సమాజంలో, కృత్రిమ మేధస్సు ప్రవాహంలో తెలుగుజాతి ప్రకాశమే ధ్యేయంగా, అక్షరాన్ని ఆయుధంగా మలచి సాహిత్య కృషి చేస్తున్న గౌరీ నాయుడు కృషిని తెలుగు రక్షణ వేదిక అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ప్రశంసించారు.

మానవీయ విలువలే పునాదిగా తెలుగు భాషా, సాహిత్య, సాంస్కృతిక కళా రంగాలలో రెండు దశాబ్దాలుగా గౌరీ నాయుడు చేస్తున్న విశేష కృషి కి గుర్తింపు లభించడం పట్ల సాహితీవేత్తలు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఈ పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు కవుల సంఘం నా సాహిత్య కృషిని గుర్తించి కళాశ్రీ పురస్కారం ప్రధానం చేసినందుకు సంస్థ కార్యవర్గ సభ్యులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎం.డి.ఏ శతశాతం విజయవంతం కావాలి



**గుర్ల, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** కీటక జనిత వ్యాధుల నిరోధక సామూహిక మాత్రలను మింగించే (ఎం.డి.ఏ) కార్యక్రమాన్ని శతశాతం విజయవంతం చేయాలని ఆ విభాగం కేంద్ర కన్సల్టెంట్ లక్ష్మణ్ సూచించారు.ఈనెల 10వ తేదీ నుండి జరుగుతున్న ఎండిఏ మాత్రల పంపిణీ కార్యక్రమం అమలు తీరును పరిశీలించేందుకు శనివారం ఆయన గుర్ల మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని గుర్ల, మండలంలోని తెట్టంగి గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆయన సమావేశం అయ్యారు.గత 12 రోజులుగా దశలవారీగా జరుగుతున్న కార్యక్రమం సతశాతం లక్ష్యసాధన జరిగాలా ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన గడువు ఈనెల 27వ తేదీలాగా అందరికీ మాత్రల పంపిణీ కార్యక్రమం జరగాలని,ఈ విషయంలో వైద్యులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.లక్ష సాధన దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల ప్రజలతో కూడా వీధి పర్యటనలో మాట్లాడారు. కీటక జనిత వ్యాధులు శాఖకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు.వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సింహాచలం తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ మనోజ్, గుర్ల పీహెచ్సీ ఆరోగ్య పర్యవేక్షకుడు గణపతి,ఎన్ ఎఫ్ సి పి యూనిట్ పర్యవేక్షకుడు కే వెంకటరావు, ఐ సీలు ఆరిపాక బాబు విశ్వేశ్వర రావు, ఎస్.శ్రీనివాసరావు, పీహెచ్‌సీల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సహకరిస్తూ బాధ్యతగా ఉంటేనే దేశంలో పారిశుద్యం మెరుగు పడుతుంది ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణంధ్ర కార్యక్రమం విజయవంతం అవ్వాలి అంటే ప్రజల సహకారం తప్పనిసరి అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం ఎల్.కోట మండల కేంద్రంలో ఎంపీడీఓ అలాగే పంచాయతీ ప్రెసిడెంట్ కేర్రు పార్వతిల ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర'. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద నిర్వహించిన మానవ హారంని అలాగే నియోజకవర్గం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు అమెరికా ఇతర దేశాలు స్వచ్ఛతలో ఇండియా కంటే మెరుగ్గా ఉండటానికి ప్రధాన కారణం ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమంలో అక్కడి ప్రజలు పాల్గొని ప్రభుత్వ సూచనలు తుచా తప్పకుండా పాటిస్తారు అని ఇక్కడ పరిస్థితి వేరు గా వుంది ప్రజలు బాధ్యత గా ఉండక పోవడం వలనే గ్రామాలలో ఇంకా పారిశుద్యం పూర్తి గా మెరుగు పడటం లేదు అని కూటమి ప్రభుత్వం పారిశుధ్య పనులను మెరుగు పరిచేందుకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమం నిర్వహించి పారిశుధ్య పనులు చేయించడం తో పాటు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ ఎల్.కోట మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచనలు చేశారు కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెర్రు పార్వతి, కాసాపేట సర్పంచ్ కాళ్ల భూపాల్ నాయుడు, కొత్తవలస ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ మరియు ప్రభుత్వం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశీలు వసూళ్లకు బహిరంగ వేలం పాట



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆశీలు వసూళ్లు కోసం బహిరంగ వేలం పాటను నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు నిర్వహించారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ వేలంపాటలో ఇద్దరు పాటదారులు పాల్గొన్నారు. హెచ్చు పాటదారుడైన పాకలపాటి సాంబమూర్తి రాజు ఆశీలు వసూలు చేసుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈసారి 8 లక్షల రూపాయలు ఎక్కువగా ఆశీలు వసూళ్లకు బహిరంగ వేలంపాటలో పాటదారులు దక్కించుకున్నారని అన్నారు. ఏడాది కాలం పాటు ఆశీలు వసూలుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, భారతి పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో వ్యర్థ రహిత సమాజం నిర్మిద్దాం



**బాడంగి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** వ్యర్థ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వామ్యం కావాలని వైస్ ఎంపీపీ పాలవలస గౌరు పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిణి శ్రీలతతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛమైన, వ్యర్థ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తామని అందరిచే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, తడి-ఎండు వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి సహకరించాలని సూచించారు. స్వచ్ఛమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి పునాది అని, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# నేడు కోట జంక్షన్‌లో హ్యాపీ సండే

**- అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు**



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** యాంత్రిక జీవితంతో సతమతమవుతున్న ప్రజానీకానికి మానసిక ఉల్లాసం కలిగించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు తెలిపారు. ఇందు నిమిత్తం ఆదివారం ఉదయం 6:30 గంటల నుండి 8:30 గంటల వరకు స్థానిక కోట జంక్షన్ లో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని శనివారం విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతున్న నగరవాసులకు స్వాంతన కలిగించే విధంగా అవసరమైన వినూత్న కార్యక్రమాలు ప్రదర్శిస్తామని తెలిపారు. ఇందులో ప్రజా భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వాణిజ్య వర్గాలు, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు పాల్గొని హ్యాపీ సండే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు.

## కౌలు రైతు సంఘం జిల్లా మహా సభలు జయప్రదం చేయండి



సీతానగరం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ : మార్చి 1వ తేదీన పార్వతీపురం సుందరయ్య భవనంలో కౌలు రైతుల సంఘం 3వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ కౌలు రైతుల సంఘం నాయకులు ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుడ్డిపేటలో కౌలు రైతులనుద్దేశించి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం నూటికి 70 శాతం మంది కౌలు రైతులు పై ఆధారపడి నడుస్తున్నదని, అటువంటి కౌలు రైతులకు ప్రభుత్వ సహాయం అందడం లేదని, కౌలు రైతులకు సిసిఆర్ కార్డులు,గుర్తింపు కార్డులు భూయజమానితో సంబంధం లేకుండా ఇవ్వాలని, తద్వారా బ్యాంకు రుణాలు, విత్తన సబ్సిడీ, పంట నష్ట పరిహారాలు కౌలు రైతులకే వర్తించేలా ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని . కావున పై సమస్యలు పరిష్కారానికై మార్చి నెల ఒకటవ తేదీన పార్వతీపురం సుందరయ్య భవనం లో జరుగు తున్న కౌలు రైతుల జిల్లా మహాసభను కౌలు రైతులందరూ జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, మండల నాయకులు గవర వెంకటరమణ కౌలురైతులు మీసాల సింహాచలం, కిలారి తిరుపతి, రుంకాన శ్రీను, కంటు సూరిబాబు పాల్గొన్నారు.

## రావివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్

### కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావర ణాన్ని పరిరక్షించు కుందామని మండల పరిధిలోని రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శని వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ మును నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించడంతో పాటు కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా అధికారులు, ప్రజాప్రతి నిధులు ప్రతిజ్ఞ కార్యక్రమమును నిర్వహించారు.అనంతరం ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, గ్రామ పంచాయతీ కార్య దర్శి రంభ శశిభూషణరావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనకు లాడ పాఠశాల ఉపాధ్యాయుడు దుర్గారావు



సీతంపేట (మేజర్ న్యూస్) : దోనుబాయి ఆశ్రమ హైస్కూల్‌లో శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ తరువాత 5 గంటలకు క్లస్టర్ కాంప్లెక్స్ డి.ఆర్. పి.ఎ.దుర్గరావు ఎస్‌జిటి ఎంపిపి ఏఎస్. లాడ వారు స్టేట్ వాళ్ళాగా సెలెక్ట్ కాబడి 5 విదేశాలు, అనగా ఫిన్ ల్యాండ్,సింగపూర్, లండన్, స్విజర్ లాండ్, జపాన్,పర్యటనకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు గౌరవ నారా లోకేష్ విద్యా శాఖ కమీషనర్ కె. విజయరామారాజు సెలెక్ట్ చేసి విదేశాలకు మార్చి 2026, 18నుండి జూన్ 2026,5 వరకు వెళ్లనున్న సందర్భంగా చల్ల చిరంజీవులు సిఎంఒ., పిఎంఆర్‌సి, ఐటిడిఏ, సీతంపేట వారు దుస్సాలువ కప్పి మెమెంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు ఇ.సుకుమార్, సిఆర్ఎంటిలు ఎన్.చిరంజీవి, ఎస్.రాజకుమార్,క్లస్టర్ కాంప్లెక్స్‌కు హాజరైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందువులు మనోభావాలను దెబ్బతీయటమే వైసిపి లక్ష్యం



పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆక్షేపించారు. పార్వతీపురం టిడిపి కార్యాలయంలో అరకు పార్లమెంటరీ టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షులు తేజోవతి,బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఆగూరుమనితో కలిసి మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వైసీపీ నాయకుల వైఖరి పై నిప్పులు చెరిగారు. శుక్రవారం మండలిలో ఆ పార్టీ ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలందరూ చీత్కరిస్తున్నారని దుయ్యబట్టారు. మీకు ఇష్టమైన క్రైస్తవ మతాన్ని ప్రచారం చేసుకోవచ్చు, అయితే హిందూ మతాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని విమర్శించారు. రామతీర్థంలో రాముడు విగ్రహాన్ని ధ్వంసం చేయడం సహా అనేక దేవాలయాల్లో విగ్రహాలను పాడు చేశారని గుర్తు చేశారు. తీరు మార్చుకోకపోతే ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హెచ్చరించారు. ప్రజల్లో అభద్రతాభావం కల్పించి భయభ్రాంతులకు గురి చేయడానికి కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసిపి ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన ఘటనలు ప్రజలందరికీ తెలుసునని మరోసారి మోసం పోవడానికి సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసి అడ్డంగా దొరికిపోయిన వైసీపీ నాయకులు దాని నుండి తప్పించుకోవడానికి కొత్త నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. దేవదేవుడికి సరఫరా చేసిన నెయ్యిలో పిసరంత వెన్న లేదని సిబిఐ తేల్చి చెప్పినప్పటికీ ఇంకా బుకాయిస్తున్నారని మండి పడ్డారు. ప్రజలు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం చేతకాక అడ్డగోలుగా దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుని పాలన చేసిన వైసిపి నాయకులు ఇప్పుడు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నారని విమర్శించారు. టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షులు తేజోవతి, బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాము ఇంకా ఉన్నామని చెప్పుకోవడానికి ఇలాంటి చేష్టలు చేస్తున్నారని మండి పడ్డారు. కేంద్రంలోని కాంగ్రెస్ రాష్ట్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని వారి హిందువులను ద్వేషించడమే లక్ష్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, జయబాబు, పెంట సత్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవి, కోలా మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి : ఏఐటీయుసి నాయకులు డిమాండ్




పార్వతీపురం, ఫిబ్రవరి21 (మేజర్ న్యూస్) : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఏఐటీయుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యాలయంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్వీఎస్ కుమార్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు పాల్గొన్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెంబలి శ్రీనివాసరావు, సాలాపు అనంతరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా స్థాయి సదస్సు ఈ నెల 23వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2.గంటలకు పార్వతీపురం బెలగాం రైతు బజార్ సమీపంలో గల రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనం వద్ద జరగనుందని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ ముప్పాల నాగేశ్వరరావు, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తిరుపతిరావు, రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి నాయుడు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బి.వి చంద్రశేఖర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటికే అగ్రిగోల్డ్ సంస్థ బోర్డు తిప్పి నేటికీ 12 సంవత్సరాలు గడిచాయని, ప్రభుత్వాలు మారుతున్నాయి, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు కానీ అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తమకు పూర్తి న్యాయం చేయమని ఈ ప్రభుత్వానికి మన గోడు వినిపించేందుకు మనకు ప్రాణ భిక్ష పెట్టమని నిలదీద్దాం రండి కదలిరండని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధిత మిత్రులందరూ పెద్ద సంఖ్యలో సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

# సభ్యులు తెలిపిన సమస్యలపై అధికారులు పరిష్కారం చూపాలి

### - మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడి - వెలుగు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రుణాలు మంజూరు





గరుగుబిల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశంలో పలువురు సభ్యులు తెలియజేసిన సమస్యలపై అధికారులు పరిష్కారం చూపించ చాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ రామారావు మాట్లాడుతూ ఎంపీ టీసీ సభ్యులు, సర్పంచ్‌లు తెలియ జేసిన సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల పరిధిలో విద్యుత్తు శాఖకు సంబంధించి ఎక్కడైనా గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు పాడైతే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసిన మీదట కొత్త స్తంభాలు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీపీ రామారావు సభ్యులకు తెలియ జేశారు. గతంలో భూముల రీసర్వే జరిగిన సమయంలో డిపట్టా భూములకు సంబంధించి నేటి వరకు పట్టాదారు పుస్తకాలు మంజూరు కాలేదని ఎంపీపీ రామారావుతో పాటు వల్లరి గుడబ గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు అధికారు లు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాల న్నారు.కొమరాడ ఐ సి డిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి మాట్లాడుతూ మండలంలో శివరాంపురం, కేఆర్ఎన్ వలస, నాగూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల హెల్పర్ పోస్టుల నియామ కానికి సంబంధించి ఉన్నతాధికారు లకు ప్రతిపాదనలు పంపించామ న్నారు. మండల వెలుగు ఏపిఎం పెద్దిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ వెలుగు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ మండ లానికి తారు రోడ్లు నిర్మాణ నిమిత్తం 16 కోట్ల 98 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల ఉపాధి హామీ పథకం ఏపిఎం మామిడి ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలానికి మంజూరు అయిన సిమెంటు రహదారులతో పాటు పక్కా కాలువల నిర్మాణాలను వచ్చే నెల 15వ తేదీలోగా పూర్తి చేయా లని తెలియజేశారు.ఈసమావేశం లో వైస్ ఎంపీపీలు బత్తుల లక్ష్మి, నేరడుబిల్లి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్, మరడాన సింహాచలంనాయుడు, పిల్లా భుజంగరావు, బొంగు గౌరమ్మ, గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ, ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనివాసరావు, దేవాతి నారాయణమ్మ,యందవ సదానందం, సర్పంచ్‌లు అంబటి తవిటినాయుడు (రాంబాబు), బోను చంద్రినాయుడు, కరణం రవీంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ అలజంగి స్రవంతి, ఎంఈఓ-2 కె.కొండలరావు, ఎన్ జగదీశ్వరి, ప్రకాష్ రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**- లోక్ అదాలత్ సభ్యులు తిమిటి జోగారావు**

**- భూ తాగాదాలకు పరిష్కారం-రాజీ మార్గమే**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని,ఇందుకు కఠిన శిక్షలు తప్పవని లోక్ అదాలత్ సభ్యులు మరియు సీనియర్ న్యాయవాది తిమిటి జోగారావు అన్నారు.గరుగుబిల్లిలో శనివారం పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్ న్యాయవాది జోగారావు మాట్లాడుతూ భూతగాదాలు సమాజ శాంతి భద్రతపై ప్రభావం చూపు తాయని, ప్రజలు చట్టపరమైన రాజీ మార్గాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని,వాటిని అరికట్టడం అందరి సామాజిక బాధ్యతని జోగా రావు పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాలు జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.యువత తమ బాధ్యతగా ప్రజల్లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంపొందించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈసదస్సులో గరుగు బిల్లి తాహశీల్దార్ పి.బాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి, సీనియర్ లాయర్లు పి.మోహనమురళి కుమార్, జి.వెంకటరావు, అడ్వకేట్లు యం. వెంకటరమణ, ఎఎల్ రాజు, బి.పరసయ్య, వి.లక్ష్మి, రవికాంత్ పాల్గొన్నారు.

# పైడితల్లి అమ్మవారికి కుంకుమ పూజలు



**తెర్లాం ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** గత రెండు రోజులుగా కాగాం పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా శనివారం పైడితల్లి అమ్మవారికి ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా పండిత శ్రీమాన్ మంద సాయి విశ్వనాథ శర్మ వారి ఆధ్వర్యంలో ప్రాతఃకాలార్చన సర్వ దేవత హోమం క్షీరాజవాసం మహాన్యాస రుద్రాభిషేకం ధాన్యాధివాసం తదితర పూజలు నిర్వహించగా సాయంత్రం నాలుగు గంటలకు సర్వదేవత హోమము సామూహిక కుంకుమార్చనలు పంచయ్యాధివాసం నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. పైడితల్లి అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో కాగాశీ వరాహ నరసింహ పట్నాయక్ వారి కుటుంబ సభ్యులు సర్పంచ్ ప్రతినిధి మాదాస్ లక్ష్మీ శేషగిరి తదితర గ్రామ పెద్దలు సమక్షంలో నిర్విరామంగా ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

# ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**మహిళలు ఉన్నారని బస్సులు ఆపడం లేదు : ఫ్రీ బస్సా ! మజాకా**



**బొబ్బిలి, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర తప్ప మిగిలిన బస్సు స్టాండ్‌లలో ఆర్టీసీ బస్సులు ఆగడం లేదు. కారణం మహిళలు ఉన్నారని బస్సులు ఆపడం లేదని ప్రయాణీకులు ఆరోపించారు. ఇటీవల కొద్ది రోజులుగా గొల్లపల్లి బస్టాండులో తెర్లాం, బలిజిపేట వైపు వెళ్లే బస్సులు ఆపడం లేదని ప్రయాణీకులు ఆరోపించారు. ఈ మేరకు జనసేన నాయకులు శివ ఎమ్మెల్యే బేబినాయనకు ఫిర్యాదు చేశారు. ఫ్రీ బస్సా మజాకా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఆర్థిక స్వాతంత్ర్యం తోనే మహిళల వృద్ధి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ఆర్థిక స్వాతంత్ర్యం తోనే మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒకరిపై ఆధారపడకుండా తమకు తాము సంపాదించిన డబ్బులతో అవసరాలను తీర్చు కోవడమే ఆర్థిక స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. ఎవరిపై ఆధారపడనప్పుడే అనుకున్నవి సాధించ గలరని, విజ్ఞానంతో పాటు సంపాదించుకు నేందుకే చదువు అని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోదించారు. డిగ్రీ సాధించేలోగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి, సంపాదనను ఆర్జించాలని, అంతవరకూ వివాహం చేసుకోరాదని హితవు పలికారు. శనివారం పాచిపెంట మండలం పి.కోనవలసలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో వ్యక్తిగత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగత అవగాహన అవసరమని అన్నారు.

నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ఒకవేళ ఎవరైనా అనారోగ్యంతో లేదా అపరిశుభ్రంగా ఉంటే వారికి సున్నితంగా సంకేతాల ద్వారా తెలియజేసి సరిదిద్దాలని సూచించారు. చదువుతో పాటు శారీరక శ్రమ, నృత్యం వంటి కళల్లో కూడా విద్యార్థినులు చురుగ్గా పాల్గొనాలని, అప్పుడే మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. 16 ఏళ్ల వయసులో ఎల్లప్పుడూ ఉత్సాహంగా, చురుగ్గా కనిపించాలని, నిస్తేజంగా ఉండరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలో ఎలా మెలగాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు ఉద్దేశించిన పోక్సో చట్టంపై విద్యార్థులకు ఉపాధ్యాయులతో వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి అందుబాటులో ఉన్న పోలీసు సేవలు, భద్రతా యాప్‌లను వినియోగించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, పిల్లలకు అండగా నిలిచే 'వన్ స్టాప్ సెంటర్' సేవలు, 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై బిజెపి మూకలు దాడి చేయడం హేయమైన చర్య

**- పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిని మోహన్**



**పార్వతీపురం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** బిజెపి నిరంకుశ వైఖరి ప్రజలు గమనిస్తున్నారని రాహుల్ గాంధీ నాయకత్వంలో బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ అధికార పక్షాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలలో పోరాటం దిశగా బలపడటం జీర్ణించుకోలేక పోతుండటంతో విజయనగరం మరియు ఇతర జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులు కొనసాగించినట్లు తెలిపారు. ఈ చర్యలను తీవ్రంగా ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు చర్యకు ప్రతి చర్యకు కూడా సిద్ధంగా కాంగ్రెస్ నాయకత్వం ఉందని ఎవరు ఎన్ని ఎత్తులు జిత్తులు చూపించిన భయపడేది లేదని ఈ సందర్భంగా తెలిపారు దాడి చేసిన వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకొని అరెస్టు చేయాలని లేని పక్షంలో విజయనగరం ముఖ్య కేంద్రంగా పోరాటం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీళ్ళ గౌరీ శంకరరావు, చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగ్ రవికుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మన ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్ పాల్గొని ప్రకటన విడుదల చేశారు.

# అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించాలి : సీతానగరం ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నాటు సారా తయారు చేయడంతో పాటు రవాణా చేయడం మరియు విక్రయించడం చట్టరీత్యా నేరమని సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి అన్నారు. మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో శనివారం నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి మాట్లాడుతూ నాటు సారా సేవించడం వలన జరిగే అనర్ధాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈమేరకు గ్రామాల్లో నాట్ సారా తయారు చేయడం రవాణా చేయడం మరియు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి హెచ్చరించారు.

అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా నాటుసార మరియు మద్యం విక్ర యాలు చేపడితే సమాచారం అందించాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి కోరారు. గ్రామాల్లో నాటు సారా మరియు మద్యం విక్రయాలు చేపడితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902373 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

ఈసమావేశంలో మహిళా సంఘాల సభ్యులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం డి షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు ప్రసాదంపై వైసిపి నేతలు భేషరతుగా భక్తుల కు క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డు ప్రసాదం పై వైసిపి నేతలు భేషరతుగా భక్తులకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర తిరుమల స్వామివారి లడ్డు ప్రసాదం విషయం లో వైసీపీ వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా గత ప్రభుత్వం ప్రవర్తించిందే కాక, సుద్దపూస కబుర్లు చెప్తూ తమ తప్పులను ఇప్పటికీ కప్పిపుచ్చుకునేలా ప్రవర్తిస్తున్నారంటూ మండిపడ్డారు.

శాసనమండలి లో స్వామివారి ఫోటోలను తీసుకువచ్చి చెప్పులు కూడా తీయకుండా దేవదేవుని ఫోటోలతో నిరసనలు తెలపడం అత్యంత బాధాకరమని అన్నారు. గతంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. వారి స్వార్ధానికి ఆ భగవంతుడుని అపవిత్రం చేసిన నాయకులున్న ఇటువంటి పార్టీని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శి ముగడ అనిల్, కళ్యంపూడి సత్యనారాయణ, జనసేన నాయకులు రేవెళ్ళ కిరణ్, కొట్టేడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు

## కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ విజయలక్ష్మి




**విజయనగరం, మేజర్ న్యూస్ :** ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ సిజె విజయలక్ష్మి అన్నారు. జమ్మునారాయణపురంలో కెనరా బ్యాంకు కొత్త బ్రాంచ్ ను శనివారం ఆమె ప్రారంభించారు. అదేవిధంగా కెనరా బ్యాంకు పూల్ బాగ్ బ్రాంచ్ ను కూడా కొత్త భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కెనరా బ్యాంకు ద్వారా ఖాతా దారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కెనరా బ్యాంకు విజయనగరం రీజినల్ మేనేజర్ కె వినోద్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు సహకరించాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు అందిస్తున్న వివిధ పథకాలను ఖాతాదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పూల్ బాగ్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నరసింహుడు, జమ్ము నారాయణపురం మేనేజర్ సోనంశర్మ, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలి

## - జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను - సర్పంచులకు ఘన సత్కారం




**గుర్ల, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను సూచించారు. శనివారం ఎంపీపీ పొట్నూరు ప్రమీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది, కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. వ్యవసాయ అధికారి ఏవో తిరుపతిరావు ప్రగతి నివేదిక తెలియజేశారు. సహకార పరపతి సంఘాల ద్వారా వచ్చిన యూరియా రైతుల సక్రమంగా అందలేదని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. ఈ సీజన్‌లో ఆర్ఎస్‌కెలకు 354 మెట్రిక్ టన్నులు,డీలర్స్ కి156 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేసినట్లు ఎఓ తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, ఉపాధి హామీల పనితీరుపై చైర్మన్ అధికారులును ప్రశ్నించారు. తెట్టంగి, గోశాడ తదితర గ్రామాలలో ఉపాధిహామీ పనులు జరగలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత పిడితో మాట్లాడిన చైర్మన్ సోమవారం నుండి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని పిడితో పాటు ఎంపిడిఓను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖలో ఇప్పటి వరకు ఇల్లు కావాలని ఎంత మంది దరఖాస్తులు చేసుకున్నారని ప్రశ్నించగా 1913 దరఖాస్తులు వచ్చినట్లు ఎఈ తెలిపారు. అలాగే గుర్ల స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వ్యవతిరేకంగా సభ్యులు తీర్మాన చేయగా దానిని పెనుబర్తి ఎంపిటిసి బలపరిచి గౌరవ అధ్యక్షురాలుకు అందచేశారు.

విద్య, వైద్య ఆరోగ్య,రెవెన్యూ,గ్రామీణ నీటి సరఫరా శాఖ నివేదికలను అధికారులు సభ్యులుకు వివరించారు. చిన్న శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరాలు గడుస్తున్న కొత్త పింఛన్లు గాని కొత్త ఇల్లు గాని ప్రజలకు ఇచ్చిన పాపాన పోలేదని తెలిపారు. ప్రజల సమస్యపై దృష్టి పెట్టని ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచులను ఎంపీపీ పొట్నూరు ప్రమీల రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు,జడ్పిటిసి సీర అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్ఎంపీపీ తోట తిరుపతిరావు, అంబల్ల లక్ష్మి,ఎంపీటీసీలు ఎంపీడీవో తదితర సిబ్బంది తదితరులంతా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు,. గూడెం పిఎసిఎస్ చైర్మన్ పిల్ల.అప్పలనాయుడు, కెంగువ మధుసూదన రావు, రెడ్డి అప్పల నరసయ్య, అట్టాడ అప్పల రాజు, రాగోలు రామకృష్ణ,ఎస్ గోవింద్, పిడిఓ రవి కుమార్,డెప్యూటీ తహసిల్దార్ నారాయనమ్మ, ఎంఇఓలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపల్ ఎం.ఈశ్వరరావు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో షికారు గంజి మోడల్ స్కూల్లో 2026- 27 విద్యా సంవత్సరం గాను ఆరవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం. ఈశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈనెల 24వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు wwwapms.apcfss.in వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ఫారం ప్రింట్ తీసుకొని ఆదర్శ పాఠశాల షికారు గంజిలో అందజేయాలన్నారు. పాఠశాలలో బోధన మాధ్యం ఇంగ్లీషులో ఉంటుందని , ఎటువంటి బోదనా రుసుం వసూలు చేయబడవని తెలిపారు. బీసీ,ఓసి విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు125 రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించాలన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత : ఎంపీడీవో కిషోర్ కుమార్



దత్తిరాజేరు (మేజర్ న్యూస్): పర్యావరణ పరిరక్షణతో పాటు పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీవో కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని దత్తి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నెలలో మూడవ శనివారం నిర్వహించనున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మన గ్రామాలను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం భోజరాజు పురం రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ, ఎంఈఓ సుధాకర్, ఏపిఎం రమణ, స్వచ్ఛ కోఆర్డినేటర్ గోవింద, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్‌గా జెసి రాజు



**బొబ్బిలి, ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 78 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర కలిగి, ఉపాధ్యాయ లోకానికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిన ఉపాధ్యాయ సంఘాల మాతృక ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘానికి రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ గా జె రాజు ను రెండవసారి ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు చెన్ను పాటి మంజుల తెలియచేసినట్లు జె సి రాజు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎమ్ మదన్ మోహన్, పి.శ్రీను, జిల్లా కార్యవర్గం,మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, చెల్లూరు ప్రసాద్, భక్త దర్శనం, పోలినాయుడు, జి.హెచ్.జి.శర్మ, ఆర్ఎన్ రాజు, చిన్నారావులు అభినందనలు తెలియచేశారు.

# ఘనంగా మాతృ భాషా దినోత్సవం



**లక్కవరపు కోట ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల పాఠశాలలో శనివారం ప్రపంచ మాతృభాషా దినోత్సవం ప్రిన్సిపల్ యు విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ని భాషలు మనం నేర్చుకున్న మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదని మాతృభాషలోనే మనకు అన్ని స్పష్టంగా అర్థం అవుతాయని మన మాతృభాష తెలుగు కనుక తెలుగును నిర్లక్ష్యం చేయకుండా ఇతర భాషలు నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్ సుగుణవతి మాట్లాడుతూ మాతృభాష అమ్మ వంటిది అని మాతృభాషను ఎవరూ మర్చిపోకూడదని ప్రపంచ మాతృభాషా దినోత్సవం ప్రతి ఏడాది ఈ రోజున ఎందుకు జరుపుకుంటామో ఆమె వివరించారు త తెలుగు భాషా పరిరక్షణకు కృషిచేసిన అనేకమంది కవుల గురించి విద్యార్థులకు ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు

# పాత జిపిఎస్ పించను అమలు చేయాలి

## – ఏపీ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి సురగాలి డిమాండ్



**తెర్లాం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులకు పాత జిపిఎస్ పింఛన్ అమలు చేయాలని ఏపీ విద్యుత్ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సురగాలి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ ఆవరణలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 1 నుంచి 2024 ఆగస్టు 31 మధ్య నియమింపబడిన ఉద్యోగులకు పాత జిపిఎస్ పింఛను ఇంతవరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయమై గతంలో సమ్మె నిర్వహించినప్పుడు అక్టోబర్ నెలలో పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అమలు చేయకపోవడం విచారకరమన్నారు పాత జిపిఎస్పించను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోయారు. ఈ విషయమై తక్షణమే ప్రభుత్వం స్పందించి 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 మధ్య ఉద్యోగుల చేరిన వారికి పాత జిపిఎస్పించను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం పే రివిజన్ కమిటీని నియమించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయనతోపాటు రీజనల్ అధ్యక్షులు వంగపండు లక్ష్మణ రాష్ట్ర నాయకులు దేవుడు జిల్లా నాయకులు బి.కూర్మారావు గని వాడ అప్పలనాయుడు భోగి సూరి రెడ్డి శ్రీధర్ ఎన్.వెంకటేశ్వర్లు పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకుల ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్ :** ప్రయాణీకుల సమాచారం పై పోలీసులు స్పందించారు. ఈ మేరకు పారాది పాత వంతెనపై పెద్ద వాహనాలు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరగకుండా పోలీసులు అడ్డుకట్టకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర



**నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్** :నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర', కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ, నియంత్రణ సద్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పరిసరాలు, తరగతి గదులు, లేబరేటరీలలో విద్యార్థులందరూ పరిశుభ్రత పాటించాలని, చెత్తను బాధ్యతతో పారవేయాలని, ప్రిన్సిపల్ పెద్దాడ లత అన్నారు. ప్రజలు ప్యాకింగ్ లేని వస్తువుల్ని కొనుగోలు చేయాలని, చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి రీసైక్లింగ్ జరిగే డంపింగ్ యార్డ్ తరలించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి కె. నాగరాజ్ అన్నారు. గృహాల నుండి సేకరించిన వ్యర్థాలు, కూరగాయలు, పండ్ల వ్యర్థాలతో కాంపోస్టు ఎరువు తయారు చేసి భూసారాన్ని పెంచాలని అధ్యాపకులు అన్నాజీ రావు అన్నారు. అనంతరము స్వచ్ఛంధ్రా ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆరుచోట్ల క్లస్టర్ సమావేశాలు



**నరసన్నపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:**మండలంలో ఆరు చోట్ల క్లస్టర్ సమావేశాలను శనివారం నిర్వహించారు. బాడాం, సత్యవరం, ఉర్లాం, మడపాం, నరసన్నపేట, బోరిగివలస ఉన్నత పాఠశాలలో క్లస్టర్ స్థాయిలోని ఉపాధ్యాయులకు ఈ సమావేశాలు నిర్వహించారు. ఆరు సమావేశాలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారులు సమక్షంలో ఎఫ్ ఎల్ ఎన్ , జి ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులను ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ ఉదయం 9 గంటలకే ప్రతిరోజు ఆన్లైన్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని సూచించారు. వందరోజుల ప్రణాళికను అన్ని పాఠశాలలో క్రమం తప్పకుండా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారుల ఆదేశించారు.

## స్వచ్ఛభారత్ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**-పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి**

**పలాస , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:**స్వచ్ఛభారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె వెంకటలక్ష్మి కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి విద్యార్థిని,విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,ఇతరులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పి. మధు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని తెలిపారు.విద్యార్థులు కళాశాల ప్రాంగణం మరియు సమీప ప్రాంతాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.స్వచ్ఛతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# 35 కోట్ల తో (రిమ్స్) సూపర్ స్పెషాలిటీ బ్లాక్



**శ్రీకాకుళం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్** :శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన ప్రభుత్వ జనరల్ వైద్యశాల (రిమ్స్) రెండో విభాగం సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు కోసం పటిష్టమైన ముందడుగు పడింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య �do కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ని ప్రత్యేకంగా కలిసిన ఎమ్మెల్యే గొండు శంకర్ , నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాలను, అధునాతన ఆసుపత్రి ఆవశ్యకతను సవివరంగా చర్చించారు. ఆసుపత్రి నూతన ఏర్పాటు కోసం సుమారు రూ. 35 కోట్ల నిధులతో కూడిన ప్రతిపాదనలను ఆయన ముందు ఉంచారు. ప్రజల కష్టాలను వారి దృష్టికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే చూపిన చొరవకు సౌరభ్ గౌర్ సానుకూలంగా స్పందించి, ఆసుపత్రి అవసరాల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రతిపాదనలు త్వరలో కార్యరూపం దాల్చి, శ్రీకాకుళం ప్రజలందరికీ అత్యుత్తమ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

# దారంతా దుర్వాసన

**-చెత్తా చెదారంతో పెద్ద చెరువు -ప్రధాన రహదారికే పరిమితమైన పారిశుద్యం-పారిశుధ్యాన్ని గాలికొదిలేసిన పంచాయతీ అధికారులు-మేజర్ పంచాయతీలో ఇలా ఉంటే గ్రామ పంచాయతీల పరిస్థితేంటి**

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** స్థానిక మేజర్ పంచాయతీ లో పారిశుద్యం అడుగంటింది. ఎక్కడ చూసినా చెత్త చెదారంతో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రధాన రహదారిపై పెట్టిన దృష్టి, మిగతా పరిసరాలలో పంచాయతీ అధికారులు దృష్టి సారించడం లేదు అన్నది తేటతెల్లం అవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అంటూ... పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతున్న... దాని అమలు ఎక్కడా కనిపించడం లేదు. పంచాయతీ అధికారులు నమ్మకు నీరుతున్నట్లు చూస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీల్లో పారిశుధ్య పనులు లేక గ్రామాలు పడకేసింది. స్థానిక పెద్ద చెరువు వద్ద దారంతా మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, ఇండ్ల వ్యర్థాలు, కోళ్ల వ్యర్థాలతో నెలలు తరబడి నిండిపోయి ఉన్నా పట్టించుకొనే నాథుడే లేరు. పెద్ద చెరువు రహదారిపై వెళ్తుంటే దుర్వాసనతో పాటు కోళ్ల వ్యర్థాలు రోడ్లపై విచ్చలవిడిగా ఉండడంతో కళ్ళల్లోకి అవి పడి, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మేజర్ పంచాయతీ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రోడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలని, ముఖ్యంగా స్థానిక పెద్ద చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించినప్పటికీ, అధికారులు మంత్రి మాటలను పెడచెవిన పెట్టి గాలికొదిలేశారు. ప్రధాన రహదారి వరకే పారిశుద్ధ్యం నిర్వహించి, మిగతావి పక్కన పెట్టేశారు. మండల ప్రధాన కేంద్రమైన మేజర్ పంచాయతీ పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామ పంచాయతీల పరిస్థితి ఏంటి అని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి, వెంటనే స్పందించి ఒకే దగ్గర డంపింగ్ ఏర్పాటు చేయాలని, లేదంటే చెరువు కలుషితం అవడమే కాకుండా, రోగాలబారిన పడే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.







## బడ్జెట్ ఎజెండా
# చదువుతుండగానే వైసిపి కౌన్సిలర్లు వాకౌట్



**- స్వపక్షంలో విపక్షం - ఏకపక్షంగా బడ్జెట్ సమావేశం.**
**- మున్సిపాలిటీ లో శాశ్వత దాహార్తి తీర్చేందుకు తామంటే తామే నిధులు -**
**- తెచ్చామంటూ.. టిడిపి - వైసీపీ కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం.**
**- ఎట్టికేలకు మున్సిపల్ బడ్జెట్ ఆమోదం.**
**- మున్సిపల్ గ్రంధాలయానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి.**
**- కౌన్సిలర్లు ఐదేళ్ల కాలంలో ఏమి చేశారో.. ప్రజలకు తెలుసు.**
**- చేసిన సేవలే ప్రజా జీవితంలో సంతృప్తినిస్తాయి.**
**- భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన చైర్మన్ బల్ల గిరిబాబు.**

**పలాస, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:**పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి సంబంధించి 2026 - 2027 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలు ఎజెండా చదువుతుండగానే వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. దీంతో ఏకపక్షంగా బడ్జెట్ సమావేశం జరిగింది.మున్సిపాలిటీలో శాశ్వత దాహార్తి తీర్చేందుకు తామంటే తామే నిధులు తీసుకువచ్చామంటూ టిడిపి,వైసిపి కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం నెలకొంది.ఎట్టకేలకు రూ.43,62,83,906 మున్సిపల్ బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు.2026 - 2027 సంవత్సరాలకు గాను మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షత శనివారం పలాస మున్సిపల్ సమావేశ మందిరం లో బడ్జెట్ సమావేశం నిర్వహించారు.బడ్జెట్ చదవడం ప్రారంభించగానే టిడిపి సభ్యుడు గురిటి సూర్యనారాయణ తన ప్రసంగం ప్రారంభించగా ముందుగా బడ్జెట్ స్వరూపం చదివిన తరువాత సభ్యులు వారి వారి సమస్యలు, సందేహాలు వివరించాలని సూర్యనారాయణ నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడడం సరికాదని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు వారించినప్పకి ఆయన మాట్లాడడం ఆపక పోవడంతో వైకాపా సభ్యులు అందరూ సభ నుంచి వాకౌట్ చేశారు.అనంతరం సూర్యనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను తీర్చేందకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష 120 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని తెలిపారు.మరో టిడిపి సభ్యుడు మాట్లాడుతూ వేకెండ్ ట్యాక్స్ 50 శాతం తగ్గించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని,మన మున్సిపాలిటీలో కూడా అది అమలు అయ్యేటట్టు చూడాలన్నారు.కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న గ్రంధాలయాల భవనాలలో పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల నిరుద్యోగులుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనిని పరిగణలోకి తీసుకోవాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో పాతబస్టాండ్ మహాత్మాగాంధీ కాంపెక్స్ శిధిలావస్థలకు చేరుకుందని,దాని పునర్ణిర్మాణానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టే చర్యలు తీసుకోవాలని సూచించారు.కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ కౌన్సిలర్లుకు గౌరవ వేతనం వస్తుందో రావడం లేదో తెలియడం లేదని వాటి వివరాలు కౌన్సిలర్లుకు తెలియజేయలన్నారు. దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ ప్రతీ నెల గౌరవ వేతనం ఆన్లైన్ లో అందించడం జరిగిందని తనకు కూడా డిసెంబర్ వరకు అందిందని ఆన్లైన్లో పరిశీలించు కోవాలన్నారు. టిడిపి గౌన్సిలర్ గురిటి.సూర్య నారాయణ మాట్లాడుతూ ఇందిరాగాంధీ నగర్ లో పైపు లైన్లు మరమత్తుకు గురయ్యాయని అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పైపులైన్లు మరమత్తుకు చర్యలు చేపట్టాలన్నారు.మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ బడ్జెట్ కు ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులకు,అధికారులకు ఆమోదించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపు తున్నామని,ఐదేళ్లలో చేసిన ఎంతో అభివృద్ధి అందరి సహకారంతో చేయ గలిగామని తెలిపారు. వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు మాట్లాడుతూ అజెండాలో అభివృద్ధి పనులు పెడుతున్నారని,వాటికి టెండర్లు కూడా వేయడం జరుగుతుందని కాంట్రాక్టర్లుకు బిల్లులు చెల్లించకపోడం వల్ల పనులు మాత్రం జరగడం లేదని కాంట్రాక్టర్లుకు బిల్లులు చెల్లించి పనులు జరిగే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు.కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ పాలకవర్గం ఐదేళ్లలో చైర్మన్ గిరిబాబు సహకారం, ఎమ్మెల్యే గౌతు శిరీష సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అభివృద్ధికి సహకిరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.ఈ సమావేశంలో కమీషనర్ ఇ.శ్రీనివాసుల,డిఇ, ఎఇలు, కౌన్సిలర్ లు తంగుడు ఆశాలత,జోగ త్రివేణి,జ్యోతి నాయికొ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన బీటీ రోడ్డు పనులు

**- రూ.3 కోట్లతో 3.40 కి.మీ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం.**

**- ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గంలో రహదారుల అనుసంధానానికి ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అయ్యవారిపేట నుండి పెద్ద దల్లం, చిన్న దల్లం చెరువు మీదుగా ాతీఅనెబతీఝఎ ఎవఎజూశ్రీవ వరకు సుమారు 3.40 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి. ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ (కంపచెట్ల తొలగింపు) పనులు శరవేగంగా సాగుతున్నాయి. రహదారి నిర్మాణం పూర్తయితే ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీకూర్మం వెళ్లే భక్తులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ ఈ పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తాను ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనుల పురోగతిని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు సూచించారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో శ్రీకూర్మం, అయ్యవారిపేట మరియు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు ఎమ్మెల్యే గొండు శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఈ రహదారి కీలక మౌలిక వసతిగా మారనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పారిశుద్ధి సిబ్బందికి భరోసా




**శ్రీకాకుళం రూరల్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్** :గ్రామాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న శానిటేషన్ వర్కర్లు, ఎలక్ట్రికల్ సిబ్బందికి భద్రత కల్పించే దిశగా ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో మరియు స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా ఈ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న శానిటేషన్ కార్మికులు, ఎలక్ట్రికల్ సిబ్బంది నిరంతరం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారని, వారి భద్రత కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ కార్డులు సిబ్బందికి ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో చెత్త సేకరణ, పరిశుభ్రత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ట్రైసైకిల్ పరికరాలను కూడా పంపిణీ చేశారు. ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా ట్రైసైకిల్‌లు అందజేయడం ద్వారా చెత్త సేకరణ సులభతరం అవుతుందని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ సదుపాయాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇన్సూరెన్స్ కార్డులు, పరికరాలు సిబ్బందికి భద్రతతో పాటు పనితీరును మరింత మెరుగుపరచడంలో సహాయపడతాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలిపారు.

## పైప్ లైన్ తవ్వేసి వదిలేశారు పట్టించుకోరా




**- ఆర్డబ్ల్యూఎస్ ఏఈని ప్రశ్నించిన ఎంపీపీ**

**- కోరం లేక ఆలస్యంగా సర్వసభ్య సమావేశం**

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్** :ఉమిలాడ పంచాయతీలో రోడ్డు నిర్మాణం కోసం పైప్ లైన్లు తవ్వేసి వదిలేయడంతో త్రాగు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆర్. మహేష్ ను స్థానిక ఎంపీపీ మేరుగ.రాజేశ్వరి ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. పైప్ లైన్లు తవ్వేసి ఎందుకు వదిలేసారని స్థానికులు ప్రశ్నిస్తే కొత్త స్కీం వస్తుంది అని కూటమి నాయకులు చెప్తున్నారని, అయితే అంతవరకు త్రాగునీరు అవసరం లేదా అంటూ ఎంపీపీ రాజేశ్వరి ప్రశ్నించారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని ఏఈ మహేష్ సమాధానం ఇచ్చారు. గేద్దలపాడు లో అంగన్వాడి కార్యకర్త పోస్ట్ ఖాళీ ఆరు నెలలు కావస్తున్న నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేదని లక్కీవలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి సభ దృష్టికి తెచ్చారు. దీనిపై ఐసిడిఎస్ పిఓ హైమావతి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, జిల్లా మొత్తం ఒకేసారి నోటిఫికేషన్ ఇస్తారని సమాధానం ఇచ్చారు. లక్ష్మీపురంలో హుదూద్ ఇల్లులు అర్హులైన 95 మందికి ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ఎంపీపీ రాజేశ్వరి హౌసింగ్ అధికారిని ప్రశ్నించారు. ఈ విషయాన్ని హౌసింగ్ డిఈ దృష్టికి తీసుకుని వెళ్తామని మండల హౌసింగ్ అధికారి తెలియజేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి 32 కోట్లు రూపాయల పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టామని, దీనిపై గ్రామాల్లో సోషల్ ఆడిట్ జరుగుతున్నదని ఉపాధి హామీ ఎపిఓ పి. నరసింహమూర్తి సభ దృష్టికి తెచ్చారు. రాగులకు కేంద్ర ప్రభుత్వం 4900 మద్దతు ధర ప్రకటించిందని ఏఈఓ శ్రీధర్ తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రతి రైతు 11 అంకెలతో కూడిన విశిష్ట నెంబరు నమోదు చేసుకోవాలని కోరారు. మార్చి16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని 12 పాఠశాలలకు చెందిన 632 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఎంఈఓ జె. చిన్నవాడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొశీదల తులసమ్మ, ఎంపీడీవో జయంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. లికోరం లేక:-కోరం లేక సర్వసభ్య సమావేశం రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. మరోపక్క 10 గంటలకు ప్రారంభం కావలసిన సర్వసభ్య సమావేశానికి బాధ్యతగా వ్యవహరించవలసి ఎంపీడీవో పి. జయంత్ ప్రసాద్ 11.30 నిమిషాలకు కార్యాలయానికి వచ్చారు. ఎంపీడీవో తీరుపై కొందరు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.

## కవి నీలం గేదెల'కు కళాశ్రీ పురస్కారం



**పోలాకి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్:** పోలాకి మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన కవి నీలం గేదెలకు కళాశ్రీ పురస్కారం లభించింది. మాతృభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన 'ప్రపంచ తెలుగు కవుల మహాసభల'లో యువ కవి నీలం గేదెలను ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర), ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మరియు తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ నీలం గేదెలకు సాహితీ కృషిని అభినందిస్తూ శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ తెలుగు కవుల సంఘం కార్యవర్గ సభ్యులు, పలువురు సాహితీవేత్తలు పాల్గొని నీలం గేదెల గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృభాషపై మమకారంతో ఆయన రాసిన కవితలు

## ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలి



**టెక్కలి మేజర్ న్యూస్:21** ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలరావు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాలరావు మరియు జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మండలాల మరియు నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజల సమస్యలు అధికారులు దృష్టికి తీసుకు వెళుతూ సమస్యల పరిష్కారమయ్యే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. పార్టీ సిద్ధాంత, పార్టీ బూత్ స్థాయిలో ఎలా పనిచేయాలి అన్న విషయాలు పై, రాబోయే బిజెపి కార్యక్రమాలపై స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరె నరేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, రాష్ట్ర కిషన్ వచ్చే కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, బిజెపి నాయకులు ఏ బి బి ఎస్ నేషనల్ కన్వీనర్ పోకతోట సింహాచలం, జనరల్ సెక్రటరీ నేటింటి రాజారావు, రాష్ట్ర ఐటీ కన్వీనర్ వెంకటరమణ, యువర్ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ్ కుమార్, పరమేశ్వరరావు, తమ్మినేని ఆనందరావు, కృష్ణవేణి, చింతాడ శ్రీను,జిల్లా పదాధికారులు,వివిధ మోర్చాల అధ్యక్షులు, మోర్చాల పదాధికారులు, మండల అధ్యక్షులు,పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**- ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమాం**

**ఆమదాలవలస, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్:** క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో జగ్గుశాస్త్రుల పేట వద్ద ఉన్న ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం నిర్వహిస్తున్న సౌత్ జోన్ నేషనల్ సాఫ్ట్బాల్ కోచింగ్ క్యాంప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయడం తమ లక్ష్యమని తెలిపారు. సాఫ్ట్‌బాల్ క్రీడలో రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని, ఇంకా ఉన్నతమైన అవార్డులు భవిష్యత్తులో సాధించాలని, దానికి తన వంతు కృషి సహాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కోచింగ్ క్యాంప్‌లో సౌత్ జోన్‌కు చెందిన పురుష మరియు మహిళా క్రీడాకారులు పాల్గొని శిక్షణ పొందుతున్నారనీ అన్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ శిబిరం క్రీడాకారుల నైపుణ్యాలను మరింత మెరుగుపరచడానికి దోహదం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే రవికుమార్ సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు తన వ్యక్తిగత నిధులతో రెండు లక్షల రూపాయలతో కిట్లు మరియు క్రీడా దుస్తులు పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, కె.వి రాజ్యలక్ష్మి, కూన ఆంజనేయులు, ఎండ అప్పలనాయుడు, గోండు రమణమూర్తి, నాగళ్ళ మురళీధర్, రాడ విజయ్ కుమార్,యువత, క్రీడాకారులు, మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మేకపాటి గౌతం రెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్-దమ్మ

**- రూ 4 కోట్ల వ్యయంతో నిర్మించిన మేకపాటి కుటుంబం**

**- మహాబోధి సొసైటీకి అప్పగించిన కుటుంబ సభ్యులు**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** మహాబోధి సొసైటీ-ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్త సహకారంతో ఏయూలో దాదాపు రూ 4 కోట్ల వ్యయంతో నిర్మితమైన మహాబోధి మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్ నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్-దమ్మ కేంద్రం శనివారం ఉదయం ప్రారంభమైంది. మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి-మణిమంజరి దంపతులు ఈ అంతర్జాతీయ మెడిటేషన్ సెంటర్‌ను నిర్మించి మహాబోధి సొసైటీ-ఏయూకు బహూకరించారు. తమ కుమారుడు మాజీ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి జ్ఞాపకార్థం, సమాజంలో శాంతి, సంతోషాలను అందించే వేదికగా ఇది నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో ఉన్న విద్యార్థులకు, రాష్ట్ర ప్రజలకు ఉపయుక్తంగా ఈ కేంద్రం సేవలు అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇటువంటి ధ్యానం కేంద్రం తొలిసారిగా ఏర్పాటు అయిందని, ఇది ఇతర విశ్వవిద్యాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. దీనికి సహకారం అందించిన ఏయూ అధికారులకు, మహాబోధి సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి యాంత్రిక జీవనంలో తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్న ప్రజలకు ఇటువంటి ధ్యాన కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. సమాజ ఉపయుక్తంగా నిలిపే ఉద్దేశంతో శాంతిని, ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ దీనిని నిర్మించామన్నారు. సామాజిక మాధ్యమాలు యువత మనస్సుపై చూపుతున్న తీవ్ర ప్రభావాల నేపథ్యంలో ఇటువంటి ధ్యాన కేంద్రాలు వారికి చక్కని మార్గాన్ని చూపే విధంగా నిలుస్తాయన్నారు. మహాబోధి సొసైటీ-ఆంధ్రవిశ్వవిద్యాలయం చేసుకున్న ఒప్పందంలో భాగంగా దాదాపు 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దమ్మ(ధ్యాన) హాల్‌ను, మెదటి అంతస్థులో విపాసన మెడిటేషన్ హాల్, బౌద్ధ బిక్షువులు ఉండటానికి 5 గదులు, విపాసన మెడిటేషన్‌కు వచ్చే స్త్రీ పురుషులకు వేర్వేరుగా రెండు డార్మెటరీలు నిర్మించారు. లిఫ్ట్ సదుపాయం కూడా కల్పించారు. ఈ కేంద్రంలో త్రిపిటిక లైబ్రరీని సైతం ఏర్పాటు చేస్తున్నారు. సమాజంలో శాంతిని, ప్రేమను కాంక్షిస్తూ ప్రజలు తమ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి, జ్ఞానంతో కూడిన ప్రశాంతతను అందించే అంతర్జాతీయ ధ్యాన కేంద్రంగా దీనిని తీర్చిదిద్దారు. మహాబోధి సొసైటీ అద్యక్షులు, గురు బంటె కస్సప మహాతీర బంటె జీ, కార్యదర్శి ఆనంద ధీర బంటె జీ, ఇంచార్చి బిక్కు దర్మ దత్త బంటెలు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. సమాజంలో శాంతిని కాంక్షిస్తూ, సమాజ సంక్షేమంకోసం ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేకపాటి గౌతం రెడ్డి సతీమణి శ్రీ కీర్తి రెడ్డి, కుమార్తె అనన్య రెడ్డి, కుమారుడు కృష్ణార్జున రెడ్డి, సోదరులు విక్రం రెడ్డి, ఫృద్వీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో స్వర్గీయ మేకపాటి గౌతం రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెడిటేషన్ హాల్‌లో సమాజ హితాన్ని, శాంతిని కాంక్షిస్తూ బౌద్ధ బిక్షువులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మహాబోధి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ. ఏయూలో నెలకొల్పిన అంతర్జాతీయ ధ్యాన కేంద్రంలో మహాబోధి సొసైటీ ఆధ్వర్యంలో నైతిక,సాంఘిక విద్య కార్యక్రమాలు, మైండ్‌ఫుల్‌నెస్, సామాజిక-భావోద్వేగ అభ్యాస కార్యక్రమాలలో కోర్సులు, మానవ విలువలు, సమగ్ర శ్రేయస్సుపై పరిశోధనలు, సైన్స్,నీతి మరియు ఆలోచనాత్మక పద్దతులను ఏకీకృతం చేసే కార్యక్రమాలు, ధమ్మ పరిశోధన మరియు బౌద్ధ అధ్యయన కార్యక్రమాలు, ధ్యాన శిక్షణ, వ్యక్తిత్వ వికాస కోర్సులు, ఒత్తిడి,ఆందోళన మరియు భావోద్వేగాల సవాళ్లను ఎదుర్కొంటున్న విద్యార్థులు, వ్యక్తులకు అవసరమైన కౌన్సెలింగ్ సేవలు అందించడం, కెరీర్ మార్గదర్శకత్వం, జీవన నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, యోగా,మానసిక ఆరోగ్యం మరియు సమగ్ర ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కేంద్రం విద్య నైపుణ్యం మరియు అంతర్గత శ్రేయస్సు మధ్య అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తుంది.



# తెలుగుభాషను అంతర్జాతీయ భాషగా గుర్తించేటట్లు చేయడమే మన లక్ష్యం



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** ఆంధ్రవిశ్వకళాపరిషత్ మరియు సమైక్య భారతి సంయుక్తంగా శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవసభ ఆంధ్రవిశ్వకళాపరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సభకు సభాధ్యక్షులు తెలుగుశాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ తెలుగు భాషను అంతర్జాతీయ మాతృభాషగా గుర్తించడమే మన లక్ష్యమని అన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం ప్రజలు ప్రభుత్వం కలిసి పనిచేయాలని అన్నారు. తెలుగు భాష విశిష్టత గురించి ఆచార్య జర్రా అప్పారావు కొనియాడారు. విశిష్ట అతిథి నల్ల సత్యనారాయణ హిందీ శాఖాధిపతి మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యం గురించి చెప్తూ పురోభవృద్ధిలో ఉండే దేశాలైన అమెరికా, జపాన్ దేశాలు మాతృభాషలోనే బోధన జరుపుకుంటున్నాయి. భాష వృద్ధి కోసం రోజువారి వినియోగంలో మాతృభాషను భాగం చేసుకోవాలి అని సూచించారు. విశిష్ట అతిథి ఆంగ్ల శాఖాధిపతి ఆచార్య సోలమేన్ బెన్ని మాట్లాడుతూ మాతృభాషలో ప్రావీణ్యం సాధిస్తే ఇతర భాషలో జీవనశైలిలో నైపుణ్యం సాధించవచ్చు అని చెప్పారు. నేడు భాష ఉచ్చారణ మార్పు వలన అసలైన భాష స్వరూపం కోల్పోతున్నాం అని పేర్కొన్నారు. విశిష్ట అతిథి గ్రంథాలయాధిపతి ఆచార్య వి. ధనరాజ్ మాట్లాడుతూ నిజమైన భావ ప్రకటన మాతృభాషలో జరుగుతుందని చెప్తూ తెలుగు సాహిత్య విశిష్ఠత గురించి తెలిపారు. భాష క్షీణించకుండా కాపాడుకోవాల్సిన అవసరం మనందరికీ ఉంది అని తెలిపారు. తెలుగుశాఖ గౌరవ ఆచార్య గజ్జ యోహాను బాబు మాట్లాడుతూ తెలుగు భాషకు బ్రిటిష్ వారి సేవలు గురించి ప్రస్తావిస్తు ప్రపంచ దేశాలలో మాతృ భాషలకు ఇచ్చే ప్రాధాన్యత మన దేశంలో ఉండే భాషలకు కూడా ఉండాలని చెప్పారు. శతాధిక గ్రంథకర్త ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ ప్రపంచంలో అనేక రకాల యుద్ధాలు జరిగాయన్నారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏం . మౌనిక,కె .తరుణ్ కుమార్,కె .రవికుమార్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు కె .సురేఖ, ఆర్ .వరలక్ష్మి బి .చందు వీరు తెలుగు భాష ప్రాధాన్యత గురించి తమ ప్రసంగాల్లో విన్నవించారు. హిందీ విభాగం నుంచి వెంకన్న బాబు, వికాస్,సాయి సుస్మిత, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నుంచి రవి శంకర్ తమ ప్రసంగాలు వినిపించారు. ఈ సభకు పి . స్నేహలత స్వాగతం పలకగా బి. ఆశ వందన సమర్పణ చేశారు. ఈ సభలో అతిథి అధ్యాపక బృందం ఏం. దాసు ఏం. ప్రతాప్ బి. సూర్యనారాయణ, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు విశాఖ పురపాలకులు సాహితీవేత్తలు పాల్గొన్నారు

# విద్య తో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



**అనంతపురం ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్య తోపాటు క్రీడలతో పాటు అన్ని రంగాల లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డీన్ డా. పౌల్ డగ్లస్ అన్నారు. శనివారం మండలంలోని గొట్టిపల్లి న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం లో20వ క్రీడా వార్షికోత్సవ దినోత్సవం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కె శ్యామ్ మాథ్యస్, డైరెక్టర్ కే జయ శ్యాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మానసిక,నిరంతర క్రీడా వ్యాయామంతో శారీరక దృఢత్వం పెరిగి ఊబకాయం తగ్గుతుందని చెప్పారు. శారీరక చలనం వల్ల ఎండార్ఫిన్‌లు ఉత్పత్తి అయి ఒత్తిడి, ఆందోళనలు తగ్గడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరిగి విద్యా ఫలితాలు మెరుగుపడతాయని వివరించారు. మరో అతిథి మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ కే ప్రవళిక మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో మేలు చేస్తాయన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ క్రీడలపట్ల ఆసక్తి కలిగినడం ద్వారా చదువులోనూ రాణించగలరని ఆమె పేర్కొన్నారు. డైరెక్టర్ డాక్టర్ కె శ్యామ్ మాథ్యూస్, కరస్పాండెంట్ కే జయ శ్యామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో అతి తక్కువ ఫీజులతో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి 2005 న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను స్థాపించడం జరిగిందన్నారు. ఇక్కడ విద్య తో పాటు క్రీడలుఇతర రంగాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది తమ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధిస్తున్నారని వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడ పోటీలు నిర్వహించి వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన శారీరక ప్రదర్శనలు, సాంస్కృతక కార్యక్రమాలు చూపులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా వివిధ ఆటల పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే రమేష్, ఆనందపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డబ్బీరు విజయ్ కుమార్, దొంతల చిన్న శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయుడు చిప్పాడ పా పు నాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖలో భారీ జీఎస్టీ మోసం



**- రూ.81.25 కోట్ల నకిలీ ఇన్వాయిసులు -మాస్టర్‌మైండ్ అరెస్ట్**

**విశాఖసిటీ ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్ :** నకిలీ ఇన్వాయిసుల ద్వారా భారీగా జీఎస్టీ ఎగవేతకు పాల్పడిన వ్యక్తిని అధికారులు అరెస్టు చేశారు. విశాఖపట్నం సీజీఎస్ టి కమీషనరేట్ యాంటీ-ఎవేజన్ విభాగం అధికారులు చేపట్టిన దర్యాప్తులో రూ. 81.25 కోట్ల మేర ఫేక్ ఇన్వాయిసులు సృష్టించినట్టు బయటపడింది. వివిధ సంస్థలను తన ఆధీనంలో నడుపుతూ అసలు సరుకు లేదా సేవల సరఫరా లేకుండానే నకిలీ బిల్లుల ఆధారంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ ) పొందినట్టు గుర్తించారు. ఈ లావాదేవీలలో మొత్తం రూ. 11.54 కోట్ల జీఎస్టీ మొత్తాన్ని అక్రమంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించినట్టు అధికారులు తెలిపారు. మోసానికి సంబంధించిన ఆధారాలు సేకరించేందుకు నిందితుడికి సంబంధించిన పలు కార్యాలయాలు, సంస్థల వద్ద తనిఖీలు మరియు సోదాలు నిర్వహించారు. దర్యాప్తులో నకిలీ ఐటీసీ వినియోగం నిర్ధారణ అయింది. నిందితుడిని సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ యాక్ట్ , 2017 సెక్షన్ 69 కింద అరెస్టు చేసి, విశాఖపట్నంలోని స్పెషల్ జడ్జి ఎకనామిక్ ఆఫెన్సెస్ కోర్ట్ , విశాఖపట్నం ముందు హాజరుపరచారు. కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. నకిలీ ఐటీసీ మోసాలను అరికట్టేందుకు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, నిజాయితీగల పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను రక్షించేందుకు కట్టుబడి ఉన్నట్టు అధికారులు తెలిపారు.

## గీతంలో సౌత్ జోన్ చదరంగం పోటీలు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21మేజర్ న్యూస్,:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలను శనివారం జరిగాయి. ఈ పోటీలు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలకు లక్ష్మీభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గాల్విఎయర్) కృష్ణకాంత్ సాహు పరిశీలకులుగా వ్యవహరిస్తిన్నారు. సౌత్ జోన్ చదరంగం (మహిళలు) పోటీలకు దక్షిణ భారత దేశంలోని 80విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది చదరంగం క్రీడాకారిణులు పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించారు. చెస్ క్రీడా మానసిక సామర్థ్యాన్ని పెంపోందించే అధ్బుతమైన క్రీడా అని పేర్కొన్నారు. అత్యధికంగా కర్ణాటక నుంచి 31 జట్లు, తమిళనాడు నుంచి 19 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 19 జట్లు, తెలంగాణా నుంచి 8, కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. గత ఏడాది విజేతలుగా నిలిచిన మద్రాసు విశ్వవిద్యాలయం, అన్నా విశ్వవిద్యాలయం, భారతీయార్ విశ్వవిద్యాలయం, ఎసఆరఎమ్ విశ్వవిద్యాలయం ఈ జట్లు చెస్ వరల్డ్ ర్యాంకింగ్ క్రీడాకారిణిలు, దాదాపు 50 మంది కోచ్‌లు, మేనేజర్‌లు పాల్గొన్నారు. పోటీలకు ఛీఫ్ ఆర్బిట్రేటర్ గా జి.వి.కుమార్, సహయ ఆర్బిట్రేటర్‌లుగా ప్రసాద్, శ్రీకాంత్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ జి.శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి తదితరులు పాల్గొన్నారు.

## 250 మిలియన్ టన్నుల ఫ్రైట్ లోడింగ్ సాధించిన ఈస్ట్ కోస్ట్ రైల్వే



**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 324 రోజుల్లోనే 250 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ ఫ్రైట్ లోడింగ్ సాధించి దేశంలోనే తొలి రైల్వే జోన్‌గా రికార్డు సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరం (2024--25)తో పోల్చితే ఈ ఘనతను 31 రోజుల ముందుగానే సాధించిందని రైల్వే అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. సరుకు రవాణాలో 10.6 శాతం వృద్ధి నమోదైందని అధికారులు తెలిపారు.రైల్వే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పాటు మెరుగైన ఆపరేషనల్ సామర్థ్యం, పరిశ్రమలతో సమగ్ర సహకారం, సమర్ధవంతమైన ఫ్రైట్ నిర్వహణ వ్యూహాలు ఈ విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.కోల్, ఇనుప ఖనిజం, ఉక్కు, సిమెంట్ వంటి భారీ సరుకుల రవాణా ఈ రికార్డు సాధనలో కీలక పాత్ర పోషించాయి.ఈ విజయంతో ఇండియన్ రైల్వేస్ పరిధిలో ప్రముఖ ఫ్రైట్ లోడింగ్ జోన్‌గా ఈస్ట్ కోస్ట్ రైల్వే తన స్థానాన్ని మరింత బలపరుచుకుందనీ. ప్రాంతీయ పారిశ్రామిక వృద్ధి, ఆర్థికాభివృద్ధికి ఇది ముఖ్యమైన మద్దతు అందిస్తున్నదని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మౌలిక వసతుల అభివృద్ధి, కస్టమర్ సేవల మెరుగుదల, సరుకు రవాణా విస్తరణలో మరింత పురోగతి సాధించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే వెల్లడించింది.

# ఎక్సోసోమ్స్ ద్వారా క్యాన్సర్ ముందస్తు గుర్తింపు

విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ : ఎక్సోసోమ్స్ ద్వారా క్యాన్సర్ ముందస్తు గుర్తింపు గీతంలో అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ రఘు కల్లూరి శరీరంలోని కణాలు విడుదల చేసే అత్యంత సూక్ష్మమైన ఎక్సోసోమ్స్ ద్వారా క్యాన్సర్ ను ముందుగా గుర్తించవచ్చునని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్యాన్సర్ జీవశాస్త్రవేత్త డాక్టర్ రఘు కల్లూరి వెల్లడించారు. అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో గల ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్ క్యాన్సర్ బయాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ కల్లూరి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో జరుగుతున్న కాన్సర్ రీసెర్చి సమావేశంలో పాల్గొని క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్సలో భవిష్యత్తు మార్పులను వివరించారు.కణాలు విడుదల చేసే అత్యంత సూక్ష్మమైన ఎక్సోసోమ్స్ ద్వారా క్యాన్సర్‌ను ఎలా గుర్తించవచ్చో ఆయన వివరించారు. వీటి ఆధారంగా రూపొందించే "లిక్విడ్ బయాప్సీలు" ద్వారా ప్యాంక్రియాటిక్ వంటి ప్రమాదకర క్యాన్సర్లను స్కానింగ్‌లో కనిపించక ముందే, అత్యంత ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చని ఆయన స్పష్టం చేశారు.కేవలం క్యాన్సర్ కణాలపైనే కాకుండా, వాటి చుట్టూ ఉండే వాతావరణం (ఫైబ్రోబ్లాస్ట్స్ మరియు కొల్లాజెన్) పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వీటిని నియంత్రించడం ద్వారా క్యాన్సర్ ఇతర శరీర భాగాలకు వ్యాపించకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ ముదిరిన తర్వాత చికిత్స చేయడం కంటే, అది రాకముందే లేదా ప్రారంభ దశలోనే దాన్ని "అడ్డుకోవడం" పై శాస్త్రవేత్తలు దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. క్యాన్సర్ మరణ శాసనం కాకూడదని, దానిని నియంత్రించగలిగే పరిస్థితికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మనం క్యాన్సర్‌తో పోరాడటం కంటే, మన శరీరం ఇచ్చే జీవక్రియల సంకేతాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. ఎక్సోసోమ్స్ ఇచ్చే చిన్నపాటి హెచ్చరికలను వినడం ద్వారా, క్యాన్సర్ సైలెంట్‌గా ఉన్నప్పుడే దాన్ని



పట్టుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు.భారత్-అమెరికా శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో గీతం వంటి సంస్థల మధ్య ఇటువంటి అంతర్జాతీయ సహకారం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రయోగశాలల్లో జరిగే పరిశోధనలు రోగికి అందించే చికిత్స వరకు వేగంగా చేరుకోవడానికి ఈ వేదికలు తోడ్పడతాయని ఆయన కొనియాడారు.కార్యక్రమానికి ప్రొఫెసర్ మళ్ళ రామారావు అధ్యక్షత వహించి గీతంలో కేన్సర్ పై జరుగుతున్న అధ్యయనాలను వివరించారు.

## ఘనంగా ముగిసిన ట్రై మొబిలిటీ ఛాలెంజ్ హ్యాకథాన్ కార్యక్రమం




**ఆనందపురం ఫిబ్రవరి21 మేజర్ న్యూస్:** ఆనందపురం మండలం, సొంట్యాం ఎన్ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "ట్రై మొబిలిటీ ఛాలెంజ్" 24 గంటల హ్యాకథాన్ శనివారం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంభు ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ వినూత్న ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనబోస్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన డా. అంబలగన్ తంగవేల్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్‌లతో కలిసి విజేతలకు మొత్తం రూ.1,80,000 నగదు బహుమతులు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాలు ప్రదానం చేశారు.ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మొదటి బహుమతి, అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ రెండవ బహుమతి సాధించాయి. జిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఎన్ఎస్ఆర్ఐటి ప్రోత్సాహక బహుమతులు పొందాయి. డ్రోన్ విభాగంలో ఎన్ఎస్ఆర్ఐటి మొదటి బహుమతి సాధించింది.ఐఓటీ విభాగంలో ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మొదటి బహుమతి, ఎన్ఎస్ఆర్ఐటి రెండవ బహుమతి సాధించగా, గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు ప్రోత్సాహక బహుమతి లభించింది.స్టూడెంట్ ఇన్నోవేషన్ విభాగంలో జిఎంఆర్ఐటి మొదటి బహుమతి, ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల రెండవ బహుమతి సాధించాయి. విట్- ఏపీ విశ్వవిద్యాలయంతో పాటు ఎన్ఎస్ఆర్ఐటి, ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి.ఏఐ, ఎంఎల్ ఠ క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో ఎన్ఎస్ఆర్ఐటి మొదటి బహుమతి సాధించగా, గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల రెండవ బహుమతి పొందింది. ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల, డైట్ ఇంజినీరింగ్ కళాశాల, ఎన్ఎస్ఆర్ఐటి ప్రోత్సాహక బహుమతులు పొందాయి.ఈ సందర్భంగా డా. అంబలగన్ తంగవేల్ మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్ విద్యార్థులు ఇటువంటి వేదికలను సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ దుర్గా దేవి ఆలయ వార్షికోత్సవములు



**ఆరిలోవ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 9వ వార్డు విజయ దుర్గా కాలనీలో వెలసిన విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయ 24 వ వార్షికోత్సవములు అంగరంగ వైభవంగా ఈనెల 20 నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ పోలమాంబ ఆలయం నుంచి వచ్చిన మహిళ భక్తులచే 108 కలశ ములతో క్షీరాభిషేకం చేశారు. అనంతరం నంబూరి మల్లికార్జునరావు దంపతులు, ఎస్ ఎస్ ఎన్ రాజు దంపతులచే కలశ స్థాపన చేశారు. 21 న శనివారం ఆలయ ప్రధాన అర్చకులు మావుడూరి సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో వేద పండితులచే వేదమంత్రాల మధ్య స్త్రీల చే లక్ష కుంకుమార్చనలు ఘనంగా జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 22న ఆదివారం అమ్మవారి జాతర లో భాగంగా స్టేజ్ ప్రోగ్రామ్స్, అమ్మవారి పుర వీధి ఊరేగింపు, తప్పిడుగుల్లు, నేల వేషాలు పులి వేషాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు ఎస్ఎస్ఎన్ రాజు, సెక్రటరీ వి. నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ డి వి ఎల్ ఎన్ స్వామి, గౌర అధ్యక్షులు నంబూరి మల్లికార్జునరావు తెలిపారు. అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పంచదార్ల గ్రామంలో దళితుల భూమి ఆందోళన

**– ఈరోజుకి 19 రోజులు – మా భూములు మాకు అప్పజెప్పకపోతే ఎమ్మెల్యే ఇంటి ముందు ఆత్మహత్య చేసుకుంటాం దళిత కుటుంబాలు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజవర్గం పంచదారులలో ద1970లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన దళితుల భూములను కూటమి ప్రభుత్వం తీసుకోవడం వ్యతిరేకిస్తూ చేస్తూన్న నిరసన 19రోజులుచేరుకొన్న సందర్భంగా ఈ రోజు అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కెల్ల భీమ్ రావు అనకాపల్లి జిల్లా సెక్రటరీ ం . అప్పారావు మద్దతు తెలిపారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ కూమార్ తన అనుచరుడు కూటమి నాయకులు దిను బాబు కలిసి ఎం ఆర్ ఓ పోలీసు లతో దళితులను బెదిరించడం ఎంతవరకు న్యాయంగా ఉందని ఇలాంటి చర్యలకు పాల్పడితే రాష్ట్ర మొత్తం దళితులు కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు స్థానికంగా టెంట్ వేసుకుని అక్కడే ఉంటున్న మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటి ముందే ఆత్మహత్య చేసుకోవడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరించారు మాకు న్యాయం చేయవలసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకుడుకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని 19 రోజులుగా ఒక పూట తిని ఒక పూట తినక ఈ కొండ ప్రాంతంలో చంటి పిల్లల తో ఎక్కడ పోరాటం కొనసాగిస్తున్నాం. ఎన్నో సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నాం మా భూములు లాక్కోవడం అన్యాయమని మాకు తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎం మీడియా కన్వీనర్ శేఖర్ సిపిఎం నాయకులు చందగ ఆ రామకృష్ణ ఎలమంచిలి నియోజకవర్గ దివ్యాంగుల విభాగం దీ అధ్యక్షులు రేపాక రాము అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ తెరపల్లిలో పరాజు గుడబండి అప్పారావు గుడి బండి లోపరాజు ఓ గారూక్ పాటి అబద్ధం పోల్గన్నారు. గూటల, నాగ అప్పారావు.

## బీల కుటుంబాన్ని దేశం నాయకులు పరామర్శ



**మునగపాక, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బీలా స్రవంతి భర్త బీల లక్ష్మణరావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి జయవీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరువురు వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, యూనిట్ ఇంచార్జ్ ఆడారి జగన్నాథరావు, ఆడారి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులు తోట భగీరథ సౌజన్య దంపతులను ఆశీర్వదించిన హోం మంత్రి అనిత



**పాయకరావుపేట, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జనసేన సీనియర్ నాయకుడు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ కుమారుడు తోట భగీరథ వివాహం ఈనెల 19న అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం తోట నగేష్ ఇంటికి విచ్చేసి నూతన వధూవరులు తోట భగీరథ సౌజన్య దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## కొత్తూరులో టీడీపీ కార్యాలయానికి భూమి పూజ నేడు

**– ఏడాదికి ఒక ఎకరానికి రూ.వెయ్యికే భూ కేటాయింపు – 33 ఏళ్ల లీజుకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ధారాదత్తం – సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు – గతంలో వైసీపీ ప్రభుత్వానికి కొత్తూరు నర్సింగరావుపేట – నేడు కూటమి ప్రభుత్వానికి కొత్తూరు – ప్రభుత్వ భూములకు రక్షణ కరువు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ భూములకు రోజురోజుకూ రక్షణ కరువౌతోంది. ఒక పక్కరాబందుల వలే అక్రమణదారులు, మరో పక్క రాజకీయ నాయకులే అనుకుంటే జిల్లా అధికారులు కూడా అధికార పార్టీలకు ప్రభుత్వ భూములు ధారదత్తం చేస్తున్నారు. కొత్తూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 608/10 లోని రెండు ఎకరాల భూమిని ఎకరానికి ఏడాదికి వెయ్యి రూపాయలు చెల్లించే పద్ధతిలో 33 ఏళ్ల అద్దె ప్రాతిపదికన టీడీపీ పార్లమెంట్ కార్యాలయం ఏర్పాటు కోసం కేటాయించేసారు. గత ప్రభుత్వ హాయాంలో రాజుపాలెం రెవెన్యూ పరిధిలో వైసీపీ జిల్లా కార్యాలయానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించగా భవన నిర్మాణాలు సైతం దాదాపు పూర్తి చేశారు. దీనిపై పలువురు గ్రామస్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో కాపు సంక్షేమానికి ఈ భవనాన్ని కేటాయింపు చేయాలని ప్రస్తుత అధికార టీడీపీ పార్టీ నాయకులే పలుమార్లు విన్నవించుకున్నారు. నేడు అదే తెలుగు దేశం పార్టీ నాయకులు పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయానికి స్థలం కావాలంటూ జిల్లా కలెక్టరును లేఖలో కోరగా ఆగమేఘాలపై స్థల కేటాయింపులు జరిగినట్లు రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు. అయితే మరి గత ప్రభుత్వం చేసింది తప్పు, అన్యాయం అయితే మీరు చేసేదేమిటి? వాళ్లు చేస్తే తప్పు అయ్యింది మీరు చేస్తే ఒప్పు అవ్వదుగా! అందునా అనకాపల్లిలో అందరు రాజకీయ నాయకుల చూపు ప్రభుత్వ స్థలాల వైపే ఉండటం గమనార్హం. ప్రభుత్వ భూములు ప్రైవేట్ సంస్థలకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం. నగర, పంచాయతీ పరిధిలోని పోరంబోకు వంటి ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు కేటాయింపులు నిషేధిస్తూ 2012లో జగపాల్ సింగ్ వెర్సెస్ స్టేట్ అఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ తీర్పును అన్ని రాష్ట్రాల్లో అమలుచేయాలని ఆదేశించింది. అయినప్పటికీ భూములు కేటాయించడం సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు చేయడమే. భూమి కేటాయింపులో పారదర్శకత, ప్రజా ప్రయోజనం ఉండాలని కోర్టు సూచించింది. ఫలితంగా ప్రజా ప్రయోజనం కాపాడటంలో ఈ తీర్పు ఒక మైలురాయిగా నిలిచింది.

## రైతు సంక్షేమ సేవలో సహకార సంగం సేవలు

**– ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమ సేవలో సహకార సంగం సేవలు అందిస్తుందని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సహకార సంఘాలలో వ్యవసాయ రుణాలు, ధాన్యం సేకరణ, ఎరువుల పంపిణీ తో పాటు,,రుణాలు తీసుకున్న సభ్యులకు కేవలం ఎనిమిది రూపాయలు ప్రీమియంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్,, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మరియు సహకార సంఘాలు ఉమ్మడిగా సబ్సిడీపై రెండు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా వర్తింప చేస్తుందని సంస్థ సీఈవో మల్ల స్వామి అన్నారు,శనివారం ఎలమంచిలి శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయంలో నాగులపల్లి సహకార సంఘ రైతు అయిన రంగాల గురువు నాయుడు ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టుపై పడిపోయి చనిపోయినందున వారికి రెండు లక్షల రూపాయలు వారి భార్య అయిన రంగాల గంగాభవానికి చెక్కును అందజేశారు. ఈ సమావేశంలో సంఘ చైర్ పర్సన్ ఎల్లపు వెంకట భాస్కరరావు,సంఘ డైరెక్టర్ కొంతం జగదీష్ , అనకాపల్లి ఆవ కాలువ నీటి సంఘం అధ్యక్షులు ఆడారి ఆనంద సన్యాసినాయుడు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికడదాం

**– ఆడ పిల్లలు భవిష్యత్తు ను కాపాడుదాం – డిఎంసి అధికారి మేరీ సువార్త**




**నర్సీపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాల నిర్మూలనను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమము లోభాగంగా నర్సీపట్నంలో డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అనకాపల్లి జిల్లా అధికారి మేరీ సువార్త ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శనివారం చర్చలు హిందూ దేవాలయాలు మసీదులు వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జీవో నెంబర్ 31 ప్రకారం బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేరీ సువార్త హెచ్చరించారు. నర్సీపట్నం ఏబీసీ చర్చిలో సంఘ పెద్దలను కలిసి బాల్యవివాహాల వలన జరిగే నష్టాలను తెలియజేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే అందరూ బాధ్యత వహించవలసి వస్తుందని శిక్షకు బాధ్యులు అవుతారని ఆమె అన్నారు. ఇప్పటివరకు స్కూల్స్ కళాశాలలో . పంచాయతీలలో తీర్మానాలు చేయించామని అనకాపల్లి జిల్లాలో అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఇప్పుడు దేవాలయాల దగ్గర పెద్దలతో సమావేశాలు నిర్వహించి బాల్యవివాహాల వలన జరిగే నష్టాలు తెలియజేస్తున్నామని ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు. బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం 27 నవంబర్ 2025 8 మార్చి 2026 విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే దగ్గర్లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులో గానీ పోలీస్ స్టేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 గాని ఫిర్యాదు చేయాలని మేరీ సువార్త కోరారు.

## ఫిబ్రవరి 23 నుండి 5వ జాతీయ వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్

**– టోర్నమెంట్ జెర్సీ, ఆవిష్కరణ చేసిన ఏపీ పవర్ కమిటీ మెంబెర్, మరియు ఏపీ వీల్ చైర్ అసోసియేషన్ – అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు**



**మధురవాడ, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లి క్రికెట్ గ్రౌండ్‌లో 5వ జాతీయ వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణపై శనివారం ఏసీఏ వీడీసీఏ బి గ్రౌండ్‌లో ఏసీఏ డిఫరెంట్లీ ఏబుల్ కమిటీ చైర్మన్ సురవరపు రామన్ సుబ్బారావు మరియు కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 23 నుండి 26 వరకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ క్రికెట్ అసోసియేషన్ మరియు దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఏసీఏ డిఫరెంట్లీ ఏబుల్ కమిటీ చైర్మన్ సురవరపు రామన్ సుబ్బారావు మరియు కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ పర్యవేక్షిస్తున్నారు. ఏపీ పవర్ కమిటీ సభ్యుడు, ఏపీ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, మరియు స్క్వాడ్రన్ లీడర్ అధ్యక్షుడు అభయ్ ప్రతాప్ సింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ టోర్నమెంట్‌లో నాలుగు రాష్ట్రాల నుండి వీల్‌చైర్ క్రికెట్ ఆటగాళ్ళు పాల్గొంటున్నారు. ఈస్ట్ జోన్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా రాష్ట్రాల నుండి ఆటగాళ్ళు పాల్గొంటున్నారు. ఈ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడలోని తన కార్యాలయంలో మరియు ఏపీ ఎమ్ ఎస్ ఎమ్ ఈ చైర్మన్ తమ్మి రెడ్డి శివ శంకర్ రావు, ఏపీ పవర్ కమిటీ సభ్యుడు మరియు ఏపీ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ మరియు పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జీ విశాఖపట్నంలోని వారి కార్యాలయాలలో ఆవిష్కరించారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు, సీఎం రమేష్, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు కార్యదర్శి సానా సతీష్ బాబు వీల్‌చైర్ క్రికెట్ ఆటగాళ్లకు తమ ఆశీస్సులు అందించారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేకారి జ్ఞానవేణి




**పద్మనాభం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కోరాడ పంచాయతీలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ జీరో వేస్ట్ లిటిల్ గవర్నెన్స్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె జ్ఞానవేణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వచ్ఛ రథాన్ని పరిశీలించడం జరిగినది. అనంతరం స్థానిక ప్రజానీకంతో మాట్లాడుతూ స్వచ్ఛ రథాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని తద్వారా తమ గ్రామాన్ని తామే పరిశుభ్రంగా చేసినవారు అవుతారని, తద్వారా మంచి ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవాటు అవుతుందని అన్నారు. వెలుగు మరియు ఎస్ హెచ్ జి గ్రూపులలో స్వచ్ఛ రథం గురించి ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే రూపేష్, స్థానిక సర్పంచ్ కోరాడ లక్ష్మణరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందున్న విశాఖ పోలీసులు

**– సీపీ చొరవతో యాచకులకు కొత్త జీవితం – "జ్యోతిర్గమయ" ప్రత్యేక డ్రైవ్ లో 17 మంది రక్షణ**



**విశాఖ క్రైం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో భిక్షాటన నిర్మూలనకు దిశగా విశాఖ నగర పోలీసులు మరొక ముందడుగు వేశారు. నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అయిన డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు "జ్యోతిర్గమయ" పేరిట నిత్యం ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది చురుకుదనం కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి భిక్షాటన చేస్తున్న 17 మంది యాచకులను గుర్తించారు. వారిని రక్షించి సురక్షితమైన ఆశ్రయ కేంద్రానికి తరలించారు. పునరావాస దిశగా చర్యలు రక్షించబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, ఆహారం--వసతి వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించారు. తద్వారా వారికి సముచిత పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సిబ్బందికి సీపీ అభినందనలు సామాజిక బాధ్యతతో స్పందించి యాచకుల పునరావాసానికి కృషి చేసిన కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. సమాజంలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడం పోలీసుల బాధ్యతలో భాగమని ఆయన పేర్కొన్నారు. నగరాన్ని యాచక రహితంగా మార్చేందుకు ఇలాంటి ప్రత్యేక దాడులు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్"లో పోలీసుల శ్రమదానం

**– పోలీస్ స్టేషన్లు, పరిసరాల్లో విస్తృత శుభ్రత కార్యక్రమాలు**





**విశాఖ క్రైం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సందేశంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా విశాఖ నగర పోలీస్ శాఖ విస్తృత శుభ్రత కార్యక్రమాలు చేపట్టింది. డా. శంఖబ్రత బాగ్చి, పోలీస్ కమిషనర్ ఆదేశాలతో నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, కార్యాలయాలు మరియు పరిసర ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది కలిసి శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ల ప్రాంగణాలు, రికార్డు గదులు, వాహన పార్కింగ్ ప్రదేశాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాలు శుభ్రపరిచారు. చెత్తను తొలగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, మొక్కల సంరక్షణ వంటి చర్యలు చేపట్టారు.పరిశుభ్రమైన వాతావరణం ప్రజారోగ్యానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ ముందుండి పాల్గొనడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" ద్వారా పరిశుభ్రతపై సమాజంలో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# విద్యార్థుల రక్షణకు ముందడుగు

**– పోక్సో చట్టంపై అవగాహన సదస్సు : సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ – భద్రత -- బాధ్యత -- భవిష్యత్‌పై స్పష్టమైన సందేశం**




**పెద గంట్యాడ, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ ఆదేశాల మేరకు, కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఈస్ట్ పాయింట్ కాలనీలోని కేడీపీఎం ఉన్నత పాఠశాలలో జరిగింది. వీసీఎస్‌సీ మహిళా మరియు శిశు విభాగం సంయుక్త కార్యదర్శి లక్ష్మి ముక్కవిల్లి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సదస్సులో అసోసియేట్ డైరెక్టర్ శ్రీమతి సీమా సిక్రి ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆమె 9వ మరియు 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోక్సో చట్టంలోని వివిధ నేరాల స్వరూపం, వాటికి విధించే శిక్షలు, విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలు మరియు వేధింపులకు గురైన సందర్భంలో ఫిర్యాదు చేసే విధానాలను సులభంగా వివరించారు. విద్యార్థులు భయపడకుండా తమ సమస్యలను నమ్మకమైన పెద్దలకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. అపరిచితులతో జాగ్రత్తగా వ్యవహరించడం, వ్యక్తిగత సమాచారం రహస్యంగా ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అనంతరం లక్ష్మి ముక్కవిల్లి మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, సమర్థమైన సంభాషణ నైపుణ్యాలను అలవరచుకోవడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకోవచ్చని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతీ బాయి, ఉపాధ్యాయురాలు లక్ష్మి, అలాగే వీసీఎస్‌సీ వాలంటీర్లు శ్రీ వినోద్ కుమార్, సత్య కుమారిలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల రక్షణే ప్రధాన లక్ష్యంగా నగర పోలీసు మరియు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో చైతన్యాన్ని పెంపొందిస్తూ, భద్రమైన విద్యా వాతావరణానికి దోహదపడుతున్నాయి.

## కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టిన

### : సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్



**నర్సీపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. రమేష్ పోలీసు సిబ్బంది కలిసి నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల బాలయోగి గురుకుల పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న కారణంగా సమస్యను దృష్టిలో పెట్టుకొని కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె గఫూర్ తెలిపారు. కూరగాయల దుకాణాలు, తోపుడు బల్లులు మరియు సరుకు తీసుకువచ్చే వాహనాలు రోడ్డుపై అడ్డంగా నిలిపివేయకుండా, వాహన రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా సక్రమంగా సర్దుబాటు చేయించాము. రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు మరియు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలిపారు. కూరగాయల వ్యాపారులు మరియు సరుకు రవాణా వాహనదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరిస్తే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కఠినంగా హెచ్చరించడమైనది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించిన

### – రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ శ్రీమతి బీలా ప్రవంతి భర్త బీల లక్ష్మణరావు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి జయవీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరువురు వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, ఆదారి లక్ష్మణరావు, ఆదారి జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు

## పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

### – మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్



**నర్సీపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఈ రోజుల నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. రమేష్ పోలీసు సిబ్బంది కలిసి నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీ సమీపంలోని చింతపల్లి రోడ్డులో గంజాయి అక్రమ రవాణాపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ఉదయం 09.00 గంటల నుండి 11.00 గంటల వరకు సుమారు రెండు గంటలపాటు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వాహనాలను తనిఖీ చేసి పంపించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపవద్దని ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా గంజాయిని అక్రమంగా రవాణా చేసినా లేదా అలాంటి కార్యకలాపాలకు సహకరించినా, వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ హెచ్చరించారు.

## లడక్‌లో శిక్షణకు మేడివాడ దివ్యాంగ విద్యార్థి ఎంపిక



**రావికమతం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థి కొట్యాడ రాము ఎంపికయ్యారని హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహాలక్ష్మి తెలిపారు. ఎవరెస్ట్ శిఖరం అధిరోహణ కు అవసరమైన శిక్షణ ఈనెల 23 నుంచి మార్చి 6 వరకు లడక్ లో శిక్షణ ఇస్తారని చెప్పారు. ఇప్పటికే జోనల్ స్థాయిలో జరిగిన ఎవరెస్ట్ శిఖరం అధిరోహణకు అనకాపల్లిలో నిర్వహించిన పోటీలలో రాము ఎంపిక అయి గండికోటలో 12 రోజులు శిక్షణ పొందరని వివరించారు తాజా శిక్షణలో ఎవరెస్టు శిఖరం వాతావరణ పరిస్థితులు పై అవగాహన, ఆరోగ్యపరమైన అంశాలు పై అవగాహన కల్పిస్తారని ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు తెలిపారు.

## శంకరంలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల



**అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలోని శంకరం గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను పరిశీలించి తీసుకున్న అనుమతులకు మించి నిర్మిస్తున్నట్లుగా గుర్తించి శనివారం పంచాయతీరాజ్ శాఖ అధికారులు అడ్డుకున్నారు. మండల డిప్యూటీ ఎంపీడీఓ రాము, గ్రామ కార్యదర్శి సంతోషి, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా నిర్మాణాలను పరిశీలించి వాణిజ్య నిర్మాణాలకు అవసరమైన అనుమతులు తీసుకోవాలని, అనంతరం తీసుకున్న అనుమతుల ప్రతులను పంచాయతీ అధికారులకు అందజేసి తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు నిర్మాణాలు చేపట్టరాదన్నారు.

## ఉమ్మలాడలో ఎంపిటీసీ నిధులతో పైపు లైన్ పనులు



**మునగపాక, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామం లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఎంపీటీసీ నిధులతో 2,50,000 రూపాయలతోపైప్ లైన్లు వర్క్ ను శనివారం ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపిటిసి మొల్లేటి కృష్ణవేణి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పార్టీలకు, మతాలకు, కులాలకు, అతీతంగా, సహకరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లేటి కృష్ణ వేణి నారాయణరావు,గ్రామ ఇన్ చార్జి సర్పంచ్ మందా రాము,వార్డు సభ్యులు కాండ్రేగుల రాంబాబు,కాండ్రేగుల రామ అప్పారావు, కాండ్రేగుల మహాలక్ష్మి నాయుడు, జనసేన, టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి ఆనంద్, మొల్లేటి నారాయణరావు, జనసేన గ్రామ ఉపాధ్యక్షులు పల్లె నర్సింగరావు కూటమి నాయకులు మొల్లేటి గణేష్, రాపేటి వెంకట్రావు, పవన్ ,రాము, సతీష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేసిన

### : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**విమాడుగుల, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** మాడుగుల లో మోదకొండమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణమండపం రెండు ఏసీ గదులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనాథ్ శ్రీనివాసరావు దంగేటి సూర్యారావు భీమర శెట్టి నాయుడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 30 లక్షలు విరాళం ఇచ్చిన దాతలతో నిర్మించబడిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ టిడిపి నాయకులు కాశి బాబు టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ టిడిపి బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12న ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

**- 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం - డీఈఓ అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** జిల్లాలోని 5 ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో విద్యార్థుల ప్రవేశం కొరకు ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయో ఆ మండలంలో గల ఆదర్శ పాఠశాల యందు ఆదివారం పరీక్ష సమయం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడునన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవని, ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు / ఆంగ్ల మాధ్యమంలో ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించబడునన్నారు. ఈ ఆదర్శ పాఠశాలలలో బోధన ఆంగ్లంలో ఉండునని, ఆదర్శ పాఠశాలలలో విద్యను అభ్యసించుటకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదు. ప్రవేశానికి అర్హతలు వయస్సు ఓ.సి., బి.సి కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2014 నుంచి 31.08.2016 మధ్య జన్మించి ఉండాలి. ఎస్.సి., ఎస్.టి కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2012 నుంచి 31.08.2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. సంబంధిత జిల్లాలలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో నిరవధికముగా 2024-25, 2025-26 విద్యా సంవత్సరములలో చదివి ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరములో 5వ తరగతి చదువుచూ ప్రమోషన్ అర్హత కలిగి ఉండాలి. దరఖాస్తు చేయుటకు ముందుగా వివరములతో కూడిన సమాచారపత్రం కొరకు వెబ్సైట్లను సందర్శించగలరన్నారు. దరఖాస్తు చేయు విధానం అభ్యర్థులు పైన తెలియజేసిన సమాచార పత్రం ప్రకారం ఉన్నావో లేదో పరిశీలించిన తర్వాత మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించవలెనన్నారు. ఆన్ లైన్ ద్వారా రుసుము చెల్లింపు తర్వాత మాత్రమే వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించ బడును, ఆ జనరల్ ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవలెనన్నారు. ప్రవేశ రుసుము ఓసీ, బీసీలకు రూ.200/- (రెండు వందల రూపాయలు మాత్రమే), ఎస్సీ, ఎస్టీలకు రూ. 125/- (నూరు ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించ వలెనన్నారు. 6వ తరగతి ప్రవేశమునకు పై ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీసం 30 మార్కులు పాస్ మార్కులు పొంది యుండవలెనన్నారు. ప్రవేశాలు ప్రతిభ ఆధారముగా (ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులు ఆధారముగా) ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇవ్వబడునన్నారు. ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ టైపులో ఉండునని, ఇతర వివరముల కొరకు సంబందిత ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుల వార్ని లేదా మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం లేదా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలలో సంప్రదించగలరని ఆయన వివరించారు.

## వెంకన్న కళ్యాణానికి హోంమంత్రికి ఆహ్వానం



**నక్కపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఈనెల 27న జరగనున్న ఉపమాక వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవానికి రావాలంటూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు శనివారం సాయంత్రం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉపమాక ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తొలి ఆహ్వాన పత్రికను మంత్రి అనితకు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జికి అందజేశారు. జిల్లాలో ఉన్న ప్రముఖులు, అధికారులకు ఆహ్వానాలు అందజేయాలని హోంమంత్రి అనిత సొసైటీ ఛైర్మన్ బుజ్జికి సూచించారు.ఈ కార్యక్రమశీ లో కొప్పిశెట్టి కొండబాబు,ప్రగడ వీరబాబు,వెలగా శ్రీను,ఆలయ అర్చకులు ప్రసా దాచార్యులు,.శ్రీను, వాసు తదితరులు పోల్గొన్నారు.

# సి.ఆర్.సి విశాఖ జిల్లా అధ్యక్షులుగా శరత్ చంద్ర



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ (సి.ఆర్.సి) విశాఖ జిల్లా అధ్యక్షులుగా శరత్ చంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఇప్పటికే శరత్ చంద్ర ఆ సంస్థకు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలతో పాటు విశాఖ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలను కూడా ఆయన నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ వివిధ రకాలుగా మోసపోతున్న వినియోగదారులకు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ అండగా ఉంటుందని చెప్పారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే ఆధ్వర్యంలో తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించి అటు సంస్థకు ఇటు వినియోగదారులకు మరింత దగ్గరగా ఉంటామని తెలిపారు. కచ్చితంగా వినియోగదారుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు డాక్టర్ వికాస్ పాండేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల కోసం తాము జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి జిల్లాలో వినియోగదారుల తరఫునుంచి కోర్టులో కేసులు ఫైల్ చేస్తున్నట్లు చెప్పారు. వ్యాపారులు మోసపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలను దోచుకోవడం ఆపాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు తమ కొనుగోలు చేసిన వస్తువుపై తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని చెప్పారు. వినియోగదారులకు తాము అండగా ఉంటామని తెలిపారు. అలాగే విశాఖ జిల్లా సి.ఆర్.సి నూతన అధ్యక్షులుగా నియమితులైన శరత్ చంద్రకు అభినందనలు తెలిపారు.

# హోటల్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు

**- ప్రముఖ హోటళ్ల పేర్లతో నకిలీ అంతర్జాల వేదికలు సృష్టించిన ముఠా - డిజిటల్ నైపుణ్యాన్ని దుర్వినియోగం చేసి లక్షల రూపాయలు దోచుకున్న దుండగులు - ఢిల్లీలో ప్రత్యేక బృందం చర్యలు -- ప్రధాన నిందితుడి అరెస్ట్ - నిందితుడి వద్ద నుండి కీలక సాంకేతిక ఆధారాల స్వాధీనం - హోటల్ బుకింగ్ ముందు అధికారిక వెబ్‌సైట్ ధృవీకరణ తప్పనిసరి - సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ - సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరిక**

**విశాఖ క్రైం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా పేరుగాంచిన హోటళ్ల పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న సైబర్ ముఠాకు సహకరిస్తున్న వ్యక్తిపై నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుదారుడి వివరాల ప్రకారం, దుండగులు ప్రముఖ హోటళ్ల పేర్లతో పోలిన అంతర్జాల చిరునామాలను రూపొందించి, గది బుకింగ్ పేరుతో క్యూఆర్ సంకేతాలు మరియు వ్యక్తిగత చెల్లింపు ఖాతాల ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు.

**- సాంకేతిక ఆధారాలతో గుర్తింపు**

దర్యాప్తులో భాగంగా డొమైన్ నమోదు సంస్థలు, శోధన యంత్ర సంస్థల ద్వారా సేకరించిన సాంకేతిక వివరాల ఆధారంగా ప్రధాన నిందితుడిని గుర్తించారు. నగర పోలీసు కమిషనర్ ఆదేశాలతో ప్రత్యేక బృందం ఢిల్లీకి వెళ్లి, స్థానిక పోలీసుల సహకారంతో ఈస్ట్ ఢిల్లీ లక్ష్మీనగర్‌కు చెందిన యతేంద్ర జాటవ్ (22)ను ఫిబ్రవరి 16న అరెస్ట్ చేసింది. నిందితుడిని స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచి ట్రాన్సిట్ అనుమతి తీసుకుని విశాఖపట్నానికి తరలించారు. అనంతరం గౌరవ న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా, 14 రోజుల న్యాయ పరిరక్షణ రిమాండ్ విధించారు.



**- డిజిటల్ పరికరాల స్వాధీనం**

నిందితుడి వద్ద నుండి విలువైన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిలో నకిలీ వెబ్‌సైట్ల సృష్టి, ప్రచారం, చెల్లింపుల మార్గాలపై కీలక ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు.

**- ప్రజలకు హెచ్చరిక**

హోటల్ బుకింగ్ లేదా ఇతర అంతర్జాల లావాదేవీలు చేసేముందు అధికారిక వెబ్‌సైట్‌ను తప్పనిసరిగా ధృవీకరించాలి. అనుమానాస్పద క్యూఆర్ సంకేతాలు లేదా వ్యక్తిగత చెల్లింపు ఖాతాలకు డబ్బులు పంపవద్దు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 సహాయ సంఖ్యకు కాల్ చేయాలి లేదా జాతీయ సైబర్ నేర నివేదిక వేదికలో ఫిర్యాదు నమోదు చేయాలని సీపీ శంఖ బ్రత బాగ్చి సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గంలో అనితమ్మ క్రికెట్ టోర్నమెంట్

**- పోస్టర్ ను ఆవిష్కరించిన నాయకులు**



**నక్కపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదినాన్ని పురస్కరించుకుని "అనితమ్మ క్రికెట్ టోర్నమెంట్" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మార్చి మొదటి వారంలో మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.1,00,000/- నగదు, రెండో బహుమతిగా రూ.50,000/- నగదు ప్రదానం చేయబడుతుంది. అదనంగా, టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయి. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి టీ-షర్టు కూడా ఇవ్వబడతాయి. గ్రామాల ప్రాతిపదికన క్రికెట్ జట్లు ఏర్పడి ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని నాయకులు పిలుపునిచ్చారు. నక్కపల్లి హెటరో క్రీడా మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా నక్కపల్లి మంత్రిగారి క్యాంపు కార్యాలయం వద్ద టోర్నమెంట్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలన్నింటి నుంచి జట్లు నమోదు చేసుకుని విజయవంతం చేయాలని కోరారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

– అనకాపల్లి జిల్లా పోలీసుల 'శ్రమదానం'



**అనకాపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి నెల థీమ్ "ప్లాస్టిక్ కాలుష్య నివారణ, అవగాహన" పై అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం శ్రమదానం నిర్వహించారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ గదులు, రికార్డు రూమ్‌లు, పార్కింగ్ ప్రదేశాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, పర్యావరణ హితంగా నిర్మూలించారు. చెత్తను వేరు చేసేందుకు ప్రత్యేక డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కార్యాలయం ప్లాస్టిక్ రహితంగా ఉండేలా 'జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్' చర్యలు చేపట్టారు. కార్యాలయ పనితీరు మెరుగుపడాలన్నా, సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలన్నా పరిశుభ్రత ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు నొక్కి చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంతో పాటు, పర్యావరణ సమతుల్యత కోసం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ?ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ.. "ప్లాస్టిక్ అనేది భూమికి, మానవ ఆరోగ్యానికి పెను ముప్పు. ఈ నెల థీమ్ ప్రకారం, ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయం ప్లాస్టిక్ రహితంగా మారాలి. ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా పోలీస్ శాఖ ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుడిని రాజకీయాల్లో వాడుకోవడం దుర్మార్గం



**నక్కపల్లి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** దేవుడిని రాజకీయాల్లో వాడుకోవడం దుర్మార్గ చర్య అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఫిబ్రవరి 27న జరగనున్న స్వామివారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నందున, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వార్షిక కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, శ్రీవారి పుష్కరిణిని కూడా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ఉపమాక లో మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం, ప్రసాదం భక్తుల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేవుడిని రాజకీయాల్లో వాడుకోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. స్వతంత్ర భారతదేశంలో ఏ అసెంబ్లీలోనూ దేవుడి చిత్రపటాలతో ప్రవేశించలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలుకు చెందిన తిరుపతి లడ్డూ విషయంలో కల్తీ జరిగిందని నివేదికల్లో స్పష్టమైందని మంత్రి పేర్కొన్నారు. లడ్డూలో నెయ్యి లేకపోవడం కూడా బయటపడిందని తెలిపారు. ఈ అంశంపై 240 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలతో అసెంబ్లీలోకి రావడం మహా అపచారమని విమర్శించారు. దీనిపై వీడియోలు విడుదల చేసి నిరూపించామని, అయినా ఎవరూ రాజీనామా చేయలేదని వ్యాఖ్యానించారు. అన్ని కులాలు, మతాల వారు ఈ ఘటనను ఖండిస్తున్నారని, ప్రజలందరూ తీవ్రంగా స్పందించాలని పిలుపునిచ్చారు. తిరుపతి లడ్డూ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమమ్ లో తెలుగు దేశం పార్టీ నాయకులు కొప్పి శెట్టి బుజ్జి, కొప్పి శెట్టివెంకటేష్, గెడ్డం బుజ్జి,కురందాసు నూకరాజు,గింజాల లక్ష్మణరావు,పోలినాటి నానాజీ,పద్దు,ప్రగడ వీరబాబు, టి.శ్రీను త దితరులు పోల్గొన్నారు

# విశాఖ నగర పరిశుభ్రతకు సహకరిద్దాం

– స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రాలను జయప్రదం చేద్దాం

– స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానమే ధ్యేయంగా విశాఖను నిలుపుదాం – జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య




**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరానికి ప్రథమ స్థానమే ధ్యేయంగా విశాఖ నగర పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రాము, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కే. శివప్రసాద్ లతో కలిసి లాసెన్స్ బే కాలనీ బీచ్ పార్కులో స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ "జీరో లిట్టర్ గవర్నెన్స్ " నేపథ్యంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఫిబ్రవరి నెలకు సూచించిందన్నారు. ఇకపై ప్రజలందరూ నాలుగు డస్ట్ బిన్లలో వ్యర్థాలను వేరు చేయాలని, తడి వ్యర్థాలకు గ్రీన్ డస్ట్ బిన్ ,పొడి వ్యర్థాలకు బ్లూ డస్ట్ బిన్ ,సానిటరీ వ్యర్థాలకు రెడ్ డస్ట్ బిన్, ప్రమాదకరమైన వ్యర్థాలకు బ్లాక్ డస్ట్ బిన్లు గా సూచించిందన్నారు . ఆ విధంగా ప్రజలందరూ వ్యర్థాలను నాలుగు డస్ట్ బిన్లలో వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు నిత్యం అందించాలని, అలాగే ఇల్లు ,పరిసరాలు పరిశుభ్రతతో తీర్చిదిద్దుకోవాలని , లిట్టర్ ఫ్రీ సిటీ, ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేస్తూ, వ్యర్థాలను రోడ్లపై, కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా నిత్యం జీవీఎంసీ వాహనానికి అందించాలని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 –26 లో విశాఖ నగరాన్ని దేశంలోనే ప్రథమ స్థానములో నిలిపేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రాము మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ విశాఖ నగర పరిశుభ్రతకు, అభివృద్ధికి సహకరించాలన్నారు. వ్యర్థాలను నాలుగు డస్ట్ బిన్లలో వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, ప్రతి ఇంటిలో పరిశుభ్రతను పాటిస్తే పొరుగువారు కూడా అవగాహనతో అవలంబిస్తారన్నారు. విశాఖను స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. అనంతరం నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ రమణకుమార్ మాట్లాడుతూ ప్రజలు వ్యర్థాలను బహిరంగంగా పడవేయకుండా నాలుగు డస్ట్ బిన్ లో వేరు చేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, ఆ దిశగా విశాఖ నగరంలో గల పొదుపు సంఘాలు, ఆర్పీలు వారి వారి సమావేశాలలో ప్రజలకు అవగాహన పరుస్తూ నగర పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆదేశాల మేరకు "జీరో లిట్టర్ గవర్నెన్స్" నేపథ్యంగా జీవీఎంసీ విశాఖ నగరంలో నాలుగు చక్రాల గల వాహనాలు తప్పనిసరిగా వాహనాలలో డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆ దిశగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నో బిన్ –నో ఫ్యూయల్ అనే ప్రచార కార్యక్రమాన్ని నేడు ప్రారంభించామన్నారు. ఆ దిశగా అన్ని పెట్రోల్ బంకులలో డస్ట్ బిన్ లేని వాహనాలకు ఇంధనాలను సరఫరా చేయరాదని సూచించడం జరిగింది అన్నారు. అనంతరం అందరూ కలిసి నో బిన్ – నో ఫ్యూయల్ పోస్టర్ ను విడుదల చేసి , దోమల నియంత్రణ పై, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ బే కాలనీ బీచ్ పార్క్ ప్రెసిడెంట్ దశరథ రామయ్య , డిపిఓ నాగార్జున,సహాయక వైద్యాధికారి బి .ప్రసాద్ రావు, డిడిహెచ్ ఇంచార్జ్ వాసుకి, సానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వితరణ







**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం న్యూట్రిషన్ మెటీరియల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ 30 మంది పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.భాస్కర్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి సిఆర్పిఎఫ్ కన్వీనర్ అబ్దుల్ మున్నీర్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఐ హోవ్ ఫౌండేషన్ నుండి వాలంటీర్స్ విచ్చేశారు .ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పిల్లల్ని ఉద్దేశించి న్యూట్రిషన్ గురించి వివరాలు చెప్తూ లీగల్ గా ఎలాంటి సహాయ సహకారాలు అందుతాయి అని, ఉచితంగా లీగల్ సహకారం ఎలా పొందాలో డిఎల్ఎస్ ఏకి వస్తే అక్కడ నిపుణులైన న్యాయవాదులు అలాగే పారాలీగల్ వాలంటరీ స్ అందుబాటులో ఉంటారని తెలిపారు .ఆరోగ్యమైన ఆహారం తీసుకుంటూ చదువు మీద కూడా శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సి ఆర్పి ఎఫ్ కన్వీనర్ అబ్దుల్ మున్నీర్ అస్క్ ఫౌండేషన్ కార్యదర్శి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ను అందిస్తున్న ఆయుర్ జీవ ఫౌండేషన్ ఫౌండేర్ ఎస్ .సుబ్బలక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పిల్లలకి, తల్లిదండ్రులకు ఆహార పదార్థాలు అన్నింటినీ కూడా పిల్లలకు వాటన్నింటినీ వినియిగించాలని చైల్డ్ మ్యారేజ్ గురించి కూడా కొన్ని విషయాలను తెలియజేశారు. అదేవిధంగా పిల్లల్ని కూలి పనికి పంపించకుండా చదువు మీద శ్రద్ధ చూపించేలాగా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేశారు. ఐ హోవ్ నుంచి వచ్చిన వాలంటీర్స్ ఆరోగ్యమే మహా భాగ్యమని , ఏది చేయాలన్నా ఏ సమయంలో చేస్తే ఆ సమయంలోనే చేయాలని .ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు . ఆయుర్ జీవ ఫౌండేషన్ ఎఫ్ఓయూఎన్‌డిఈఆర్ ఎస్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ,ఈ రోజు అందించిన న్యూట్రిషన్ , బుక్స్ దాతల సహాయంతో అందించామని , ఇంకా ఈ సంస్థ చేసే అనేక కార్యక్రమాలు గురించి చెప్పారు. అంతకు ముందు కొంతమంది కి స్కిల్ నేర్పించారు. వారిలో కొందరు జీవనోపాది పొందినవారు ఈ కార్యక్రమమలో తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో పి.భాస్కర్, అబ్దుల్ మున్నీర్, గురు, ఎస్. సుబ్బలక్ష్మీ, పవిత్ర తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయముగా నిర్వహించారు.

## వివాదాల పరిష్కారానికి పీస్ కమిటీ ఏర్పాటు

**- రెండు వర్గాల వివరణలు, అభ్యంతరాలు తెలుసుకున్న కమిటి - సాక్ష్యాధారాలు సమర్పించడానికి సోమవారం వరకు గడువు - మార్చి 2వ తేదీన మరోపర్యాయం సమావేశం - అప్పటి వరకు ఎటువంటి ధర్నాలు, నిరసనలు చేయరాదు**




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల మధ్య జరుగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఒక పీస్ కమిటిని ఏర్పాటు చేశారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డిఓ సుధా సాగర్, తూర్పు ఏసీపీ లక్ష్మణ మూర్తిలు విద్యార్థి సంఘాలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రెండు విద్యార్థి సంఘాల నుంచి వారి వాదనలు, అభ్యంతరాలను విన్నారు. వివాదానికి సంబంధించిన వీడియోలు, సాక్ష్యాధారాలను సోమవారం మధ్యాహ్నంలోగా రిజిస్ట్రార్కు అందిందాలని రెండు వర్గాలను సూచించారు. ఎస్ ఎఫ్.ఐ-ఏ.ఐ.ఎస్. ఎఫ్,ఏబివిపి లకు సంబందించిన నాయకుల నుంచి వారి వినతులు, అభ్యంతరాలను పీస్ కమిటి సభ్యులు సావధానంగా విన్నారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సుదీర్ఘ సమావేశంలో ఇరు వర్గాలకు సంబంధించిన వాదనలు విన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలు, అభ్యంతరాలు తెలియజేశారు. అదే విధంగా మార్చి 2వ తేదీన పీస్ కమిటీ మరోపర్యాయం సమావేశం అయి తుది నిర్ణయం వెలువరిస్తుందని చెప్పారు. ఆ నిర్ణయానికి రెండు విద్యార్థి సంఘాలు కట్టుబడి ఉండాలని చెప్పారు. పీస్ కమిటీ తమ నిర్ణయం వెలువరించే వరకు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రెండు వర్గాలు ఎటువంటి కార్యక్రమాలు, ధర్నాలు, నిరసనలు తెలపకూడదని స్పష్టం చేశారు. దీనికి అందరూ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఆర్డిఓ సుధా సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు వివాదాలలో భాగం కావద్దని, ఇవి వారి భవిష్యత్తుకు అవరోధాలుగా మారుతాయనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. విద్య సంబంధ వాతావరణాన్ని ఎవరూ భంగం చేయవద్దని, కెరియర్పై దృష్టి సారించాలని సూచించారు. కమిటి నిస్పక్షపాతంగా తన నిర్ణయాన్ని వెలువరిస్తుందని, దానిని అందరూ పాటించాలని తెలిపారు. సమావేశం అనంతరం వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి వివాదాలకు దిగకుండా, సామరస్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్రస్తుతం ఎటువంటి ధర్నాలు చేయవద్దని సూచించామన్నారు. శాంతి కొనసాగాలంటే విద్యార్థులు బయట మాట్లాడకుండా ఉండటం, సంయమనం పాటించడం మంచిదన్నారు. క్యాంపస్ సామరస్యం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. వర్సటీలో నాన్ బోర్డర్స్కు స్థానం ఇవ్వకూడదని విద్యార్థులకు సూచించామన్నారు. దీనిపై ఇప్పటికీ రెండు నోటీసులు సైతం జారీ చేసామని, అదే విధంగా నాన్ బోర్డర్స్ను పంపి ప్రక్రియను సైతం ప్రారంభించామన్నారు. నాన్ బోర్డర్స్ కి స్థానం కల్పించే విద్యార్థులపైన కూడా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. పీస్ కమిటి సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాలాది రవి, ఎం.వి.ఆర్ రాజు, కె.సీతా మాణిక్యం, డి.నగరాజ కుమారి, ఆర్. పద్మశ్రీ, జి. గిరిజా శంకర్, ఎం.శశి, డీన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అనుమానాస్పద మృతి

**- గతంలో ఇదే వ్యక్తిపై రెండు ఫోక్సో కేసులు!!**

**- భీమిలి లాడ్జ్, రిసార్ట్ లపై పోలీసుల పర్యవేక్షణ కరువాయే!!**



**భీమిలి, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో నోవోటెల్ వెనకవైపు ఉన్న అనిల్ రాజా బీచ్ హోమ్స్ లో రూమ్ నెంబర్ 102 లో ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగులోనికి వచ్చింది. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం లో వన్ టౌన్ ప్రాంతానికి చెందిన ఆర్ శ్యామ్ కుమార్ (26) 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, ఉన్నత చదువుల నిమిత్తం తన పిన్ని అయినటువంటి హెచ్ లక్ష్మి ఇంటి దగ్గర ఉంటూ విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలో ఉన్నటువంటి సాయి గణపతి ఇంజనీరింగ్ కాలేజీలో పాలిటెక్నిక్ మరియు ఇంజనీరింగ్ చదువులు పూర్తి చేసి ఉన్నాడు. శ్యామ్ కుమార్ కు తన పిన్ని ఇంటి వద్ద ఉంటున్న సమయంలో పావని అనే అమ్మాయి తో పరిచయం ఏర్పడింది. అనంతరం తన చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం నిమిత్తం హైదరాబాద్ వెళ్లి, సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తూ ఉండేవాడు. అదే సమయంలో ముందుగా పరిచయమైన పావని కూడా హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ, శ్యామ్ కుమార్ తో సంబంధం కొనసాగించేదని తెలిపారు. ఒకరోజు గదిలో ఎవరూ లేని సమయంలో శ్యామ్ కుమార్ పావని మధ్య గొడవలు జరగడంతో, పావని ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. పావనిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేర్పించి, ఆమె చనిపోతే తనపై నేరం మోపబడుతుంది అనే భయంతో హైదరాబాదు నుండి శ్యామ్ కుమార్ విశాఖపట్నం రావడం జరిగింది. అనంతరం పావని మరణించగా ఆమె తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో శ్యామ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పావని మృతి చెందడంతో తనకు ఎక్కడ శిక్ష పడుతుంది అనే భయంతో భీమిలి లోని నోవోటెల్ హోటల్ వెనకవైపు ఉన్న అనిల్ రాజా బీచ్ హోమ్స్ లో ఫిబ్రవరి 18 వ తారీఖున రూమ్ తీసుకున్నట్లు తెలియజేశారు. ఫిబ్రవరి 19వ తేదీన రాత్రి సుమారు 11 గంటల సమయంలో లాడ్జి సిబ్బందికి శ్యామ్ కుమార్ చివరిసారిగా కనిపించినట్లు లాడ్జి సిబ్బంది తెలిపారని, ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల సమయం వరకు శ్యాం కుమార్ బయటికి రాకపోవడంతో, లాడ్జి సిబ్బంది స్పేర్ కీ తో గది తలుపు తెరిచి చూడగా శ్యామ్ కుమార్ నేలపై మృతదేహంగ పడి ఉండటం గమనించి, వెంటనే భీమిలి పోలీసులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం భీమిలి పోలీసులు లాడ్జ్ కి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమలరావు తెలిపారు. 2022 వ సంవత్సరంలో ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలోనే శ్యామ్ కుమార్ పై అనకాపల్లి పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు కాగా, ఆనందపురం పోలీస్ స్టేషన్ లో మరొక కేసు నమోదు అయినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి హోటల్స్, లాడ్జ్, రిసార్ట్ లపై పోలీసులు నిఘా కరువైందని స్థానికులు వాపోతున్నారు. ఎంతో ప్రతిష్టత ఉన్నటువంటి భీమిలి ప్రాంతంలో భవిష్యత్తులో ఇటువంటి దారుణాలు జరగకుండా, మరీ ముఖ్యంగా భీమిలి ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు నిఘా పెంచాలని స్థానికంగా ఉన్న ప్రజలు భీమిలి పోలీసులను కోరుకుంటున్నారు.

## నాడు ఐటీ విప్లవానికి శ్రీకారం నేడు ఏఐ క్వాంటం యుగానికి దిక్సూచి

**- విశాఖ గ్లోబల్ ఏఐ హబ్‌గా మారుతుందన్న సుందర్ పిచాయ్ ప్రశంసలు - సీఎం దూరదృష్టికి ప్రపంచ కితాబు - ఏఐ-క్వాంటం రంగంలో 7 కీలక ఒప్పందాలు - భవిష్యత్ తరాలకు బంగారు బాట - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** కాలాన్ని ముందే చదివి, భవిష్యత్తును వర్తమానంగా మలిచే నాయకత్వం అరుదుగా లభిస్తుందని, అలాంటి దార్శనిక నాయకుడే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. నాడు దేశానికి ఐటీ దిశను చూపిన నాయకుడు, నేడు ప్రపంచాన్ని క్వాంటం--ఏఐ యుగం వైపు నడిపించే దిశానిర్దేశకుడిగా నిలిచారని కొనియాడారు.

### - ఐటీ నుంచి క్వాంటం దాకా -- అదే దూరదృష్టి

వ్యవసాయ విప్లవం నుంచి పారిశ్రామిక విప్లవం, అక్కడి నుంచి ఐటీ యుగం వరకు ప్రతి కీలక దశలో మార్పును ముందే పసిగట్టినవారే చరిత్ర సృష్టించారని పల్లా గుర్తుచేశారు. 1998లో హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టినప్పుడు వ్యక్తమైన సందేహాలను పటాపంచలు చేస్తూ ఒక తరాన్ని ఐటీ ప్రపంచంలోకి నడిపించిన నాయకత్వం చంద్రబాబుదేనన్నారు. అదే దూరదృష్టి నేడు అమరావతి క్వాంటం వ్యాలీ రూపంలో మరోసారి ఆవిష్కృతమైందన్నారు.

### - అమరావతి క్వాంటం వ్యాలీ -- శతాబ్దపు వ్యూహాత్మక ముందడుగు

అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దాలన్న నిర్ణయం సాధారణ పరిపాలనా చర్య కాదని, అది రాబోయే శతాబ్దపు సాంకేతిక యుగానికి పునాది వేసే చరిత్రాత్మక వ్యూహమని పల్లా అభివర్ణించారు. అమెరికా--చైనా మధ్య జరుగుతున్న క్వాంటం పోటీలో భారత్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్న సంకల్పంతో చంద్రబాబు తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయం ఇదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్‌కు అనుసంధానంగా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిబద్ధత, మంత్రి నారా లోకేష్ ఆధునిక వ్యూహాలతో కలిసి రాష్ట్రాన్ని భవిష్యత్ టెక్నాలజీ కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో గ్లోబల్ దిగ్గజాలతో చర్చలు జరిపి, అంతర్జాతీయ పెట్టుబడులను రాష్ట్రానికి తేవడంలో ఆయన రాజకీయ చాతుర్యం, విశ్వసనీయత కీలక పాత్ర పోషించిందన్నారు. ఫిబ్రవరి 7న ఉద్ధండరాయునిపాలెంలో అమరావతి క్వాంటం వ్యాలీ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం కేవలం కార్యక్రమం కాదని, అది భవిష్యత్ తరాలకు ఇచ్చిన హామీ అని పల్లా అన్నారు. భారతదేశంలో తొలి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌కు వేదికగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్ చంద్రబాబు దార్శనికతకు ప్రతీక అని కొనియాడారు. ఆగస్టు నాటికి నిర్మాణం పూర్తి చేసి, డిసెంబర్‌లో కార్యరూపంలోకి తీసుకురావాలన్న లక్ష్యం ఆయన పనితీరు వేగానికి నిదర్శనమన్నారు. ప్రపంచ వేదికపై సీఎం దూరదృష్టి ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026లో ముఖ్యమంత్రి పాల్గొని, కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై ప్రపంచ వేదికలో మాట్లాడడం రాష్ట్ర ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. "సావరిన్ ఏఐ" వినియోగం ద్వారా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూర్చాలన్న చంద్రబాబు సంకల్పం ఆయన ప్రజాకేంద్రీకృత దృష్టిని ప్రతిబింబిస్తోందన్నారు. విశాఖపట్నం గ్లోబల్ ఏఐ హబ్‌గా మారుతుందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి దూరదృష్టికి ప్రపంచ స్థాయి కితాబని పల్లా పేర్కొన్నారు. విద్యార్థి దశలో ప్రశాంత నగరంగా కనిపించిన విశాఖ, నేడు గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సదుపాయాలతో, అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేతో ఫుల్ స్టాక్ ఏఐ హబ్‌గా మారుతుందని ఆయన చెప్పడం ఆంధ్రప్రదేశ్ ఎదుగుదలకు నిదర్శనమన్నారు. గూగుల్ వి15 బిలియన్ పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న కేంద్రం వేలాది ఉద్యోగాలను సృష్టించనుందని తెలిపారు.

### - ఏఐ--క్వాంటం రంగంలో 7 కీలక ఒప్పందాలు

ఏఐ-క్వాంటం రంగంలో 7 కీలక ఒప్పందాలు కుదరడం చంద్రబాబు నాయకత్వానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్‌తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఐబీఎంతో లక్ష మంది యువతకు శిక్షణ, క్వాంటం యూనివర్సిటీ ఏర్పాటు, రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్, ఉన్నత విద్యా సంస్థల్లో ఏఐ శాండ్‌బాక్స్, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్ వంటి ఒప్పందాలు రాష్ట్ర భవిష్యత్తును మలిచే నిర్ణయాలన్నారు. ఇప్పటికే వేలాది మంది విద్యార్థులు క్వాంటం శిక్షణలో పాల్గొనడం యువతలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. "బ్రెయిన్ డ్రెయిన్"ను "బ్రెయిన్ గెయిన్"గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు మాత్రమేనని పల్లా స్పష్టం చేశారు.

## యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**- చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి ఐ బాలరాజు**

**ఆరిలోవ, ఫిబ్రవరి 21, మేజర్‌న్యూస్:** యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ దగ్గర రోటరీ బ్లడ్ బ్యాంకులో బ్లడ్ డొనేషన్ క్యాప్ నిర్వహించారు. ప్రతి సంవత్సరం యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ పిలా మనోజ్ కుమార్ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంపు ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్లడ్ డొనేషన్ చేయడం అనేది గొప్ప కార్యక్రమం అని రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు వైద్యులు ప్రశంసించారు. హాజరైనా ప్రతి ఒక్కరికి యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి.ఐ బాలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

